APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 25- 09- 2025 | సంపుటి : 16 | సంచిక : 30 | పేజీలు : 13 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



హైదరాబాద్‌ను గ్లోబల్ హెల్త్ కేర్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

2 లో..

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్



## ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణభాగం నిర్మాణానికి కేంద్రం ఓకే!




- రాష్ట్రం ఖరారు చేసిన అలైన్‌మెంట్ పరిశీలన తర్వాత నిర్మాణం
- మోర్త్ పరిధిలో నిర్మించాలన్న యోచనలో కేంద్రం
- 9న ఢిల్లీలో జరిగిన భేటీలో ఈ మేరకు నిర్ణయం
- సీఎం రేవంత్ సమీక్షలోనూ కేంద్ర అధికారుల వెల్లడి
- 201 కి.మీ. అలైన్‌మెంట్‌ను సమర్పించనున్న సర్కారు
- దక్షిణ భాగం అలైన్‌మెంట్ మూడు రకాల అలైన్‌మెంట్లు
- ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర దక్షిణ భాగాల్లో అలైన్‌మెంట్‌పై వివాదాలు
- అలైన్‌మెంట్‌పై పునరాలోచన చేయాలని ప్రతిపక్షాల డిమాండ్!
- ఈ క్రమంలో కేంద్రం నిర్ణయం చర్చనీయాంశంగా మారిన వైనం

**చెన్నూరి అన్వేషి**
**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) దక్షిణభాగం నిర్మాణ విషయంపై స్పష్టత వచ్చింది! రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న కేంద్రం ఈ మార్గాన్నీ నిర్మించేందుకు సుముఖత వ్యక్తం చేసింది.రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసిన అలైన్‌మెంట్‌ను మరోసారి పరిశీలించాలని భావిస్తోంది. ఆ తర్వాత దక్షిణ భాగాన్ని కేంద్ర రోడ్డు, రవాణా శాఖ (మోర్త్) పరిధిలో చేపట్టాలనే యోచనలో ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇదే విషయాన్ని తాజాగా రాష్ట్ర సచివాలయంలో కేంద్ర ప్రాజెక్టులపై నిర్వహించిన సమీక్షలో పాల్గొన్న ఢిల్లీ అధికారులు సీఎం రేవంత్‌కు తెలిపారు. అంటే ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగంతో పాటు దక్షిణ భాగాన్ని కూడా కేంద్రమే నిర్మించనుంది. ప్రస్తుతం ఉత్తర భాగం నిర్మాణాన్ని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) పరిధిలో చేపడుతున్నారు. దక్షిణ భాగాన్ని మోర్త్ పరిధిలో చేపట్టాలనేఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఖరారు చేసిన 201 కిలోమీటర్ల దక్షిణ భాగం అలైన్‌మెంట్‌ను కేంద్రానికి సమర్పించగా తాజాగా మరోసారి పూర్తి వివరాలతో కూడిన అలైన్‌మెంట్‌ను నివేదించనున్నారు.దాన్ని పరిశీలించిన తర్వాత ఈ మార్గాన్ని మోర్త్, ఎన్‌హెచ్‌ఏఐల్లో దేని పరిధిలో చేపట్టాలనేదానిపై స్పష్టత వస్తుందని సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగంతో పాటు దక్షిణ భాగాన్ని కూడా నిర్మించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖలు రాసింది. భూముల సేకరణకు సహకరించడంతో పాటు చెల్లించాల్సిన పరిహారంలో రాష్ట్ర

మిగతా 2వ పేజీలో..

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక.. రంగంలోకి కేసీఆర్





- ప్రస్తుత ఉప ఎన్నికలో బీఆర్ఎస్ వ్యూహం ఏంటి?
- తెలంగాణలో బలంగానే ఉన్నామన్న సంకేతాలు పంపాలనే పట్టుదల?
- ఎన్నికలపైఎఫెక్టుడొద్దన్నా, క్యాడర్‌లో జోష్ పెరగాలన్నా గెలుపు మస్ట్!
- బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ రంగంలోకి?

**చెన్నూరి అన్వేషి**
**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

నియోజకవర్గంలో దాదాపు లక్షా 20 వేల ముస్లిం మైనారిటీ ఓట్లు ఉండగా ఆయా వర్గాలతోనూ కేటీఆర్ ప్రత్యేకంగా భేటీ అవుతూవారిని ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. కేసీఆర్ సార్ సైలెంట్‌గా ఉన్నారు. వ్యూహాత్మక మౌనం పాటిస్తూ ఫాంహౌస్‌లోనే మీటింగ్‌లు పెడుతూ వస్తున్నారు. జూబ్లీహిల్స్ బైపోల్‌పై అయితే పెద్ద కసరత్తే చేస్తున్నారట. ఇప్పటికే అభ్యర్థిని డిసైడ్ చేసిన కారు పార్టీ ప్రచార వ్యూహాలపై స్పెషల్ కాన్సంట్రేషన్ పెడుతోంది. ఎలాగైనా సిట్టింగ్ సీటును గెలిచి తీరాలన్న పట్టుదలతో ఉంది. గులాబీ పార్టీ. ఉప ఎన్నిక ప్రచారం ఊపందుకోగానే దళపతి కేసీఆర్ రంగంలోకి దిగబోతున్నారట! క్యాంపెయిన్‌లో భాగంగా జరిగే ఓ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొనేలా ప్రణాళికలు సిద్ధం చేస్తుందట బీఆర్ఎస్.

**తెలంగాణలో బలంగానే ఉన్నామన్న సంకేతాలు పంపాలనే పట్టుదల?**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ చాలా ప్రెస్టీజియస్‌గా తీసుకుంటుంది. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఖాళీ అయిన ఈ స్థానాన్ని తిరిగి సాధించేందుకు గులాబీ పార్టీ సీరియస్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. పార్లమెంట్ ఎన్నికలతో పాటు జరిగిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ సిట్టింగ్ స్థానానికి జరిగిన ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి చెందింది. దీంతో గ్రేటర్‌లో రెండో సీటుగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వస్తుంది. ఎలాగైనా సిట్టింగ్ సీటును గెలిచి.. అధికార కాంగ్రెస్ పార్టీకి ఝలక్ ఇవ్వాలని పట్టుదలతో ఉంది గులాబీ పార్టీ. జూబ్లీహిల్స్ బైఎలక్షన్స్‌లో గెలిచి తెలంగాణలో తాము బలంగానే

మిగతా 2వ పేజీలో..



## పండుగ సమయంలో మందుబాబులకు బ్యాడ్ న్యూస్!

- గాంధీ జయంతి సందర్భంగా దేశ వ్యాప్తంగా డ్రైడే సంప్రదాయం
- మద్యం ప్రియులకు ఈసారి దసరా పండుగ చేదుగా మారే అవకాశం

2 లో..

## శాలరీ అకౌంట్లకు శుభం కలుగుగాక!

- శాలరీ అకౌంట్ ఉన్న ప్రతి ఉద్యోగికి రూ.1.50 కోట్ల వరకు బీమా
- రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు బాసటగా రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం!
- రికార్డు స్థాయిలో ప్రమాద బీమా పథకం అమలుకు ప్రభుత్వం కసరత్తు
- రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు బాసట గా రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం!
- శాలరీ అకౌంట్ ఉన్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఆరోగ్య సౌకర్యాలు
- ఆర్థిక భరోసాగా మారనున్న పరిస్థితి ప్రభుత్వ ఉద్యోగ కుటుంబాల హర్షం

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**

రికార్డు స్థాయిలో ప్రమాద బీమా అమలుకు ప్రభుత్వంకసరత్తు శాలరీ అకౌంట్ ఉన్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి దేశంలోనే అత్యుత్తమ ప్రమాద, ఆరోగ్య బీమా సౌకర్యాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు బాసటగా నిలిచేందుకు రేవంత్ సర్కార్ మరో కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. రికార్డు స్థాయిలో ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఉద్యోగులకు రూ. 1.25 కోట్ల నుంచి రూ. 1.50 కోట్ల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ఆర్థిక



శాఖ వివిధ బ్యాంకులతో చర్చలు జరుపుతోంది. శాలరీ అకౌంట్ ఉన్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి దేశంలోనే అత్యుత్తమ ప్రమాద, ఆరోగ్య బీమా సౌకర్యాలు అందించాలని ప్రభుత్వం డిసైడ్ అయింది. ఈ పథకానికి సింగరేణి సంస్థే స్ఫూర్తి అని ప్రభుత్వ వర్గాలు

మిగతా 2వ పేజీలో..



## ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణలో వచ్చేది భాజపా ప్రభుత్వమే

- టీబీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు
- పదాధికారుల మీటింగ్‌లో టీబీజేపీ స్టేట్ చీఫ్ వెల్లడి

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**

స్థానిక ఎన్నికల్లో ప్రజలు బీజేపీకు పట్టంకట్టేలా నేతలు, కార్యకర్తలు పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు కోరారు. గ్రామ గ్రామానికి వెళ్లి ప్రచారం చేయాలన్నారు. రాష్ట్ర పదాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేతలు, కార్యకర్తలు హైదరాబాద్‌ను వదిలి గ్రామాల్లోకి వెళ్లాలి. ఇంటింటికీవెళ్లి ప్రధాని మోదీ తీసుకొచ్చిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలి. స్థానిక ఎన్నికల్లో భాజపా మెజారిటీ స్థానాలు సాధిస్తుందనే నమ్మ కముంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో విజయం సాధించబోతున్నాం. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రంలో వచ్చేది భాజపా ప్రభుత్వమే. కాషాయ జెండా ఎగరవేయడం తథ్యం. పదవులు పొందడం కాదు..

మిగతా 2వ పేజీలో..

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాబు, మోదీల కీలుబొమ్మ

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు విమర్శలు
- కాంగ్రెస్, బీజేపీకి ఎంపీలున్న ఒరగబెట్టిందేమీ లేదని ధ్వజం
- బీజేపీ మోసాలకు శ్రీరాముడే ఆందోళన చెందాడని ఆరోపణ
- ఏపీ ప్రయోజనాల కోసమే కాళేశ్వరాన్ని వదిలేశారని మండిపాటు
- యూరియా కొరతకు రేవంత్‌రెడ్డినే ముఖ్య కారకుడని వ్యాఖ్యలు
- కరీంనగర్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వంపై కేటీఆర్ ధ్వజం
- కాంగ్రెస్ దుర్మార్గపు పాలన నుంచి తెలంగాణను కాపాడుకోవాలని పిలుపు

**కరీంనగర్ - నీలగిరివార్త :**

బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి 8 మంది చొప్పున ఎంపీలు గెలిచినా తెలంగాణకు వచ్చింది గుండు సున్నా అని కేటీఆర్ అన్నారు. పకోడీలు అమ్మడాన్ని కూడా ఉద్యోగంగా చెప్పుకోవడం బీజేపీ నేతల మూర్ఖత్వమని విమర్శించారు. శ్రీరాముడు కూడా బీజేపీ మోసాన్ని గ్రహించి అయోధ్యలో ఆ పార్టీని ఓడించారని అన్నారు. మోదీ, చంద్రబాబు ఆడిస్తున్నట్లు కోవర్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆడుతున్నారని విమర్శించారు. చంద్రబాబు ప్రయోజనాల కోసమే మేడిగడ్డ బ్యారేజీకి మరమ్మతులు చేయించకుండా కాలయాపన చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తు 5 మీటర్లు పెంచడానికి రూ.70 వేల కోట్లు ఖర్చు పెడుతుంటే తప్పులేదు గానీ, కేసీఆర్ 40 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.93 వేల కోట్లు ఖర్చు చేస్తే లక్ష కోట్ల అవినీతి జరిగిందని అబద్ధాలు ప్రచారం చేశారని

మిగతా 2వ పేజీలో..



## నలుగుతున్న గ్రూప్ - 1 వివాదం!

- పాత తీర్పును పక్కన పెట్టిన హైకోర్టు డివిజన్ బెంచ్
- సింగిల్ జడ్జి జడ్జిమెంట్‌పై స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ
- తదుపరి విచారణ అక్టోబర్ 15కు వాయిదా

**హైదరాబాద్- నీలగిరివార్త :**

గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష పేపర్లను తిరిగి మూల్యాంకనం చేయాలని లేనిపక్షంలో తిరిగి పరీక్షలను నిర్వహించాలంటూ సింగిల్ జడ్జి వెలువరించిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన అప్పీళ్లపై బుధవారం హైకోర్టు విచారణ చేపట్టింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై డివిజన్ బెంచ్ స్టే విధించింది. విచారణను వచ్చే నెల 15వ తేదీకి వాయిదా వేసింది హైకోర్టు డివిజన్ బెంచ్. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలో 719



మంది అభ్యర్థులు ఒకే రకమైన మార్కులు సాధించడం, అభ్యర్థుల సంఖ్యలో వ్యత్యాసంపై టీజీపీఎస్సీ ఇచ్చిన వివరణను సింగిల్ జడ్జి పరిగణనలోకి

మిగతా 2వ పేజీలో..

## కోరికల స్వామిజీపై కేసు!

- ఢిల్లీలోని ఓ స్వామిజీ లైంగిక వేధింపుల ఆరోపణలు
- పోలీసులకు 32మంది విద్యార్థినులు ఫిర్యాదు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

ఢిల్లీలోని విలాసవంతమైన వసంత్ కుంజ్ ప్రాంతంలో ఉన్న ఓ ఆశ్రమంలోని స్వామీజీపై లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చాయి. దాదాపు డజన్ మంది కన్నా ఎక్కువ మంది మహిళలు ఆ స్వామీజీపై ఫిర్యాదు చేసినట్లు పోలీసులు చెప్పారు. శ్రీ శారద ఇన్స్‌టిట్యూట్

మిగతా 2వ పేజీలో..



## ఓజీ సినిమా షోలకు షాక్

- టికెట్ల పెంపుపై హైకోర్టు చెక్
- ప్రభుత్వ ఉత్తర్వులు రద్దు చేస్తూ ఆర్డర్స్

**హైదరాబాద్, నీలగిరివార్త :**

పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన ఓజీ సినిమాకు తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ సినిమాకు తెలంగాణ ప్రభుత్వం బెనిఫిట్ షోలతో పాటు టికెట్ ధరలను పెంచుకోవడానికి అనుమతినివ్వగా.. ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను తెలంగాణ హైకోర్టు




మిగతా 2వ పేజీలో..

## చంపినోడే సంతాప సభ పెట్టినట్టు..

- కాంగ్రెస్ తీరుపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఘాటు విమర్శలు
- కృష్ణా జలాలపై సీఎంకు, మంత్రికి అవగాహన లేదని ఎద్దేవా
- ఏపీకి తలొగ్గి పూటకో మాట మాట్లాడుతున్నారని మండిపాటు
- చంద్రబాబుకు భయపడే బనకచర్లపై మౌనం దాల్చారని ఆగ్రహం

**హైదరాబాద్- నీలగిరివార్త :**

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉంది కాంగ్రెస్ పార్టీ తీరు అని హరీశ్‌రావు విమర్శించారు. కృష్ణా జలాల వాటపై సీఎం రేవంత్ రెడ్డి ఒక మాట, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో మాట మాట్లాడుతున్నారని హరీశ్ రావు మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో పూట పూటకో మాట, ఘడియ ఘడియకో లెక్క ఉందన్నారు. 299 టీఎంసీ కృష్ణా జలాల్లో వాటా ఒప్పుకొని

మిగతా 2వ పేజీలో..



నీలగిరి వార్త

గురువారం
25-09-2025

# తెలంగాణకు భారీగా వరద
## ఈ రెండు తేదీల్లో అతి భారీ వర్షాలు

- రాష్ట్రాన్ని వదలని వరుణ దేవుడు
- భారీవర్షాలతో భాగ్యనగరం కల్లోలం
- ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో
- భారీగా వచ్చి చేరుతున్న వరద నీరు
- నిండు కుండను తలపిస్తున్న తెలంగాణ ప్రధానజలాశయాలు



(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణలోని జలాశయాలన్నీ నిండు కుండను తలపిస్తున్నాయి. ఎగువన కురుస్తున్న భారీ వర్షానికి వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. ఇప్పటికే శ్రీరాంసాగర్, జూరాల నాగార్జునసాగర్, సహా పలు ప్రాజెక్టుల్లో అధికారులు గేట్లు ఎత్తివేసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అలాగే లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీట మట్టం 1091 అడుగులు (80.5టీఎంసీలు) కాగా ప్రస్తుత నీటి మట్టం 1086.10 అడుగులుగా ఉంది. ప్రాజెక్ట్ నుంచి కాకతీయ కాలువకు 100 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తుండగా, 321 క్యూసెక్కుల నీరు ఆవిరిరూపంలో వెళ్తోంది. ఇక రాష్ట్రంలో ఈ నెల 26,27 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ తాజాగా వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా రాబోయే మూడు గంటల్లో వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. కరీంనగర్, సిద్దిపేట, రంగారెడ్డి, కామారెడ్డి, వరంగల్, భూపాలపల్లి జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ 25న ఏర్పడే అల్పపీడనం 26 నాటికి వాయుగుండంగా బలపడి 27న దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర కోస్తా తీరం వద్ద తీరం దాటే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేసింది.

# హైదరాబాద్‌ను గ్లోబల్ హెల్త్ కేర్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- అమెరికా వెలుపల, భారత్‌లో మొట్టమొదటి హెచ్‌సీఏ హెల్త్‌కేర్ సంస్థ

(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

హైదరాబాద్‌ను గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హెచ్‌సీఏ హెల్త్‌కేర్ సంస్థ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను ఆయన రాయదుర్గంలో బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. హెచ్‌సీఏ హెల్త్‌కేర్ ప్రధానంగా అమెరికా, యూకేలలో కార్యకలాపాలను నిర్వహిస్తున్నదని ఈ సంస్థకు 190 ఆసుపత్రులు, 2,400 కేర్ సైట్లు ఉన్నాయని మొత్తం 3.16 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని వెల్లడించారు. ఈ ఫార్చ్యూన్ 100 కంపెనీల వార్షిక ఆదాయం 70 బిలియన్ డాలర్లు అని వివరించారు. ఇలాంటి దిగ్గజ సంస్థ అమెరికా వెలుపల భారత్‌లో తన మొట్టమొదటి జీసీసీని ఏర్పాటు చేసేందుకు



తెలంగాణను ఎంచుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. ఇది హైదరాబాద్‌కున్న ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ నైపుణ్యం కలిగిన మానవ వనరులకు నిదర్శనమని పేర్కొన్నారు. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో హెచ్‌సీఏ హెల్త్ కేర్ 75 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 620 కోట్లు) పెట్టుబడి పెట్టనుందని తెలిపారు. ఈ జీసీసీ కేవలం ఉపాధి అవకాశాల ను సృష్టించడమే కాకుండా, ఆరోగ్య సంరక్షణలో నాణ్యత, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని అన్నారు. ఐటీ, సప్లై చైన్, ప్రొక్యూర్‌మెంట్, మానవ వనరులు, ఫైనాన్స్, అకౌంటింగ్ తదితర విభాగాల్లో ప్రస్తుతం 1,200 మందికి, 2026 నాటికి 3 వేల మందికి కొత్తగా ఉద్యోగాలు లభిస్తాయని స్పష్టం చేశారు. హైదరాబాద్ గ్లోబల్ హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగాలకు ముఖద్వారంగా ఎదుగుతున్నదని ప్రపంచ స్థాయి ఆసుపత్రులు, 800కు పైగా ఫార్మా కంపెనీలు, ప్రముఖ గ్లోబల్ లైఫ్ సైన్సెస్ జీసీసీలు, అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలతో గ్లోబల్ హెల్త్ కేర్ హబ్‌గా రూపాంతరం చెందుతున్నదని చెప్పారు. అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూనే సరసమైన ఆరోగ్య సంరక్షణను ప్రపంచానికి అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ సంజయ్‌కుమార్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్, ఐటీ సలహాదారు సాయికృష్ణ, హెచ్‌సీఏ హెల్త్ కేర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మైక్ మార్ఫ్, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్, హైదరాబాద్ సెంటర్ హెడ్, వైస్ ప్రెసిడెంట్ అతుల్ కపూర్ తదితరులు పాల్గొన్నారు.

## నలుగుతున్న గ్రూప్ - 1 వివాదం!

మొదటిపేజీ తరువాయి..

తీసుకోలేదని, కోఠి మహిళా కాలేజీలో పరీక్ష రాసిన అభ్యర్థుల్లో 14.8% మంది టాప్-500 మందిలో ఉన్నారనేందుకు ఆధారాలు లేవని పిటిషన్‌లో పేర్కొన్నారు. భువనగిరి మండలం నందనం గ్రామానికి చెందిన పరమేశ్ మట్టా, మరో 221 మంది అభ్యర్థులను ప్రతివాదులుగా చేర్చిన ఈ పిటిషన్‌పై హైకోర్టు డివిజన్ బెంచ్ విచారణ చేపట్టింది.

## ఓజీ సినిమా షోలకు షాక్

మొదటిపేజీ తరువాయి..

సస్పెండ్ చేసింది. ఈ మేరకు జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఓజీ సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా టికెట్ ధరల పెంపుతో పాటు బెనిఫిట్ షోల కోసం చిత్రబృందం తెలంగాణ ప్రభుత్వం ముందు అభ్యర్థనను నిలుపగా.. బెనిఫిట్ షోలతో పాటు టికెట్ ధరలను పెంచుతూ ప్రభుత్వం అనుమతిని చ్చింది. బెనిఫిట్ షోలకు రూ.800 వరకు పెంచుకునేందుకు అనుమతినివ్వడంతో పాటు విడుదలైన రోజు నుంచి వారం రోజుల పాటు టికెట్ ధరలను సింగిల్ స్క్రీన్‌లలో రూ.100లతో పాటు మల్టీప్లెక్స్‌లలో రూ.150పెంచుకునేందుకు అనుమతినిచ్చింది.అయితే ప్రభుత్వం ఇచ్చిన ఈ ఉత్తర్వులను హైకోర్టు తాజాగా రద్దు చేసింది.

## ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణలో వచ్చేది భాజపా ప్రభుత్వమే

మొదటిపేజీ తరువాయి..

వాటిని బాధ్యతగా నిర్వహించాలి. కార్యకర్తగా 40 ఏళ్లు భాజపాలో కొనసాగినందుకు సంతోషంగా ఉంది. భాజపా నిర్విరామ కృషి వల్లే తెలంగాణ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందింది. భారత రాష్ట్ర సమితి పాలనలో 10 ఏళ్లు కేసీఆర్ మాటలతో తెలంగాణ ప్రజలను నిలువునా మోసం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన డిక్లరేషన్‌లను అమలు చేసే పరిస్థితులు లేవు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించాయి. కేవలం 600 గ్రూప్-1 పోస్టులను భర్తీ చేయలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం జీవో ఇచ్చి స్థానిక ఎన్నికలకు వెళ్లాలి. జీఎస్టీ తగ్గింపును దేశప్రజలు స్వాగతిస్తున్నారు. దీని వల్ల అన్ని సామాజికవర్గాలు లబ్ధి పొందుతాయి. జీఎస్టీ తగ్గింపు నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకపోతోంది. ఖరీఫ్ సీజన్ పూర్తి అయ్యేలోపు రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందుతుంది. రాష్ట్రంలో యూరియా బ్లాక్ మార్కెట్ దందా జరుగుతోంది. దీన్ని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. తెలంగాణ ప్రజలు మార్పు కోరుతున్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ కోసం ఎదురు చూస్తున్నారు” అని రామచందర్‌రావు అన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాబు, మోదీల కీలుబొమ్మ

మొదటిపేజీ తరువాయి..

మండిపడ్డారు. రూ.93 వేల కోట్ల ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి ఎలా సాధ్యమో ప్రజలు కూడా ప్రశ్నించలేదని అన్నారు. అవినీతి జరిగి ఉంటే బ్యారేజీలు, పంప్‌హౌస్‌లు, సొరంగాలు ఎవరు కట్టారని ప్రశ్నించారు. దేశంలో ఏ ముఖ్యమంత్రీ చేయనంతగా కేసీఆర్ తెలంగాణను అభివృద్ధి చేశారని కేటీఆర్ అన్నారు. కానీ, పదేళ్లలో మనం చేసిన పనులను ప్రజలకు సరిగ్గా చెప్పుకోలేక పోయామని తెలిపారు. 'మోసపోతే గోసపడతాం' అని కేసీఆర్ ముందే హెచ్చరించారని.. ఆయన చెప్పినట్లే ఇవాళ రాష్ట్రంలో దారుణ పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఎమ్మెల్యే ఓడిపోయినా ఫర్వాలేదు, కేసీఆర్ గెలిస్తే చాలని ప్రజలు భావించడం వల్లే మనకు ప్రతికూల ఫలితాలు వచ్చాయని అన్నారు.దకేసీఆర్ ఉన్నప్పుడు కరెంటు, నీళ్లు,యూరియా ఎలావచ్చాయి? కాంగ్రెస్ రాగానే ఎందుకు కరువయ్యాయని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి సత్తా లేకపోవడమే ఇందుకు కారణమని అన్నారు. కరోనా కష్టకాలంలోనూ సంక్షేమ పథకాలు కేసీఆర్ ఆపలేదని గుర్తుచేశారు. తలసరి ఆదాయంలో దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపిన రాష్ట్రాన్ని 'క్యాన్సర్ పేషెంట్'అంటూ రేవంత్‌పరువు తీస్తున్నాడని మండిపడ్డారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కరీంనగర్ ప్రజలు మరోసారి చైతన్యవంతమైన తీర్పు ఇవ్వాలని కోరారు.

## కోరికల స్వామిజీపై కేసు!

మొదటిపేజీ తరువాయి..

ఆఫ్ ఇండియన్ మేనేజ్మెంట్‌లో పనిచేస్తున్న స్వామి చైతన్యానంద సరస్వతి అలియాస్ పార్థసారథి అనే స్వామీజీపై కేసు నమోదు చేశారు. బలహీనవర్గాల కేటగిరీలో పీజీ మేనేజ్మెంట్ డిప్లొమా కోర్సులు చదువుతున్న విద్యార్థినులు ఆ ఫిర్యాదు చేశారు. ఆ ఆశ్రమంలోని 32 మంది విద్యార్థినులను పోలీసులు విచారించారు. దీంట్లో సుమారు 17 మంది అమ్మాయిలు స్వామీ చైతన్యానందపై ఆరోపణలు చేశారు. ద్వేషపూరిత భాషను వాడుతున్నారని, శృంగారభరిత టెక్స్ట్ మెసేజ్‌లు చేస్తున్నారని, భౌతికంగా తాకేందుకు ప్రయత్నిస్తున్నారని మహిళలు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. డైరెక్టర్‌కు లొంగిపోవాలని ఆ ఆశ్రమంలోని మహిళా సిబ్బంది, అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది కూడా వత్తిడి చేస్తున్నట్లు విద్యార్థినులు ఆరోపించారు. ఆశ్రమంలో పనిచేస్తున్న వార్డెన్లు.. నిందితుడికి తమను పరిచయం చేసినట్లు విద్యార్థినులు పేర్కొన్నారు. స్టూడెంట్స్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా స్వామీ చైతన్యానందపై లైంగిక వేధింపుల కేసు బుక్ చేసినట్లు డీసీపీ అమిత్ గోయల్ తెలిపారు. పోలీసులు సీసీటీవీ ఫూటేజ్‌ను పరిశీలించారు. నిందితుడి అడ్రస్‌లో తనిఖీలు చేశారు. ఆ స్వామీజీ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. ఆగ్రా వద్ద ఆయన ఉన్నట్లు తెలుసుకున్న పోలీసులు అక్కడ గాలింపు చేపట్టారు. దర్యాప్తు సమయంలో ఇన్స్‌టిట్యూట్ బేస్మెంట్‌లో ఉన్న వోల్వో కారును పోలీసులు స్వాధీనం చేస్తుకున్నారు. ఆ వాహనాన్ని స్వామీ చైతన్యానంద వాడినట్లు గుర్తించారు. అయితే ఆ కారుకు నకిలీ డిప్లమాటిక్ నెంబర్ ప్లేట్(39 యూఎన్ 1) ఉన్నట్లు తేల్చారు. ఆ కారును ప్రస్తుతం సీజ్ చేశారు. నిందారోపణలు రావడంతో.. ఆశ్రమ అడ్మినిస్ట్రేషన్ ఆ స్వామీజీని తొలగించింది. శృంగేరిలోని దక్షిణామ్నాయ శ్రీ శారదా పీఠం.. ఢిల్లీలో ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నది. ప్రస్తుత ఘటన నేపథ్యంలో ఆ పీఠం ఓ ప్రకటన జారీ చేసింది. స్వామీ చైతన్యానంద ప్రవర్తన, కార్యకలాపాలు అక్రమంగా,అసహజంగా, పీఠానికి వ్యతిరేకంగా ఉన్నట్లు పేర్కొన్నది. నిందిత స్వామీజీతో అన్ని సంబంధాలను తెంచుకున్నట్లు ఆ పీఠం పేర్కొన్నది. ఢిల్లీ పీఠానికి చెందిన యూనిట్‌లో రెండు బ్యాచ్‌లు ఉన్నాయి. ఒక్కొక్క బ్యాచ్‌లో 35 స్టూడెంట్స్ ఉంటారు.

## శాలరీ అకౌంట్లకు శుభం కలుగుగాక!

మొదటిపేజీ తరువాయి..

వెల్లడిస్తున్నాయి. సింగరేణి ఉద్యోగులు, కార్మికులు ప్రమాదంలో మరణిస్తే వారి కుటుంబానికి రూ.1 కోటి బీమా ఇచ్చేలా ఆ సంస్థ పలు బ్యాంకులతో ఒప్పందాలు చేసుకుంది. ఈ పథకాన్ని చూసి కేంద్ర బొగ్గు శాఖ కూడా ప్రేరణ పొంది దేశంలోనే అతిపెద్ద బొగ్గు కంపెనీ అయిన కోల్ ఇండియాలో కూడా ఇలాంటి పథకాన్ని అమలు చేయడానికి శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం ఎస్‌బీఐలో శాలరీ ఖాతా ఉన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కొన్ని ప్రయోజనాలు అందుతున్నాయి. ప్రమాదంలో ఉద్యోగి మరణిస్తే కుటుంబానికి రూ. 1 కోటి బీమా లభిస్తుంది. విమాన ప్రమాదంలో మరణిస్తే రూ. 1.60 కోట్ల బీమాతో పాటు, రూపే డెబిట్ కార్డు ఉంటే అదనంగా మరో రూ. 1 కోటి చెల్లిస్తారు. శాశ్వత వైకల్యం సంభవిస్తే రూ. 1 కోటి, సహజ మరణం అయితే రూ. 10 లక్షలు లభిస్తాయి. నెలకు రూ. 2,495 ప్రీమియం చెల్లిస్తే గరిష్ఠంగా రూ. 30 లక్షల వరకూ ఆరోగ్య బీమా సౌకర్యం ఉంటుంది. సంవత్సరానికి ఒకసారి ఉచిత ఆరోగ్య పరీక్షలు చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న ప్రయోజనాల కంటే మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు బ్యాంకులు ముందుకు వస్తున్నాయని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలిపారు. ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ ఇప్పటికే కొన్ని బ్యాంకులు అనేక రాయితీలు, సౌకర్యాలు ఇచ్చేందుకు అంగీకరించాయని ఇంకా ఎక్కువ బీమా సౌకర్యం కల్పించేలా ఒప్పించడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఈ పథకం అమలైతే తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు ఒక పెద్ద ఆర్థిక భరోసాగా మారనుందని ప్రభుత్వ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పండుగ సమయంలో మందుబాబులకు బ్యాడ్ న్యూస్!

- గాంధీ జయంతి సందర్భంగా దేశ వ్యాప్తంగా డ్రైడే ప్రకటించే సంప్రదాయం
- మద్యం ప్రియులకు ఈసారి దసరా కొంత చేదుగా మారే అవకాశం

(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త) :



తెలుగు రాష్ట్రాల్లోని మద్యం ప్రియులకు ఈసారి దసరా పండుగ కొంత చేదుగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. సాధారణంగా దసరా అంటే పల్లెల్లో, పట్టణాల్లో ఉత్సాహం, హర్షోద్రిక్తి అనిపించేలా వేడుకలు గుర్తింపు పొందుతాయి. ప్రత్యేకంగా తెలంగాణలో బతుకమ్మ, కల్యాణ మేళాలు, కుటుంబ, స్నేహితుల మధ్య సందడి, అలాగే మాంసాహారం, మద్యం సేవనం సాధారణం. కానీ ఈ ఏడాది పరిస్థితి భిన్నంగా ఉంది. ఎందుకంటే అక్టోబర్ 2న దసరా, గాంధీ జయంతి ఒకే రోజున పడటంతో మద్యం, మాంసం అమ్మకాలపై పెద్ద చర్చ సాగుతోంది. గాంధీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా డ్రై డే పాటించడం ఒక సుదీర్ఘ సంప్రదాయం. ఈ రోజున మద్యం దుకాణాలు, బార్‌లు, పబ్‌లు పూర్తిగా మూసివేస్తారు. అలాగే మాంసం దుకాణాలు కూడా బంద్ చేస్తారు. అందువల్ల ఈసారి దసరా రోజున మద్యం, మాంసం అందుబాటులో లేకపోవడం ఖాయం అనే భయాందోళనలు ప్రజల్లో కనిపిస్తున్నాయి. అధికారులు ఈ అంశంపై చర్చలు జరుపుతున్నా మినహాయింపులు ఇచ్చే అవకాశాలు చాలా తక్కువగానే ఉన్నాయని తెలుస్తోంది దీంతో దసరా రోజున మద్యం లేకుండా పండుగ జరుపుకోవడం కష్టమని భావించే వారు ముందుగానే తమ అవసరాలకు సరిపడా సీసాలు కొనుగోలు చేసుకోవాల్సి ఉంటుంది.

## చంపినోడే సంతాప సభ పెట్టినట్టు..

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే. చారిత్రక తప్పిదం చేసింది మీరు, తెలంగాణ సాగునీటి రంగం చరిత్రలో ద్రోహులు మీరు. సమ్మక్క సాగర్ పూర్తి చేసింది బీఆర్‌ఎస్, డబ్బా ప్రచారం చేసుకుంటున్నది కాంగ్రెస్. ఒకవైపు చంద్రబాబుకు భయపడి బనకచర్లపై మౌనం వహించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఉందని ఆలమట్టి ఎత్తుపై మౌనం వహిస్తున్నారు. రేవంత్ రెడ్డికి సొంత రాష్ట్ర ప్రయోజనాల కంటే, పక్క రాష్ట్ర ప్రయోజనలే ఎక్కువా? కృష్ణా జలాల్లో వాటా విషయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మళ్లా పాత పాటే పాడిండు. ఉత్తర కుమార ప్రగల్భాలే పలికిండు. బేసిన్ల గురించి బేసిక్స్ తెల్వదు, నీళ్ల వాటా గురించి నీళ్లు నములుతారు. కనీస అవగాహన లేని, తెలంగాణ సోయి లేని ఇట్లాంటి దద్దమ్మలు మనకు ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి కావడం మన దౌర్భాగ్యం. ఉత్తం కుమార్ రెడ్డి నిన్న ఏం మాట్లాడిండు.. కృష్ణా జలాల్లో 763 టీఎంసీలు ఇవ్వాలని డిమాండ్ చేసినం అని గొప్పగ చెప్పిండు. రైట్ షేర్ కోసం నేనే స్వయంగా ట్రిబ్యునల్ ముందు అటెండ్ అయినట్లు చెప్పుకున్నడు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

## ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణభాగం నిర్మాణానికి కేంద్రం ఓకే!

మొదటిపేజీ తరువాయి..

వాటాగా 50 శాతం ఇస్తామని తెలిపింది. ఈ క్రమంలోనే కేంద్రం దక్షిణ భాగం రహదారిని నిర్మించేందుకు సమ్మతిం చినట్లు సమాచారం. అయితే ఈ రహదారి మంజూరైన సమయంలో ప్రాథమిక అలైన్‌మెంట్ ప్రకారం 189 కి.మీ. దూరం ఉండగా.. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన అలైన్‌మెంట్ ప్రకారం 11 కి.మీ. పెరిగి 201 కి.మీ.కు చేరింది. దాని ప్రకారమే రహదారిని నిర్మించాలంటూ కేంద్రాన్ని కోరుతోంది. అంతేకాకుండా ఉత్తర భాగంతో పాటు దక్షిణ భాగానికి అవసరమైన భూములనూ సేకరిస్తే ధరల్లో ఎలాంటి మార్పులు ఉండబోవని, నిర్మాణ వ్యయంలోనూ మార్పులుండవని తెలిపింది.

### దక్షిణ భాగం మూడు రకాల అలైన్‌మెంట్లు

దక్షిణ భాగం కోసం రాష్ట్ర ప్రభుత్వం మూడు రకాల అలైన్‌మెంట్లను రూపొందించింది. మొదటి ప్రతిపాదన 189.5 కి.మీ., రెండోది 201 కి.మీ., మూడోది 218 కి.మీ.గా ఉంది. మొదటి ప్రతిపాదనలో 96 శాతం వ్యవసాయ భూమి, 3 శాతం నిర్మాణాలు ఉండగా మూడో దాంట్లోనూ అంతే ఉన్నాయి. రెండో ప్రతిపాదనలో 99 శాతం వ్యవసాయ భూములు, ఒక శాతం నిర్మాణాలు ఉన్నాయి. ఈ ప్రతిపాదనలో అటవీ భూములు లేవు. మొదటి, మూడో ప్రతిపాదనకు వెళితే అటవీ అనుమతులు తీసుకోవాల్సి ఉన్నందున రాష్ట్ర మంత్రివర్గం రెండో ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఇందులో కేవలం పర్యావరణ అనుమతులు మాత్రమే తీసుకోవాల్సి ఉంటుంది. రెండో అలైన్‌మెంట్‌లో 2,010 హెక్టార్ల భూమి అవసరం ఉంటుందని, 55 నిర్మాణాలను తొలగించాల్సి ఉంటుందని తేల్చారు. ఇప్పటికే ఉన్న పరిశ్రమలతోపాటు కొత్త వాటిని అనుసంధానించవచ్చని భావించిన ప్రభుత్వం రెండో అలైన్‌మెంట్‌ను ఆమోదించింది. ఈ మార్గంలో నాలుగు జాతీయ రహదారులు, ఒక రాష్ట్ర రహదారి అనుసంధానం కానుంది. చౌటుప్పల దగ్గర ప్రారంభమయ్యే ఈ రోడ్డు ఆమనగల్, చేవెళ్ల, వికారాబాద్ మీదుగా సంగారెడ్డి వరకు మొత్తం 201 కి.మీ. ఉండనుంది. దాదాపు 16 గ్రామాలపై ప్రభావం పడనుంది. ఫ్యూచర్‌సిటీ, ఎయిర్‌పోర్టు, ఔటర్ రింగు రోడ్డు,బెంగుళూరు హైవేలన్నీ ఈ మార్గంలోనే అధిక భాగం ఉండడంతో ఈ రోడ్డుపై వాణిజ్య, వ్యాపార కార్యకలాపాలు అధికంగా ఉంటాయని ప్రభుత్వం భావిస్తోంది. భూ పరిహారం చెల్లింపులు, నిర్మాణం కోసం దాదాపు 16 వేల కోట్ల వరకు నిధులు అవసరమవుతాయని ప్రాథమిక అంచనా.

### ఉత్తర దక్షిణ భాగాల్లో అలైన్‌మెంట్‌పై వివాదాలు

ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగంలోని కొన్ని ప్రాంతాల్లో భూసేకరణపై, దక్షిణ భాగంలో కొన్ని ప్రాంతాల్లో అలైన్‌మెంట్‌పై కొంత వివాదం జరిగింది. ఉత్తర భాగంలో చౌటుప్పల్ దగ్గర అధికంగా భూములు కోల్పోవాల్సి వస్తోందని, పరిహారం చాలా తక్కువగా ఉందని అక్కడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక దక్షిణ భాగం విషయంలోనూ చౌటుప్పల నుంచి కొద్దిగా ముందుకువెళ్లిన తర్వాత అలైన్‌మెంట్ మారిందని, కొంతమంది ప్రయోజ నం కోసమే అలా చేశారంటూ రైతులు ఆందోళన చేస్తు న్నారు. ఇటీవల దక్షిణ భాగానికి సంబంధించి హెచ్ఎండీఏ నోటిఫికేషన్ ప్రకటించిన తర్వాత ఆ కార్యాలయానికి ఫిర్యా దులు వెల్లువలా వస్తున్నాయి. అలైన్‌మెంట్‌పై ప్రభుత్వం పునరాలోచన చేయాలంటూ ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో కేంద్రం నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక.. రంగంలోకి కేసీఆర్

మొదటిపేజీ తరువాయి..

ఉన్నామన్న సంకేతాలు ప్రజల్లోకి పంపాలని గులాబీ పార్టీ భావిస్తుంది. ఇందులో భాగంగా ఉపఎన్నికపై బీఆర్‌ఎస్ వ్యూహాలకు పదును పెడుతోంది.

### ఎన్నికలపైఎఫెక్ట్ పడొద్దన్నా, క్యాడర్ లో జోష్ పెరగాలన్నా గెలుపు మస్ట్!

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, ఆ తర్వాత లోకల్ బాడీ ఎన్నికలు, జీహెచ్‌ఎంసీ పోల్స్ వచ్చే అవకాశం ఉంది. అంతే కాదు జంపింగ్ ఎమ్మెల్యేల్లో పదికి పది కాకపోయినా కనీసం నాలుగు సీట్లకైనా ఉప ఎన్నికలు ఖాయమని బీఆర్‌ఎస్ లెక్కలు వేసుకుంటుందట ఆ ఎన్నికలపై ఎఫెక్ట్ పడొద్దన్నా, క్యాడర్‌లో జోష్ పెరగాలన్న జూబ్లీహిల్స్‌లో గెలవడం తప్పనిసరని భావిస్తోందట కారు పార్టీ. అంతే కాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో పెద్దఎత్తున వ్యతిరేకత ఉందని చెబుతూ వస్తున్న బీఆర్‌ఎస్ ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలిచి ప్రజా వ్యతిరేకత ఉందని ప్రూవ్ చేయాలని భావిస్తోందట!

### ఎన్నికలపై ఎఫెక్ట్పడొద్దన్నా, క్యాడర్‌లో జోష్ పెరగాలన్నా గెలుపు మస్ట్!

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, ఆ తర్వాత లోకల్ బాడీ ఎన్నికలు, జీహెచ్‌ఎంసీ పోల్స్ వచ్చే అవకాశం ఉంది. అంతే కాదు జంపింగ్ ఎమ్మెల్యేల్లో పదికి పది కాకపోయినా కనీసం నాలుగు సీట్లకైనా ఉప ఎన్నికలు ఖాయమని బీఆర్‌ఎస్ లెక్కలు వేసుకుంటుందట ఆ ఎన్నికలపై ఎఫెక్ట్ పడొద్దన్నా, క్యాడర్‌లో జోష్ పెరగాలన్న జూబ్లీహిల్స్‌లో గెలవడం తప్పనిసరని భావిస్తోందట కారు పార్టీ. అంతే కాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో పెద్దఎత్తున వ్యతిరేకత ఉందని చెబుతూ వస్తున్న బీఆర్‌ఎస్ ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలిచి ప్రజా వ్యతిరేకత ఉందని ప్రూవ్ చేయాలని భావిస్తోందట. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఎప్పుడు వచ్చినా ఎదుర్కోవాలని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ నేతలను ఆదేశించారు. ఎప్పటి నుంచో జూబ్లీహిల్స్‌లో బీఆర్‌ఎస్ గ్రౌండ్ వర్క్ చేస్తోంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం ఆరు డివిజన్లు ఉండగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డివిజన్ల వారిగా సమావేశాలు పెడుతున్నారు ఈ నియోజకవర్గంలో దాదాపు లక్షా 20 వేల ముస్లిం మైనారిటీ ఓట్లు ఉండగా ఆయా వర్గాలతోనూ కేటీఆర్ ప్రత్యేకంగా భేటీ అవుతూ వారిని ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
గురువారం 25.09.2025


# దండేపల్లిలో బతుకమ్మ సందర్భంగా చెస్ పోటీలు

### చెస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో గ్రామీణ స్థాయిలో ప్రతిభ వెలికితీత

### ఉత్సాహంగా చెస్ పోటీలో పాల్గొంటున్న బాల బాలికలు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**

ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామ శివాలయంలో చెస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో దండేపల్లి చెస్ క్లబ్ వారిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని అండర్-15 అండర్-10 బాలబాలికల చెస్ పోటీలు ఘనంగా నిర్వహించారు ఈ పోటీల్లో స్థానిక పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు చిన్నారుల్లో కనిపించిన ఉత్సాహం అందరినీ ఆకట్టుకుంది కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ శ్రీ విజయ్‌కుమార్ సీనియర్ అడ్వకేట్ శ్రీ యజ్ఞేశ్వర్ హాజరయ్యారు వారు మాట్లాడుతూ చెస్ అనేది కేవలం ఆట మాత్రమే కాదు ఇది మెదడుకు వ్యాయామం చెస్ ఆడడం వలన పిల్లలలో ఏకాగ్రత పెరుగుతుంది సమస్యలను పరిష్కరించే నైపుణ్యం వస్తుంది చదువులోనూ వ్యక్తిత్వ వికాసంలోనూ ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని పేర్కొన్నారు ఈ సందర్భంగా చెస్ నెట్‌వర్క్ దండేపల్లి చెస్ క్లబ్ నిర్వాహకులు గ్రామీణ స్థాయిలో పిల్లలకు ఈ ఆటను పరిచయం చేసి ప్రతిభను వెలికితీసే ప్రయత్నాలు కొనసాగిస్తామని తెలిపారు చివరగా విజేతలకు బహుమతులు అందజేసి వారిని అభినందించారు




# ఈత మొక్కలను నాటిన ఎక్సైజ్ & ప్రొహిబిషన్ శాఖ సిఐ రఘునాథ్ రెడ్డి

**నీలగిరి వార్త నారాయణఖేడ్ సెప్టెంబర్ 24**

నిజాంపేట్ మండలం నిజాంపేట్ గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం లో భాగంగా ఎక్సైజ్ & ప్రొహిబిషన్ వారి సహకారంతో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈత మొక్కలను నాటిన ఎక్సైజ్ & ప్రొహిబిషన్ శాఖ సిఐ రఘునాథ్ రెడ్డి,ఎస్ఐ కుమారస్వామి,కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని రాబోయే తరాలకు ఈ మొక్కలే పెరిగి చెట్లు అయి ఉపాధి కల్పిస్తాయి అన్నారు. ప్రతి గౌడ సోదరుడు, కల్లుగీత కార్మికులు ఈత మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ, కానిస్టేబుల్ రాజు, సంతోష్,శివకుమార్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యులు నరసింహ గౌడ్, నిజాంపేట్ మండల నాయకులు శ్రీనివాస్ గౌడ్,సత్యనారాయణ గౌడ్, సతీష్ గౌడ్, దుర్గా గౌడ్ సాయ గౌడ్ పాల్గొన్నారు.



# వరంగల్ ఏసీపీ కార్యాలయంను తనిఖీ చేసిన సీపీ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం వరంగల్ డివిజినల్ కార్యాలయంను తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఏసీపీ కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు ఏ. ఎస్పీ శుభం పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం కార్యాలయ పరిసరాలను పరిశీలించడంతో పాటు ఏసీపీ కార్యాలయంనాకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేయడం. తో పాటు ఏసీపి స్థాయిలో డివిజన్ పరిధిలో దర్యాప్తు చేపట్టిన కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నిందితుల అరెస్ట్, ఎస్.టి,ఎస్.ఎస్పీ కేసుల స్థితి గతులపై సీపీ ఏ.ఎస్పీ ని అడిగి తెలుసుకున్నారు. డివిజన్ పరిధిలో నేరాల నియంత్రణ కోసం తీసుకుంటున్న చర్యలపై సీపీ అరా తీశారు.ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా తో ఏసీపీ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# మల్కాపేట రైతు చేనులో పత్తి మెగాఫిల్డ్ డే ప్రదక్షణ కేంద్రాన్ని నాథ్ బయో జీన్స్ ఇండియా లి.కంపెనీ ప్రదర్శన

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

నాథ్ బయోజీన్స్ ఇండియా లి.వారి నూతన పత్తి రకం జంబో 303 బీజి 2 ఫీల్ధ్ ధర్మారం మలకపేట గ్రామంలోనీ సింగెట్టి బీరయ్య అనే రైతు చేనులో పత్తి మెగాఫిల్డ్ డే ప్రదక్షణ కేంద్రాన్ని నాథ్ బయో జీన్స్ ( ఇండియా ) లి.కంపెనీ వారు ఏర్పాటు చేశారు జంబో 303 ఎక్కువ దిగుబడినిచ్చే హైబ్రిడ్ రకం రసం పీల్చే పురుగులను సమర్ధవంతంగా తట్టుకుంటుంది పత్తి తీయుట సులభంగా ఉంటుంది ప్రస్తుత కాలంలో తక్కువ సమయంలో ఎక్కువ దిగుబడిని ఇచ్చే హైబ్రిడ్ రకం జంబో 303 " అని కంపెనీ ప్రతినిధులు తెలిపిన వారు నాంపల్లి తిరుపతి డిఆర్ఎం డిస్ట్రిబ్యూటర్ దుర్గాదేవి ట్రేడర్స్ ఆశిష్ కుమార్ బంగు డీలర్స్ లక్ష్మీనరసింహ ఫర్టిలైజర్స్ మరియు కంపెనీ (ఎన్ ఎఫ్ ఏ మహేందర్ జీవన్ ధర్మారం మలకపేట కొనరావుపేట్ కనగర్తి గ్రామాల ప్రజలు సుమారు 260 మంది పాల్గొనడం జరిగింది.

# బల్దియా లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

### పాల్గొన్న కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చహత్ బాజ్ పాయి,

### ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు, మహిళ ఉద్యోగులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు జిడబ్లుఎంసి ప్రాంగణంలో బుధవారం సాయంత్రం ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చహత్ బాజ్ పాయి, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు, మహిళ ఉద్యోగులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని తంగేడు పూలు, గునుగు పూలు, బంతిపూలు, చామంతులతో అందంగా పేర్చి మహిళలందరితో ఒక చోట కూడి చప్పట్లతో నృత్యాలు చేస్తూ సందడి బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక విశిష్టతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మన వరంగల్ పట్టణంలో %-% చారిత్రక వేయ్యి స్తంభాల గుడి నుండి ప్రారంభించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు ధన్యవాదాలు తెలిపారు.ఆడుబిడ్డల ఆత్మగౌరువ అడ్డ.ఓరుగుల్లు గుడ్డ మీద నుయిచి రాష్ట్ర స్థాయి ప్రారంభోత్సవంగా జరపడం ప్రతి వరంగల్లు వాసికి గర్వకారణమని అన్నారు.బతుకమ్మ అనేది కేవలం పూల పండుగ కాదని%-%ఇది ఆడబిడ్డల ఆశయాల పండుగ, ప్రకృతిని పూజించే పండుగ, భూదేవికి సమర్పించే నైవేద్యమని,ఇది తల్లి, చెల్లి, అమ్మాయిల ప్రతి మదిలో మెదలే గౌరవానికి నిలువెత్తు గుర్తని మంత్రి అన్నారు."బతుకు చైతన్యం %-% బతుకమ్మ ఆరాధనం" అన్నట్లుగా, ఇది తెలంగాణ ఆడబిడ్డల గొంతులో ఊసెత్తే ఉయ్యాల పాట అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు నేతృత్వంలో, ఈ పండుగను పల్లె నుంచి నగరం దాకా ఒకే ఉత్సాహంతో జరపాలని,మన రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 21 నుంచి సెప్టెంబర్ 30 వరకు వేడుకలను మరోసారి లోకానికి చాటి చెప్పే విధంగా నిర్వహిస్తున్నామని అన్నారు. సంప్రదాయం ఆధునికతల మేళవింపుగా, సంస్కృతి, ప్రకృతి, పర్యాటకంతో మమేకమయ్యేలా, సకల జనుల సమ్మేళనంతో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు.బతుకమ్మ పండుగ సందర్భంగా మంత్రి ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు.

బతుకమ్మ పండుగ సందర్భంగా వరంగల్ మహా నగర ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి, పండుగలకు పెద్దపీట వేయడం ముదావహమని అన్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజలందరినీ ఏకం చేసిన పండగ బతుకమ్మ



అని అన్నారు.సద్దుల బతుకమ్మ ఆదుకోవడానికి మహిళలకు ఇబ్బందులు కలుగకుండా బల్దియా తరపున లైటింగ్, డస్టింగ్, బతుకమ్మ విగ్రహాలకు కలరింగ్ తదితర అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. దీనితోపాటుగా దసరా ఉత్సవాలకు కూడా ఏర్పాట్లు పెద్దఎత్తున చేస్తున్నామని అన్నారు.మహిళలకు ప్రకృతికు, పూలకు ముడిపడే పండుగ బతుకమ్మ అని అన్నారు.మన పండుగ సంస్కృతి సంప్రదాయానికి ప్రతీక ఆడపడుచులు ఔన్నత్యానికి సూచికాని తొమ్మిది రోజులపాటు ఆడబిడ్డలు అందరూ కలసి తీరక్క పూలు బతుకమ్మలుగా పేర్చి ఆడుకునే గొప్ప పండుగ అన్నారు.రంగురంగుల పూలతోనే బతుకమ్మను చేసుకొని గౌరమ్మను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది అని అన్నారు. మన పూర్వీకులు మనకు ఇచ్చే సంప్రదాయంలో పూలను చెరువులో నిమజ్జనం చేయడం వల్ల నీటిలోని కలుషితాలు పోయి శుభ్రమవుతుందన్నారు.

జిడబ్లుఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ నగర పరిదిలో, బతుకమ్మ పండుగకు అవసరమైన అన్ని ఏర్పాట్లు %-% పరిశుభ్రత, భద్రత, రవాణా %-% ముందస్తు ప్రణాళికలతో అమలు చేస్తూ, మహిళల భాగస్వామ్యాన్ని మరింత పెంచేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమం విజయవతం చేసిన కార్పొరేటర్లు, ఉద్యోగులందరికి అభినందనలు తెలియ చేశారు.జిల్లా ఆదనవు కలెక్టర్ సంధ్యా రాణి మాట్లాడుతూతెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా పూలను పూజించి దేవతలుగా చూసుకొని గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. ఈ పండుగను ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.

# కివి పాఠశాలలో వైభవంగా బతుకమ్మ వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నవరాత్రులను పురస్కరించుకొని కరీమాబాద్ లోని కివి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపక బృందం పాఠశాల ఆవరణలోని మైదానంలో వైభవంగా తీరొక్క పూల తోటి బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో బతుకమ్మ పాటల నృత్యాలతో ఎంతో ఆనందంగా వేడుకగా జరుపుకున్నారు కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ పాఠశాల డైరెక్టర్ దాసిరజని ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.




# పదవీ విరమణ చేసిన హెూంగార్డ్ ను సత్కరించిన సిపి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

సుధీర్ఘ కాలం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో హెూంగార్డ్ విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన హెూం గార్డ్ రవికుమార్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం సీపీ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. భవిష్యత్ లో ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని సిపి పదవి విరమణ చేసిన హెూం గార్డ్ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ఏసీపీ నాగయ్య, ఆర్. ఐలు చంద్రశేఖర్, శ్రీధర్ పాల్గొన్నారు.



# శ్రీ గోవిందరాజుల స్వామి ఆలయ ప్రాంగణంలోని అభయాంజనేయ స్వామి పనులను పర్యవేక్షించిన అధికారులు పాలకమండలి సభ్యులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బుధవారం శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణ పనుల పర్యవేక్షణ, శ్రీ గోవిందరాజస్వామి ఆలయ పాలకమండలి చైర్మన్ మరిపల్లి సంజీవరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ శాఖ %ఐజు% రమేష్ , ఆలయ కార్య నిర్వాహణాధికారి ఈ.కిషన్ రావు , స్థానిక కార్పొరేటర్ శ్రీ గోవిందాద్రి సేవాదళ్ గౌరవ అధ్యక్షులు చింతాకుల అనిల్ , అనువంశిక అర్చకులు వరయోగుల వేణుమాధవ్ స్వామి , వరయోగుల క్రాంతి స్వామి , శ్రీ గోవిందాద్రి సేవాదళ్ అధ్యక్షులు యాట వీర ప్రతాప్ , శ్రీ గోవిందాద్రి సేవాదళ్ గౌరవ సలహాదారులు చింతాకుల సునీల్ , పార్శ శ్రీనివాస్ , శ్రీ గోవిందాద్రి సేవాదళ్ న్యాయ సలహాదారులు చకిలం ఉపేందర్ , ఆలయ నిర్మాణ కాంట్రాక్టర్ రాజు, స్థానిక పెద్దలు చెమ్మాల రాజేందర్ , జగన్నాథం ప్రదీప్ ,శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ క్లర్క్ గోపు శ్రీనివాస్ సమావేశంలో పాల్గొనడం జరిగినది. ఆలయ నిర్మాణ కార్యక్రమం 29 న సెప్టెంబర్ రోజున ప్రారంభం జరుగుతుందని కాంట్రాక్టర్ రాజు తెలియజేసినారు. అదేవిధంగా, దేవాలయ ప్రాంగణంలో నిర్మించే గోషాలకు సంబంధించిన ఎస్టిమేషన్స్ కూడా సిద్ధం చేయాలని దేవాదాయ శాఖ %ఐజు% రమేష్ సిబ్బందిని ఆదేశించడం జరిగినది. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గోశాల నిర్మాణకి సుముఖత చూపటం, తననుగుణంగా దేవాదాయ శాఖ గోశాల నిర్మాణంపై దృష్టి సారించడం ఎంతో శుభ పరిణామము.



నీలగిరివార్త
సంపాదకీయం

# పన్నుల తగ్గింపు.. సంస్కరణ అవుతుందా?

జిఎస్టీ తగ్గింపును సంస్కరణలుగా చెప్పుకుంటూ....ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు. ఇది ఎలా సంస్కరణ అవుతుందో ప్రధాని మోడీ, ఆయనను కీర్తిస్తున్న వారు చెప్పాలి. ప్రజలు కట్టే పన్నులతో అభివృద్ధి చేశామని చెబుతున్న వారు ఎంతగా వంచిస్తున్నారో అర్థం చేసుకోవాలి. ఎంపిలు, ఎమ్మెల్యేల జీతాలు తగ్గిస్తే సంస్కరణ అనుకోవాలి. వారికి పెన్షన్లు తొలగిస్తే అది కూడా ఓ సంస్కరణగా భావించవచ్చు. గవర్నర్ వ్యవస్థను తొలగిస్తే సంస్కరణ అనుకోవాలి. ఆరోవేలుగా ఉన్న శాసనస మండలులను రద్దు చేస్తే అదీ ఓ సంస్కరణ అనుకోవాలి. అలాగే ఎంపిటిసి, జడ్పీటిసిలను రద్దు చేసినా ఓ సంస్కరణగానే గుర్తించాలి. ఇకపోతే ఉచిత పథకాలను రద్దుచేస్తే సంస్కరణలు అనుకోవచ్చు. కానీ ఇవేవీ చేయకుండా 8ఏళ్ల క్రితం జిఎస్టీని తీసుకుని వస్తూ..ఒకే దేశం ఒకే పన్ను అంటూ గొప్పలు చెప్పుకుని ప్రజలను పన్నుల రూపంలో పీల్చి పిప్పి చేశారు. కానీ ఏనాడు తగ్గించమని అడిగినా ససేమిరా అన్నారు. హెల్త్ స్కీమ్‌లు, ఇన్సూరెన్స్‌ల పైన వేసిన జిఎస్టీని తగ్గించమని పార్లమెంట్ వేదికగా కోరితే నిర్ద్వందంగా తిరస్కరించిన ఘనత ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ది. కనీసం ఆలోచిస్తామని కూడా చెప్పలేదు. స్వయంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కోరినా నో చెప్పారు. అలాంటి వారు ఇవాళ ప్రజల్లో వ్యతిరేకత వస్తున్న తరుణంలో జిఎస్టీ స్లాబులను తగ్గించారు. ఇదికేవలం పెంచిన దాంటలో తగ్గింపు మాత్రమే. ఇది సంస్కరణ ఎలా అవుతుందో చెప్పాలి. మోడీని సమర్థిస్తూ..నిత్యం కీర్తిస్తున్న చంద్రబాబు సైతం గొప్ప ఆర్థిక సంస్కరణగా చెప్పుకోవడం, అసెంబ్లీలో తీర్మానం చేయడం విడ్డూరం కాక మరోటి కాదు. ఉమ్మడి ఎపిలో బియ్యం ధరలను పెంచిన చంద్రబాబు ఇప్పుడు ఎందుకు పెంచడం లేదో చెప్పాలి. ఏళ్ల తరబడి ప్రజలను పీల్చి పిప్పి చేసిన అనంతరం వస్తు సేవల పన్ను విధానంలో కేంద్ర ప్రభుత్వం అట్టహాసంగా తీసుకువచ్చిన మార్పుల తీరు చూస్తుంటే ఎంతగా రాజకీయ చతురత చూపాలనుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ చర్యతో భారీ మొత్తంలో పన్నులు తగ్గాయని, సామాన్యులు పండగ చేసుకోవచ్చని పాలకులు చెబుతున్న ప్పటికీ వాటి ఫలితాలు సామాన్యులకు అందడంపై సందేహాలు నెలకొన్నాయి. అయినా ఇంతకాలం ఎందుకు పండగ చేసుకోనీయలేదన్న ప్రశ్నలకుకూడా సమాధానం రావాలి. ఈ నెల 22వ తేదీ నుండి నూతన జిఎస్‌టి విధానం అమలులోకి రాగా, ఒక రోజు ముందు దేశ ప్రజలనుద్దేశించి మాట్లాడిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దసరా, దీపావళి పండగ సీజన్‌ను 'జిఎస్‌టి సేవింగ్స్ ఫెస్టివల్'గా అభివర్ణించడం మసిపూసి మారేడు కాయ చేయడం అంటారు. ఎన్‌డిఎ కూటమిలో భాగస్వామిగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోడీని అభినందిస్తూ అసెంబ్లీ ఉభయ సభల్లోనూ తీర్మానాలు చేసింది. శాసనసభలో జిఎస్‌టి 2.0 వల్ల కలిగే ప్రయోజనాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుదీర్ఘ ప్రసంగం చేశారు. అయితే, ప్రధాని నరేంద్రమోడీగానీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గానీ ఇన్ని సంవత్సరాల పాటు ప్రజలపై మోపిన భారాన్ని గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం గమనార్హం. అలాగే ఒక కుటుంబానికి కలిగే ప్రయోజనం ఎంతో కూడా వారు చెప్పలేదు. నిజానికి, ఏ వస్తువుపై ఎంత ధర తగ్గుతుందన్న నిర్దిష్టమైన వివరాలను కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెల్లడించడంలేదు. ఇప్పటికీ షాపుల వారు మాత్రం పాత ధరలనే అమ్ముతున్నారు. జిఎస్టీ మార్పులపై ప్రకటన చేయడం లేదు. టీవీ షోరూమ్‌లు, కార్ల షోరూమ్‌లలో మాత్రం కొంత హడావిడి కనిపిస్తోంది. ఏకీకృత పన్ను విధానం పేరుతో కార్పొరేట్ల ప్రయోజనాల కోసం జిఎస్‌టిని 2017లో దేశంపై నరేంద్రమోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం రుద్దింది. దశాబ్దాలుగా అనుసరించిన ఉదారవాద ఆర్థిక విధానాల ఫలితంగా సామాన్యుడి కొనుగోలు శక్తి గణనీయంగా తగ్గింది.

జిఎస్‌టిలో ఉన్న సంక్లిష్టత, అపరిమిత శ్లాబుల కారణంగా నిత్యావసర ధరలు భారీగా పెరిగి దేశ వ్యాప్తంగా గగ్గోలు చెరేగింది. ప్రతిపక్షాలు దీనిని గబ్బర్‌సింగ్ ట్యాక్స్‌గా అభివర్ణించాయి. మరోవైపు చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు మూతపడి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు భారీగా తగ్గాయి. అదే సమయంలో ట్రంప్ టారిఫ్‌ల ప్రభావమూ పడింది. దీంతో ప్రజల ప్రయోజనాలు ఎలా ఉన్నప్పటికీ కార్పొరేట్ల కోసమైనా దేశీయ మార్కెట్‌ను పెంచడం కోసం జిఎస్‌టిని తగ్గించక తప్పనిస్థితి ఏర్పడింది. వారికి లాభం చేకూర్చా లంటే జిఎస్టీ తగ్గించాలన్న పరిస్థితి ఎదురయ్యింది. దీనికితోడు చుట్టుపక్కల దేశాల్లో ప్రజల్లో అసహనం పెల్లుబికింది. ఇవన్నీ గమనించిన ఏలినవారు జిఎస్టీ తగ్గించడం తప్పదని గుర్తించారు. కార్పోరేట్లు కూడా ధరల తగ్గింపు గురించి ఇచ్చిన సూచనలు పాటించారని అర్థం అవుతోంది. అదే సమయంలో ధరలను నేరుగా తగ్గించే అవకాశాలను మాత్రం పరిశీలించడం లేదు. స్టీలు, సిమెంట్, ఔషధాల ధరలను తగ్గించడం లేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 55 లక్షల కోట్ల రూపాయలను గత ఏడు సంవత్సరాల్లో జిఎస్‌టి ద్వారా ప్రజల మూలుగలు పిండి మోడీ సర్కారు వసూలు చేసింది. దేశంలో కోట్లాది మందికి ఉపాధి కల్పించే చేనేత రంగానికి అవసరమయ్యే ముడి సరుకులను అదే శ్లాబులో ఉంచారు. కొన్ని రకాల ఔషధాలను జీరో శ్లాబులో ఉంచినట్లు- చెబుతున్నప్పటికి, వాటి తయారీకవసరమైన ముడి పదార్థాలపై పన్ను విధించారు. జిఎస్‌టి అమలులోకి వచ్చిన 24 గంటల తరువాత కూడా పాలతో పాటు- నిత్యావసర వస్తువుల ధరలు తగ్గలేదు. పాత స్టాక్‌కు తగ్గింపు వర్తించదని అంటున్నారు. పలు సంస్థలు తమ ఉత్పత్తుల ధరలను కొద్ది రోజుల కిందటే పెంచాయి. వీటిపై జిఎస్‌టిని తగ్గించినా,పెద్దగా ఫలితం కనిపించడంలేదు. సామాన్యుడికి ప్రయోజనం కలిగించాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఏమాత్రం ఉన్నా జిఎస్‌టి రేట్ల తగ్గింపు వివరాలను నిర్దిష్టంగా సరుకుల వారీగా ప్రకటించాలి. అలాగే కరోనా తరవాత ఇబ్బడిముబ్బడిగా పెంచిన ఔషధాల ధరలను తగ్గించాలి. రాజకీయనాయకులు జీతభత్యాలను వెంటనే తగ్గించాలి. రాజకీయ నాయకులకు పెన్షన్లు ఎత్తేయాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన వంటి చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. అప్పుడే దేశీయ ఉత్పత్తులకు, ఎంఎస్‌ఎంఇలకు ఊతం లభిస్తుంది. ఈవిషయాలపై స్పష్టత ఇస్తే..అందుకు అడుగులు వేస్తే వాటిని మాత్రమే సంస్కరణలు అనవచ్చు.

# కృష్ణా జలాలపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

## ఉత్తమ్, రేవంత్ మాటలకు పొలికేది

## చెరో మాట మాట్లాడుతూ పోతే ఎలా

## ఆల్మట్టి ఎత్తుపై ఎందుకు స్పందించరు

## కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్,సెప్టెంబర్ 24నీలగిరివార్త**

కృష్ణా జలాల వాటపై సీఎం రేవంత్ రెడ్డి ఒక మాట, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో మాట మాట్లాడుతున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో పూట పూటకో మాట, ఘడియ ఘడియకో లెక్క ఉందన్నారు. 299 టీఎంసీ కృష్ణా జలాల్లో వాటా ఒప్పుకొని తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే. చారిత్రక తప్పిదం చేసింది మీరు, తెలంగాణ సాగు నీటి రంగం చరిత్రలో ద్రోహులు మీరు. సమ్మక్క సాగర్ పూర్తి చేసింది బీఆర్ఎస్, డబ్బా ప్రచారం చేసుకుంటున్నది కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని హరీశ్‌రావు విమర్శించారు.

ఒకవైపు చంద్రబాబుకు భయపడి బనకచర్లపై మౌనం వహించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఉందని ఆలమట్టి ఎత్తుపై మౌనం వహిస్తున్నారని నిలదీశారు. రేవంత్ రెడ్డికి సొంత రాష్ట్ర ప్రయోజనాల కంటే, పక్క రాష్ట్ర ప్రయోజనలే ఎక్కువా అన్నారు.కృష్ణా జలాల్లో వాటా విషయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మల్లా పాత పాటే పాడిండు. ఉత్తర కుమార ప్రగల్భాలే పలికిండు. బేసిన్ల గురించి బేసిక్స్ తెల్వదు, నీళ్ల వాటా గురించి నీళ్లు నములుతారు. కనీస అవగాహన లేని, తెలంగాణ సోయి లేని ఇట్లాంటి దద్దమ్మలు మనకు ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి కావడం మన దౌర్భాగ్యం. ఉత్తం కుమార్ రెడ్డి నిన్న ఏం మాట్లాడిండు.. కృష్ణా జలాల్లో 763 టీ-ఎంసీలు ఇవ్వాలని డిమాండ్ చేసినం అని గొప్పగ చెప్పిండు. రైట్ షేర్ కోసం నేనే స్వయంగా ట్రిబ్యునల్ ముందు అటెండ్ అయినట్లు చెప్పుకున్నడు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.వీళ్ల అజ్ఞానం వల్ల తెలంగాణ రాష్ట్రం హక్కుగా రావాల్సిన నీటి వాటాను కోల్పోయే పరిస్థితి ఉందని హరీష్ రావు అన్నారు. ముఖ్యమంత్రి చెప్పింది కరెక్టా? లేదా నీళ్ల మంత్రి చెప్పింది కరెక్టా? అసలు ఎవరిది కరెక్టు? కనీస అవగాహన లేకుండా ఎట్ల మాట్లాడుతున్నరు. కనీసం ప్రిపరేషన్ లేకుండా ఇలా ఎన్నాళ్లు ఉంటారని హరీశ్‌రావు నిలదీశారు. కేసీఆర్ కృష్ణా జలాల్లో రైట్ ఫుల్ షేర్ సాధించేందుకు సెక్షన్ 3 కోసం పోరాటం చేసారు. ఉమా భారతి, గడ్కరీ, షకావత్, ప్రధానిలను కలిసారు. సుప్రీం కోర్టు గడప తొక్కి, నిర్విరామ పోరాటం చేసి సెక్షన్ 3 సాధించారు. 763 టీఎంసీలు అనేది కేసీఆర్ పట్టుబట్టిన విషయం. ఇప్పుడు తామేదో కొత్తగా 763 టీఎంసీలు డిమాండ్ చేసినట్లు-.. డబ్బా కొడుతున్నడు ఉత్తమ్ అని అన్నారు. రాష్ట్రం మీద ప్రేమ లేదు. నీటి ప్రయోజనాల మీద పట్టు- లేదు. ద్రోహం చేసినోల్లే సుద్దులు చెబుతున్నారు. 299:512 ద్రోహం చేసిందే కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు సిగ్గులేకుండా అబద్ధాలు మాట్లాడుతున్నారు. 299:512 హక్కుల విషయంలో మేం సంతకం పెట్టినం అని నిరూపిస్తే నేను పదవికి రాజీనామా చేస్తా, లేదంటే నువ్వు చేస్తవా ఉత్తం? అని హరీశ్‌రావు సవాల్ విసిరారు.



తెలంగాణ ప్రాంత హక్కులకు ఉమ్మడి రాష్ట్రంలోనే మరణ శాసనం రాసింది కాంగ్రెస్ పార్టీ. మీ చేతగాని తనం, అడుగులకు మడుగులొత్తడం వల్ల 299 వాటా పరిమితం అయ్యింది. అడ్ హక్‌కు, ఫైనల్ అవార్డుకు తేడా తెలియని అజ్ఞానులు రేవంత్ రెడ్డి, ఉత్తంలు. 2015 జున్ 26లో చేసుకున్న అగ్రిమెంట్ తాత్కాలిక ఒప్పందం అని లేఖలో స్పష్టంగా ఉంది. మీ ముద్దుల అడ్వైజర్ ఆదిత్యానాథ్ కూడా సంతకం పెట్టిండు. ఆయనే ఇప్పుడు మీ అడ్వైజర్. కానీ ఉత్తం ఏమంటడు, బిఆర్ఎస్ పెట్టింది అంటడు. జులై 14, 2014 నాడు కృష్ణాలో 299 అన్యాయం అని కేంద్రానికి లేఖ రాసినం. రాష్ట్రం వచ్చిన 42 రోజుల్లోనే.. ఆనాటి కాంగ్రెస్ మాకు అన్యాయం చేసింది, కొత్త ట్రిబ్యునల్ వేసి నదీ పరివాహక ప్రాంతం ఆధారంగా కేంద్రాన్ని కోరామని హరీశ్‌రావు గుర్తు చేశారు. కొండను తవ్వి ఎలుకను పట్టిండు ఉత్తం కుమార్ రెడ్డి. ఛత్తీగఢ్‌తో కేవలం యాభై ఎకరాల ముంపునకు సంబంధించి అంగీకారం కుదిరితే ఏవో గొప్పలు సాధించినట్టు- ప్రచారం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ చేసిన తప్పులను సరిదిద్ది, దేవాదులను పటిష్టం చేసేందుకు ఏడు టీ-ఎంసీ ల సామర్థంతో సమ్మక్క సారక్క బ్యారేజ్‌ను కేసీఆర్ నిర్మించిండు. 83 మీటర్లకు డీపీఆర్ పంపినం. అన్ని డైరెక్టరేట్ల నుంచి అన్ని రకాల అనుమతులు సాధించినం. బ్యారేజీ కట్టినం. నీటిని కూడా లిఫ్టు చేసుకుంటు-న్నం. కాంగ్రెస్ వచ్చాక ఓ అండ్ ఎం డబ్బులు ఇవ్వక దేవాదులకు నీళ్లు లిఫ్టు చేయకపోతే, బిఆర్ఎస్ నిలదీసింది కూడా. సమ్మక్క బ్యారేజ్‌కు ఛత్తీస్‌గఢ్ నుంచి ఒక్క ఎన్‌వోసీ మినహా అన్ని అనుమతులు బిఆర్ఎస్ హయాంలోనే వచ్చాయి. ప్రాజెక్టులకు అనుమతులు ఆపడంలో ఆరితేరిన కాంగ్రెస్ పార్టీ సమ్మక్క సాగర్ విషయంలోనూ అదే చేసింది. 2023 ఎన్నికల వేళ ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఇక్కడి కాంగ్రెస్ నాయకులు అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఎన్‌వోసీ రాకుండా చేసారు అని హరీశ్‌రావు తెలిపారు. నీళ్ల దోపిడిని అడ్డుకోకపోతే రేవంత్ రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదుఇప్పుడు అక్కడున్న బిజేపీ ప్రభుత్వంతో దోస్తీ కట్టి, 50 ఎకరాలకు ఎన్‌వోసీ తెచ్చి, మొత్తం ప్రాజెక్టునే కట్టినట్లు- బిల్డప్ ఇస్తున్నరు. 50 ఎకరాలపై ఒప్పందం చేసుకుంటేనే కాంగ్రెస్ ఇంత ప్రచారం చేసుకుంటే ఎన్నో ప్రాజెక్టులు ఎంతో కష్టపడి సాధించిన కేసీఆర్ ఎంత ప్రచారం చేసుకోవాలి. ఆల్మట్టి హైట్ పెంపుపై ఎందుకు మౌనం.. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి తెలంగాణ రైతాంగానికి మరణ శాసనం రాస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి, బిహార్‌కు వెళ్లి రాజకీయాలు చేస్తున్నడు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని కర్ణాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటే ఏం చేస్తున్నారు.కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ పన్నుతున్న కుట్ర ఇది. తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదని హరీశ్‌రావు హెచ్చరించారు.

# రెండోరోజూ కొనసాగిని ఉప్పాడ ఆందోళన

## రహదారులను దిగ్బంధనం చేసని మత్స్యకారులు

## కలెక్టర్, పోలీస్ అధికారులు వచ్చినా వినని జాలర్లు

**కాకినాడ,సెప్టెంబర్ 24నీలగిరివార్త**

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉప్పాడలో మత్స్యకార కుటుంబాలు చేపట్టిన నిరసనలు రెండోరోజు కూడా కొనసాగాయి. ఉదయం 6 గంటల నుంచి కూడలి సమీప ప్రాంత రహదారులన్నీ మూసివేసి మత్స్యకారులు ధర్నా చేపట్టారు. కోనపాపపేట, మూలపేట, అమీనాబాద్ మత్స్యకార గ్రామాల్లో రహదారులు మూసివేశారు. దుకాణాలు తెరవద్దని యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు మత్స్యకారుల వద్దకు జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ వెళ్లి చర్చించారు. వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తరపున ఆయన హామీ ఇచ్చారు. పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే, డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ వచ్చేవరకు ధర్నాను ఆపేది లేదని, మత్స్యకారుల సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రస్థాయి చేస్తామని మత్స్యకారులు తెలిపారు. సముద్ర తీరంలో దివీస్, అరబిందో ఇతర పరిశ్రమల ద్వారా వస్తున్న కలుషిత జలాలను సముద్ర తీరంలో కి వదలడంతో మత్స్య సంపద అంతరించిపోతుందని చేపట్టిన మత్స్యకారుల ధర్నా బుధవారానికి రెండో రోజుకు చేరుకుంది. ఉప్పాడ, మూలపేట, కోనపాపేట ప్రధాన రహదారిలో మత్స్యకారులు వేలాదిగా కుటుంబ సభ్యులతో పాల్గొని ధర్నాను నిర్వహిస్తున్నారు. జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. పెద్దగాడి మొగ్గ గ్రామంలో రిలయన్స్ వారు రేషన్ కార్డు ఉన్న మత్స్యకారుడికి రూ.11,500 ప్రతినెల అందిస్తున్నారని ఆ తరహాలోనే ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రమాదవశాత్తు మృతి చెందిన మత్స్యకారుడుకు రూ.50 లక్షలు జనరల్ ఇన్సూరెన్స్ అందివ్వాలని తెలుపుతున్నారు. నేరుగా పవన్ కళ్యాణ్ హాజరై మత్స్యకారుల సమస్యను పరిష్కరించాలని కోరారు.

మత్స్యకారులు సమస్యలు పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ సాగిలి షన్మోహన్ పోలీస్ ఉన్నతాధికారులు హామీ ఇచ్చారు. సమస్య డిప్యూటీ- పవన్ కళ్యాణ్ దృష్టికి వెళ్లిందని మత్స్యకారుల పెద్దలను కమిటీగా నియమించి అధికారులతో కలిసి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆదేశించినట్లు- తెలిపారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు, పవన్ కళ్యాణ్ కి అస్వస్థతకు గురి కావడంతో రాలేకపోతున్నట్లు- తెలిపారని సమస్యను పరిష్కరించే విధంగా అధికారులు ఆలోచించి మత్స్యకారులకు న్యాయం చేసేందుకు
కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు జిల్లా కలెక్టర్ మత్స్యకారులకు సూచించి ఆందోళన విరమించాలని తెలిపారు. దీంతో మత్స్యకారులు తక్షణమే సమస్య పరిష్కరించాలని లేనిపక్షంలో ధర్నాను ఆపేది లేదని ఏకకంఠంతో మత్స్యకారులు తెలపడంతో జిల్లా అధికారులు తిరిగి వెళ్లిపోయారు. ఉప్పాడ కాకినాడ బీచ్ రోడ్డులో రాకపోకలను మత్స్యకారులు నిలుపుదల చేశారు. కోనపాపేట నుండి ఉప్పాడ వరకు రాకపోకలు నిలుపుదల చేయడంతో వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లకుండా రాళ్లు, కర్రలతో అడ్డుపెట్టడంతో బీచ్ రోడ్డు గుండా వస్తున్న వాహనదారులు వెనుతిరిగి వెళ్లే పరిస్థితి నెలకొంది.

# ఉప్పాడ మత్స్యకారుల సమస్యలపై దృష్టి

## మత్స్యకారులు,అధికారులు,నేతలతో కమిటీ

## అసెంబ్లీ కారణంగా ఇప్పడే రాలేపోతున్నా

## డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ వెల్లడి

**అమరావతి,సెప్టెంబర్ 24నీలగిరివార్త**

ఉప్పాడ మత్స్యకారుల సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని, వాటి పరిష్కారానికిగాను ఉన్నతాధికారులు, మత్స్యకార ప్రతినిధులు, నాయకులతో కమిటీ ఏర్పాటు- చేస్తామని ఎపి డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. అత్యవసరంగా పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించామని అన్నారు. మత్స్యకార కుటుంబాల కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలనన్నారు. అసెంబ్లీ సమావేశాల కారణంగా ... నేరుగా అక్కడికి రాలేకపోతున్నానని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నామన్నారు. ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని పరిష్కారం అన్వేషించాలని ఆదేశించానని పవన్ తెలిపారు. రసాయన పరిశ్రమల వ్యర్థాలతో తమ జీవనోపాధిపై ప్రభావం పడుతున్నట్లు- ఉప్పాడ మత్స్యకారులు చేపట్టిన ఆందోళన, వారి సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని చెప్పారు. ఈ మేరకు పవన్ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత పరిస్థితుల మూలంగా మత్స్యకార కుటుంబాలు ఎదుర్కొంటు-న్న కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలను. ప్రస్తుతం శాసనసభ సమావేశాల కారణంగా వ్యక్తిగతంగా వచ్చి మత్స్యకారులతో నేరుగా చర్చించలేక పోతున్నాను. వారి సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నాను. ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని పరిష్కార మార్గాలు అన్వేషించాలని ఆదేశించాను. కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీష్, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్‌తో ఓ కమిటీని ఏర్పాటు చేస్తాం. దీనిలో మత్స్యకార ప్రతినిధులు, స్థానిక నాయకులకు స్థానం ఇవ్వాలని నిర్ణయించాం. సమస్యల పరిష్కారంతోపాటు- జీవనోపాధి మెరుగుదల, తీర ప్రాంత గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపైనా ఈ కమిటీ- దృష్టిపెడుతుంది. నష్ట పరిహారం మదింపు గురించి చర్చిస్తుంది.



మత్స్యకారుల సమస్యలను అధ్యయనం చేసి, అమలు చేయదగిన సిఫారసులతో కూడిన నివేదికను కమిటీ- సిద్ధం చేస్తుంది. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని పవన్ పేర్కొన్నారు. ఇప్పటికే వీలైనంత త్వరగా పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించామని పవన్ తెలిపారు. మరణించిన 18 మంది మత్స్యకారులకి సంబంధించి వారి కుటుంబాలకు చెల్లించాల్సిన బీమా మొత్తం చెల్లింపు, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ దగ్గర దెబ్బతిన్న పడవలకు నష్ట పరిహారం చెల్లింపు అంశాలపై అధికారులతో చర్చించానని.. ఈ మేరకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించానని పేర్కొన్నారు. మచిలీపట్నం, అంతర్వేది తదితర ప్రాంతాల్లో మత్స్యకారులు వేటకు వెళ్లేందుకు అవకాశం ఇవ్వడంపైనా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించినట్లు- తెలిపారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కష్ట జీవులకు భరోసా కల్పిస్తుందన్నారు. ఉప్పాడ మత్స్యకారుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి.. వారి సంక్షేమానికి ప్రాధాన్యమిస్తామని పవన్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత స్వయంగా ఉప్పాడ మత్స్యకారులతో కూర్చొని అన్ని సమస్యలపై సమగ్రంగా చర్చిస్తానని ఆయన తెలిపారు.

# ఘనంగా సీనియర్ జర్నలిస్టు కీర్తిశేషులు మంత్రి సునీల్ జయంతి

## సీనియర్ జర్నలిస్ట్ అక్కినేపల్లి పురుషోత్తంరావుకి ఆర్థిక సహాయం

## పదివేలరూ.ల అందజేసిన శ్రీ వైష్ణవి ట్రస్ట్ అధ్యక్షులు పోచంపల్లి

(రంగారెడ్డి జిల్లా ప్రతినిధి)నీలగిరివార్త

ఇటీవల పరమపదించిన తెలంగాణ బ్రాహ్మణసేవాసమితిరాష్ట్రకోశాధికారి శ్రీ వైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శిమంత్రి సునీల్ జయంతిని పురస్కరించుకుని, సీనియర్ జర్నలిస్ట్ ఆర్గాన్ న్యూస్ అక్కినేపల్లి పురుషోత్తం రావు కి శ్రీ వైష్ణవి ట్రస్ట్ ఆధ్వర్యంలో పదివేల రూపాయల చెక్కును పోచంపల్లి రమణారావు దేవులపల్లి రంగారావు, మంత్రి లీలాదేవి, దేవులపల్లి అశోక్ కుమార్,గూడరాజేశ్వరరావు ఆధ్వర్యంలో అందజేశారు. మంత్రి సునీల్ జయంతి,వర్ధంతిల సందర్భంగా, ప్రతి సంవత్సరం వివిధ పత్రికల జర్నలిస్టులకు ఆర్థిక సహాయం అందజేయాలని శ్రీ వైష్ణవి ట్రస్ట్ నిర్ణయించిందని ఈ నేపథ్యంలో సీనియర్ జర్నలిస్ట్ అయిన దివ్యాంగుడు అక్కినేపల్లి పురుషోత్తమరావుకి చెక్కు అందజేయడం జరిగిందని అన్నారు. దివంగత బ్రాహ్మణ నాయకులు స్థానంలో శ్రీ వైష్ణవి చార్టబుల్ ట్రస్ట్ కు ప్రధాన కార్యదర్శిగా సునీల్ తల్లి గారైన మంత్రి లీలాబాయి గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మరో సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య నేత చెన్నూరి లక్ష్మీనరసింహారావు అన్వేషి(అన్వేషి) మంత్రి సునీల్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. చిన్నవయసులోనే



మనల్నివదిలివెళ్ళడందురదృష్టకరమని అన్నారు.మంత్రి సునీల్ పై తల్లి ప్రముఖ రచయిత్రి మంత్రి లీలాబాయి రాసిన కవిత ప్రేక్షకులను కన్నీటి పర్యంతం చేసింది. ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య కోశాధికారి వూరె ప్రసాదరావు, ఫైనాన్షియల్ అడ్వైజర్ గాదె సీతారామారావు, సీనియర్ న్యాయవాది కానాల శ్యాంసుందర్రావు గూడ జయరాం, గూడ రాజేశ్వరరావు,అశోక్ కుమార్ దేవులపల్లి రమాదేవి కళ్యాణి , సహభావన టౌన్షిప్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యక్షులు గణేష్, సహాయ కోశాధికారి వేణు కుమార్, సహభావన టౌన్షిప్ నివాసులు కృష్ణ రవి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. మంత్రి సునీల్ జయంతిని పురస్కరించుకొని గాదె సీతారామారావు శ్రీ వైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ కు 5116 రూపాయల విరాళాన్ని ప్రకటించారు. చివరిగా మంత్రి లీలాబాయి మాట్లాడుతూ పిలవగానే విచ్చేసిన బ్రాహ్మణ బంధువులకు సహ భావన టౌన్షిప్ సభ్యులు హాజరైనందుకుతన కుఎంతో సంతోషంగా ఉంది అని అన్నారు. తనపై వైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శిగా నాకు బాధ్యతలుఅప్పగించటంసంతోషాన్ని కలిగించింది అని సాయ శక్తుల వైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ కు తన సేవలను అందిస్తానుఅన్నారు.

# నిందితుడు మహేందర్ రెడ్డినికఠినంగా శిక్షించాలి

నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి

స్వాతి మృతి పట్ల సమగ్రమైన విచారణ జరిపించి నిందితులు మహేందర్ రెడ్డి మరియు అతని కుటుంబ సభ్యుల పైన సమగ్రమైన విచారణ జరిపించి శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం ( పి ఓ డబ్ల్యు )ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మహిళా కమిషన్ ను ఆశ్రయించిన స్వాతి కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు జీ అనసూయ కార్యదర్శి వై గీతా మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కామారెడ్డి గూడెం కు చెందిన స్వాతి హత్య సంఘటన జరిగి నెల రోజులు గడుస్తున్న మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం కేసు ఉద్దేశపూర్వకంగా నీరు కారుస్తున్నారనేది అర్థమవుతుంది స్వాతి మహేందర్ రెడ్డి పెళ్లి చేసుకున్నప్పటి నుండి జరిగిన పరిణామ క్రమం అంతా కూడా కులదూరంకార చర్యగా కనిపిస్తుంది పెళ్లయినప్పటి నుండి తప్పకుండా అమ్మాయిని మానసికంగా శారీరకంగా మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు వేధిస్తూ వివిధ కారణాలతో ఉద్దేశపూర్వకంగా అమ్మాయి గర్భవతిగా ఉన్నప్పుడు బ్రూన హత్యకు పాల్పడ్డారు మరల స్వాతి గర్భవతి కావడంతో సమయం గడిచిపోయి అబార్షన్ చేయడం కుదరకపోవడంతో ఆమెను ఎలాగైనా అంతమందించాలని కుటుంబ సభ్యులు అంతా కలిసి ప్లాన్ వేసుకుని మహేందర్ రెడ్డి ఒక్కడే నిందితుడుగా ఉండే రకంగా చిత్రీకరించి కుటుంబ సభ్యులందరి అండదండలతో వాళ్ల ప్రోత్సవంతో మహేందర్ రెడ్డి ద్వారా స్వాతిని చంపి చేయడం జరిగింది. ఇప్పటివరకు స్వాతి హత్య కు గురై నెల రోజులు గడుస్తున్నా తన శరీర భాగాలు గుర్తించలేదు. ఈ హత్యకు కారకులైనటువంటి మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులందరికీ పైన కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని అన్నారు. మహిళా కమిషన్ ను కలిసిన దాంట్లో స్వాతి తండ్రి బి రాములు, బందేయ , రామచంద్రి, శివకుమార్. ఉన్నారు




# ఏసీబీకి చిక్కినా మోమిన్ పెట్ ఏవో

### 50,000 లంచం తీసుకుంటూ చిక్కిన భూపతి జయశంకర్

### వివరాలు వెల్లడించిన వికారాబాద్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



వికారాబాద్ జిల్లా మమిన్పేట్ మండలంలో వ్యవసాయశాఖ అధికారిపై ఏసీబీ వల వికారాబాద్ జిల్లా శాఖ అధికారి భూపతి జయశంకర్ ఏసీబీకి చిక్కారు ఒక ఫర్టిలైజర్ షాపు అనుమతుల కోసం లక్ష రూపాయలు డిమాండ్ చేసి 50,000 తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు

### పటాన్‌చెరు నుంచి ప్రత్యేక బస్సులో నెక్లెస్ రోడ్డుకు

### తరలివెళ్లిన మహిళలు కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు

(నీలగిరివార్త ప్రతినిధి) రంగారెడ్డి జిల్లా

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకల్లో పార్టీకి చెందిన మహిళానేతలతో పాటు మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబురాలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా కొనసాగుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకల్లో పార్టీకి చెందిన మహిళానేతలతోపాటు మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పాటలు పాడుకుంటూ తెలంగాణ సంస్కృతిని యావత్ ప్రపంచానికి మరోసారి చాటి చెబుతున్నారు.బతుకమ్మ వేడుకల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ పిలుపుమేరకు పటాన్‌చెరువు నుంచి మహిళలు హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్‌లో నిర్వహించిన బతుకమ్మ సంబురాలకు తరలివెళ్లారు. ఈ మేరకు బుధవారం పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మహిళా నేతలు హైదరాబాద్ తరలివెళ్లేందుకు భారీగా ఏర్పాట్లు చేశారు.కేటీఆర్ పిలుపు మేరకు బతుకమ్మ సంబరాలను విజయవంతం చేసేందుకు మహిళా నేతలు పటాన్‌చెరు నుంచి ప్రత్యేక బస్సులో నెక్లెస్ రోడ్‌కు బయలుదేరారు.



# కొత్తపేటలో వైభవంగా వరుంద షాపింగ్ మాల్ ప్రారంభం

ఎల్బీనగర్ నీలగిరి వార్త (సెప్టెంబర్ 24 )

కొత్తపేటలోని విక్టోరియా మెమోరియల్ మెట్రో స్టేషన్ సమీపంలోని పిల్లర్ నెంబర్ 1629 వద్ద టిఎన్ఆర్ కాంప్లెక్స్ నాలుగో అంతస్తులో వరుంధ షాపింగ్ మాల్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కుటుంబ సభ్యులు, వ్యాపారవేత్తలు, స్నేహితులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై మాల్ ప్రారంభోత్సవాన్ని విశేషంగా చేశారు.నూతనంగా ప్రారంభించిన వరుంధ షాపింగ్ మాల్‌లో దుస్తులు, వినియోగదారుల కోసం కంచి ,ధర్మవరం, పట్టు చీరలు, పోచంపల్లి,ఫ్యాన్సీ చీరలు మహిళలకు సంబంధించిన చీరలు అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. షాపింగ్ చేయడానికి వచ్చిన వారికి విస్తారమైన పార్కింగ్ సదుపాయాన్ని కల్పించినట్లు వివరించారు.అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ దసరా, దీపావళి సందర్భంగా వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నామని, ఈ వరుంధ షాపింగ్ మాల్ ప్రజలకు ఉత్తమమైన షాపింగ్ అనుభవాన్ని అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.



# కొత్తపేటలో వైభవంగా వామికా ఫిల్క్స్ ప్రారంభం

ఎల్బీనగర్ నీలగిరి వార్త (సెప్టెంబర్ 24)

కొత్తపేటలోని విక్టోరియా మెమోరియల్ మెట్రో స్టేషన్ సమీపంలో, మెట్రో పిల్లర్ నెంబర్ 1629, టెనెట్ డయాగ్నిక్ సెంటర్ ప్రక్కన వామికా సిల్క్స్ నూతనంగా ప్రారంభమైంది. ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాజా ధీరజ్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేయగా, స్థానిక ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రారంభోత్సవం సందర్భంగా ఆహ్వానితులను సన్మానిస్తూ నిర్వాహకులు మాట్లాడుతూ, వామికా సిల్క్స్ ను వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా తీర్చిదిద్దామని తెలిపారు. పది వేల రూపాయల పైగా కొనుగోలు చేసే వారికి పది గ్రాముల వెండి నాణెం ఉచితంగా అందజేస్తున్నట్లు ప్రకటించారు. అదనంగా, దసరా, దీపావళి పండుగల సీజన్ సందర్భంగా ప్రత్యేక రాయితీలు కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు.కంచి, ధర్మవరం, పోచంపల్లి వంటి సంప్రదాయ పట్టు చీరలతో పాటు ఆధునిక ఫ్యాన్సీ డిజైన్ చీరలు విస్తృతంగా అందుబాటులో ఉండేలా కలెక్షన్ ను సిద్ధం చేశామని, ప్రతి మహిళ అభిరుచిని తీర్చగల శ్రద్ధతో వామికా సిల్క్స్ ను ప్రారంభించామని వివరించారు. షోరూమ్ ప్రారంభోత్సవ వేడుకలు ఆకట్టుకున్నాయి.



# 1258 మంది కార్మికులకు తీపి కబురు

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :



సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్లుగా చేరి భూగర్భ, ఉపరితల గనులు, సర్ఫేస్ కేటగిరీలలో పనిచేస్తూ 190 మస్టర్లు పూర్తి చేసిన కార్మికులను జనరల్ అసిస్టెంట్ కేటగిరి - 1 గా క్రమబద్ధీకరించేందుకు వీలుగా సింగరేణి యాజమాన్యం బుధవారం ఉత్తర్వులు విడుదల చేసింది. 2024 డిసెంబర్ 31, అంతకు ముందు తమ సంవత్సరకాలం సర్వీసు చేసిన బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1 గా క్రమబద్ధీకరించడానికి సింగరేణి యాజమాన్యం అంగీకరించిందని ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి సీ ఎండీ ఎన్. బలరామ్, డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు లతో గుర్తింపు కార్మిక సంఘం నాయకులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జరిపిన చర్చల అనంతరం యాజమాన్యం ఈ సానుకూల నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు క్రమబద్ధీకరణ ప్రతిపాదనలు పంపించాల్సిందిగా జనరల్ మేనేజర్ (పర్సనల్), ఐ ఆర్ %డ% పి ఎం బుధవారం అన్ని ఏరియాలకు సర్క్యులర్ జారీ చేశారు. ఏరియాల వారీగా రామగుండం-2 ఏరియాలో 303 మంది, భూపాలపల్లి 250 మంది, శ్రీరాంపూర్ 241 మందికి, రామగుండం-3 %డ% అడ్రియాల ఏరియాలలో 167 మంది, రామగుండం-1లో 156 మంది, మందమర్రిలో 64 మంది, కార్పోరేట్ లో 21 మంది, కొత్తగూడెం ఏరియాలో 20 మంది, మణుగూరులో 19 మంది, బెల్లంపల్లి 11 మంది, ఇల్లందు ఆరుగురికి జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1గా క్రమబద్ధీకరించే ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు.

# వార్షిక తనిఖీల్లో భాగంగా మాచారెడ్డి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

### సస్పెక్ట్ ప్రతి కదలికపై నిఘా పెట్టాలి

### బాధితులతో గౌరవంగా వ్యవహరించి తక్షణ పరిష్కారం చేయాలి

### కేసుల నమోదు, రికార్డుల నవీకరణ ఎప్పటికప్పుడు చేయాలి

### దేవాలయాలు, ప్రార్థన స్థలాలు, బ్యాంకుల్లో సీసీ కెమెరాలు తప్పనిసరి చేసి, సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేయాలి .

### డయల్ 100 కాల్స్‌కి వెంటనే స్పందించి, సంఘటన స్థలానికి చేరుకుని సమస్య పరిష్కారానికి కృషి చేయాలి

### సిబ్బంది నీతి, నిజాయితీతో బాధ్యతయుతంగా తమ విధులను నిర్వర్తించాలి .

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర బుధవారం మాచారెడ్డి పోలీస్‌స్టేషన్ ను " వార్షిక తనిఖీలలో " భాగంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, సిబ్బంది అందరితో మాట్లాడడం జరిగింది. సిబ్బంది అన్ని విషయాల గురించి తెలియజేశారు. ఎస్పీ ఎస్ఐ, సిఐ, ఏఎస్పి లకు తెలియజేసిన విషయాలు సిబ్బందికి అందరికి తెలిశాయా లేదా అని పరిశీలించినారు. అనతరం పోలీస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పోలీస్టేషన్లో రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేసి పోలీస్టేషన్ రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారెక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను మాచారెడ్డి ఎస్సై అనిల్ ని అడిగి తెలుసుకున్నారు.

బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించే దిశగా త్వరితగతిన సిబ్బందిని కేటాయించి బాధితులకు తగ న్యాయం చేయాలని సూచించారు. సస్పెక్ట్ ప్రతి కదలికపై నిఘా పెట్టాలని, నేరాల అదుపుకు పటిష్టమైన గస్తీ పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా సిబ్బందిని కేటాయించి బాధితులకు తగిన న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. కేసుల నమోదు, రికార్డుల నవీకరణ ఎప్పటికప్పుడు చేసి ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉంచాలని సూచించారు.దేవాలయాలు, ప్రార్థన స్థలాలు, బ్యాంకుల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసి, మరిన్ని సీసీ




కెమెరాలు ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని సూచించారు. డయల్ 100 కాల్స్‌కి వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని, ప్రతి సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.

కామారెడ్డి నుండి సిరిసిల్లకు వెళ్లే స్టేట్ హైవే మచ్చారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నందున రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్‌గా గుర్తించి నివారణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని ఆదేశించారు. దుర్గా నవరాత్రి సందర్భంగా అవాంచనీయ, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, పోలీసు బందోబస్తు మరియు నైట్ పేట్రోలింగ్‌ను మరింత పెంచాలని సూచించారు.విలేజ్ పోలీసింగ్ ఆఫీసర్లు తమ గ్రామాలను తరచూ సందర్శించి ప్రజలతో సత్సంబంధాలు కలిగి నేరాల నివారణకు చురుగ్గా పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విధుల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు.అలాగే సైబర్ నేరాలను అరికట్టే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి, ప్రజలకు సైబర్ సేఫ్టీపై సూచనలు ఇవ్వాలని, ప్రత్యేకంగా యువతలో సైబర్ అవగాహన పెంచాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ టి. శ్రీధర్, మాచరెడ్డి ఎస్‌హెచ్ఓ యస్ అనిల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలందరూ ఆయురారోగ్యాలలు అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు

**నీలగిరి వార్త/మిర్యాలగూడ/సెప్టెంబర్ 24**

మిర్యాలగూడ పట్టణంలోని అశోక్ నగర్ లో శరన్నవరాత్రుల్లో భాగంగా మూడో రోజు బుధవారం దుర్గామాత అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా చిలుకూరు గణేష్ జ్యోతి దంపతులు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా చలువ పందిరిలో కొలువైన అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు 500 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టి, స్థితి, లయకు కారణభూతమైన దుర్గమ్మ.. సమస్త జీవకోటికి ప్రాణాధారమైన ఆహారాన్ని అందించే దేవతగా శ్రీ అన్నపూర్ణదేవి అని అన్నారు. అన్నం.. జీవుల మనుగడకు ఆధారం. అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపమని అందుకే నా వంతుగా అమ్మవారి కృపతో కొందరికి అన్న ప్రసాద వితరణ చేసామన్నారు. అన్నపూర్ణదేవిని పూజిస్తే.. ఆకలిదప్పులు తదితర బాధలు ఉండవని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నూకల సాయి విమల్ రెడ్డి శ్రీధర్ నాగమణి కరుణాకర్ బండి అభిలాష్ ,లక్ష్మణ్ ,మల్లిగంటి కృష్ణ,ఆంజనేయులు,అశోక్ రెడ్డి సతీష్,బాలు తదితరులు పాల్గొన్నారు.



# పూర్తి నిర్లక్ష్యం డెక్కన్ సిమెంట్ యాజమాన్యాన్ని దే

## డెడ్ బాడీ రాత్రికి రాత్రికే మాయం

## పోలీసులు అసలు ఏం జరిగింది అని వివరణ కూడా అడగలేదు అంటున్న ఉత్తరప్రదేశ్ కార్మికులు

## బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు పెరుమళ్ళ సతీష్

**నీలగిరి వార్త పాలకీడు**

పాలకీడు మండలం భవానిపురం డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో మొన్న జరిగిన పోలీసులకు వేరే రాష్ట్ర కూలీలకు జరిగిన ఘర్షణకు పూర్తి నిర్లక్ష్యం డెక్కన్ ఫ్యాక్టరీ యజమానిందే. అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్ అన్నారు ఈరోజు దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ దగ్గరకు వెళ్లి మీడియా ముందు మాట్లాడుతూ యూపీకి చెందిన కూలి ఫ్యాక్టరీ కాలనీ లో ఎలా చనిపోయినాడో కూడా తెలియకుండా రాత్రి రాత్రే యజమాన్యం గుట్టుచప్పుడు కాకుండా ఆ డెడ్ బాడీకి పోస్టుమార్టం కూడా చేయకుండా ఉత్తర ప్రదేశ్ కి పంపించడం జరిగింది. ఈ సంఘటనపై స్థానికులకు చాలా అనుమానాలు తెలియజేస్తున్నారు. అతను చనిపోయిన రోజు రాత్రి పోలీసులకు ఫ్యాక్టరీ యజమాన్యం ఎటువంటి సమాచారం కూడా ఇవ్వలేదు. ఆ మరుసటి రోజు వేరే రాష్ట్ర కూలీలు ధర్నా చేస్తున్నారని ఫ్యాక్టరీ యజమాన్యం స్థానికంగా ఉన్న పోలీసులకు ఫోన్ చేయడంతో అదేదో చిన్న గొడవ అనుకొని పోలీసులు తక్కువ మంది వెళ్లడంతో అక్కడ పోలీసులకు వేరే రాష్ట్ర కూలీలకు మధ్య ఘర్షణ తారాస్థాయికి చేరుకుంది స్థానిక జిల్లా ఎస్పీ కూడా ఫ్యాక్టరీ దగ్గరికి వచ్చి అసలు ఒకరోజు ముందు చనిపోయిన వేరే రాష్ట్ర కూలి గురించి మా పోలీసులకు ముందస్తు సమాచారం ఎందుకు ఇవ్వలేదని గాని ఆ డెడ్ బాడీని పోస్ట్ మర్టర్ చేయకుండా వేరే రాష్ట్రానికి ఎలా పంపించారు అని అడగకుండా ఉన్న తీరును చూస్తే స్థానికుల్లో కొంత అనుమానాలు కలుగుతున్నాయి. కాబట్టి పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వనందుకుగాను పోస్టుమార్టం చేయకుండా శవాన్ని యూపీకి పంపించినందుకు గాను ఫ్యాక్టరీ యజమాన్యంపై ఆ కాంట్రాక్టర్ పై తక్షణమే జిల్లా ఎస్పీ క్రిమినల్ కేసులను నమోదు చేయాలి అదేవిధంగా ఇలా గుట్టుచప్పుడు కాకుండా ఈ లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకొని దక్కన్ ఫ్యాక్టరీ యజమాన్యం అసలు ఇంతకుముందు ఎంతమంది చనిపోయారు రాష్ట్ర ప్రభుత్వం ఏసీబీ విచారణకు ఆదేశించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.

ఇట్టి కార్యక్రమంలో శ్రీను కృష్ణ వినోద్ లచ్చిరాం హనుమ తదితరులు పాల్గొన్నారు.




# ఓం శ్రీ వాసవి లిఖిత జపంలో భాగస్వామ్యం కండి

**నీలగిరి వార్త, సూర్యాపేట**







ఓం శ్రీ వాసవి లిఖిత జపములో భక్తులు భాగస్వామ్యం కావాలని శ్రీ వాసవి మాత సేవా సమితి సూర్యాపేట జిల్లా వ్యవస్థాపకులు ఈగ దయాకర్ గుప్త తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ భగవద్గీత మందిరంలో ఓం శ్రీ వాసవి లిఖిత జపం పుస్తకాలను శ్రీ భగవద్గీత మందిరం నిర్వాహకులు మొరిశెట్టి రామ్మూర్తి తో కలిసి ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వశాంతి, అందరికి ఆరోగ్యం, వ్యాపార అభివృద్ధి కొరకు ఓం శ్రీ వాసవి లిఖిత జపం పుస్తకాలను భక్తులకు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. పెనుగొండ శ్రీ వాసవి శాంతి ధామం దేవస్థానం పీఠాధిపతి శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి బాల స్వామీజీ వారి ఆశీర్వాదం తో ఈ పుస్తకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఇంతకుముందు కూడా సుమారు 3000 ఓం శ్రీ వాసవి లిఖిత జపం పుస్తకాలు,శ్రీ వాసవి మాత జన్మ స్థానం అయిన పెనుగొండ, రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు, కర్ణాటక, తమిళనాడు లోని శ్రీ వాసవి మాత భక్తులకు ఉచితంగా అందచేసినట్లు తెలిపారు. అంతకుముందు విశేషమైన నవరాత్రుల సందర్భంగా శ్రీ వాసవి మాత కు అభిషేకం, పారాయణం నిర్వహించి అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు, ఈ కార్యక్రమం లో శ్రీ వాసవి మాత పారాయణ సేవా సమితి సభ్యులు కమటాల వెంకటేశ్వర్లు ఈగా విజయలక్ష్మి, మిర్యాల కవిత, తేడ్ల పల్లవి, బొల్లం సంతోషి, కంచర్ల లీలమ్మ, కక్కిరేణి పద్మ, ఇమ్మడి పద్మ, కోటగిరి సూర్య కళ, బెలిదే సంధ్య,తల్లాడ రమా కుమారి, సోమేశ్వరి, గుండా సువర్ణ, యామా పద్మజ,మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మిర్యాలగూడ విద్యానగర్లో టి వనం హబ్ ను ప్రారంభించిన శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్

**నీలగిరి వార్త/మిర్యాలగూడ/సెప్టెంబర్ 24**

మిర్యాలగూడ విద్యానగర్ లో టి వనం హబ్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ , మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయ సింహారెడ్డి స్థానిక శాసనసభ్యుల లక్ష్మారెడ్డి తనయుడు ఈశ్వర్ రెడ్డి వారి వెంట కాంగ్రెస్ ముఖ్య నేతలు పాల్గొన్నారు.



# అన్నదానం చేయడం హర్షణీయం

**నీలగిరి వార్త, సూర్యాపేట**

దసరా నవరాత్రుల సందర్భంగా కనకదుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొత్త మార్కెట్ నందు అన్నదానం చేయడం హర్షనీయమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. వ్యవసాయ మార్కెట్ నందు కనకదుర్గ నవరాత్రుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్లో దేవి శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహించడం పట్ల అభినందనలు తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు,మార్కెట్ వ్యాపారులు, సిబ్బంది పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మరియు మార్కెట్ కమిటీ సభ్యులను ఘనంగా శాలువాలతో ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, పందిరి మల్లేష్, రాచకొండ శ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పల సత్యనారాయణ, మాడుగుల నవీన్, విద్యాసాగర్, మిర్యాల కొండలరావు,కంది మల్ల సత్యనారాయణ, చల్లా సత్యనారాయణ, పైడిమర్రి రమేష్, మొరిశెట్టి వెంకటేశ్వర్లు, బజ్జూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# కనతిని గడ్డలను తొలగించిన డాక్టర్ కృష్ణ

## ఐదు కిలోల కణితి గడ్డలను తొలగించి విజయవంతంగా ఆపరేషన్ డాక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేసిన మహిళ

**దేవరకొండ నీలగిరి వార్త**



డిండి మండలంలోని బొల్లనపల్లి గ్రామం పెద్ద తండాకు చెందిన 50 సంవత్సరాల ఇస్లావత్ శాంతి గత కొద్ది రోజులుగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతున్నారు. నిరంతరం నొప్పి పెరగడంతో కుటుంబ సభ్యులు ఆమెను దేవరకొండ పట్టణంలోని సంజీవని హాస్పిటల్కు తీసుకువెళ్లారు.వైద్య పరీక్షలు నిర్వహించిన తర్వాత, శాంతి కడుపులో గర్భాశయంలో అతి ప్రమాదకరమైన గడ్డలు మహిళకు గర్భాశయంలో కనితి గడ్డలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో వెంటనే శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. ప్రసిద్ధ వైద్య నిపుణుడు డా. కృష్ణ ఆధ్వర్యంలో విజయవంతంగా ఆపరేషన్ చేసి, గర్భాశయంలో కణితి గడ్డలను తొలగించారు.ఈ శస్త్రచికిత్సలో అనేస్థీషియా వైద్యులు డా. జవహర్, అలాగే వైద్య సిబ్బంది నాగ, నందు, శివ, మంజుల, శాంతి తదితరులు సమర్థవంతంగా సహకరించారు. వైద్య బృందం సాహసం, నైపుణ్యం, చాకచక్యం కారణంగానే ఆపరేషన్ విజయవంతమై, శాంతి ప్రాణాలు కాపాడగలిగారు.ఈ సందర్భంగా రోగి కుటుంబ సభ్యులు డా. కృష్ణ కి మొత్తం వైద్య బృందానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రోగిని తక్షణమే గుర్తించి, అత్యంత నైపుణ్యంతో శస్త్రచికిత్స పూర్తి చేసి, రోగిని ఆరోగ్యంగా మార్చినందుకు వైద్యుల సేవలు ఎంతో ప్రశంసనీయమని కుటుంబ సభ్యులు అభినందించారు.

# టీచర్ ఎక్సలెన్స్ అవార్డు 2025 కు ఎంపికైన కడారి విజయ

**దేవరకొండ నీలగిరి వార్త**



టీచర్ ఎక్సలెంట్ అవార్డు 2025 కు దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న కడారి విజయ ఎంపికైనట్లు హైదరాబాద్ శారద ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పట్నం కమలా మనోహర్ తెలిపారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో 100% అక్షరాస్యత సాధించడానికి వినూత్న విధానాలు విద్యారంగంలో సాధించిన ప్రేరణాత్మక విజయాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలలో అవార్డుకు ఎన్నికయిందని తెలిపారు. ఈ అవార్డును ఈనెల 25 లక్డీకాపూల్ హైదరాబాద్ బిర్లా ప్లానెట్ భాస్కరాడిటోరియంలో అందించనున్నట్లు తెలిపారు.

# శ్రీ శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్.

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

కొండ మల్లేపల్లి మండల కేంద్రంలో శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయం మండపం కొలువైన శ్రీ దుర్గ దేవీ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ గారు. అనంతరం దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ గారి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ కొండ మల్లేపల్లి మండల అధ్యక్షుడు రామావత్ దస్రూ నాయక్, నాయిని శ్రావణ్ రెడ్డి, రామావత్ రమేష్ నాయక్, జార్జ్, భవోజీ, కొర్ర బీమా నాయక్, కొర్ర కోటేష్ మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 24**

నల్గొండ జిల్లా వేములపల్లి మండలం లక్ష్మీదేవిగూడెం గ్రామంలోని కనకదుర్గ అమ్మవారి మండపాల వద్ద దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. బుధవారం మూడవరోజు అమ్మవారిని వేద పండితులు సూర్య కుమార్ శర్మ అన్నపూర్ణాదేవి రూపంలో అలంకరించారు. ఈ సందర్భంగా మండపాల వద్దకు చేరుకున్న భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# పెసళ్లకు మార్కెట్ లో గరిష్ట ధర

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్లో పెసళ్లకు క్వింటాల్ 9188/- రూపాయలు ధర పలకడం పట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు... బుధవారం నాడు మార్కెట్లో నాణ్యమైన పెసళ్లు తీసుకొని వచ్చిన మద్దిరాలపురం పెన్ పహాడ్ మండలం నుండి వచ్చిన మహిళా రైతు గుండు ఉమ వద్ద సూర్యాపేట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ కు 9188/- ధర పెట్టి కొనుగోలు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వేణా రెడ్డి మాట్లాడుతూ రైతులు మంచి క్వాలిటీ ఉన్నటువంటి ధాన్యం, అపరాలు తీసుకొని వచ్చి మార్కెట్లో ప్రభుత్వం నిర్ణయించిన కనీసం మద్దతు ధర పొందాలని ఈసందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ ముక్కరం, మార్కెట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు



# కొండమల్లేపల్లిలో నూతన ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలునాయక్

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

కొండమల్లేపల్లి పట్టణంలో బుధవారం సాగర్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్ 7 ఫ్యామిలీ రెస్టారెంట్ & బ్యాంకెట్ హాల్ & లాడ్జి ను ఎమ్మెల్యే బాలు నాయక్ గారు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాల నాయక్ మాట్లాడుతూ యువత స్వశక్తి మీద ఆధారపడి నూతన వ్యాపారాలను ప్రారంభించారని తెలియజేశారు. అదేవిధంగా హోటల్ యజమాని తిప్పన జితేందర్ కు కష్టమర్లకు నాణ్యమైన భోజన వసతిని అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి మండల మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ నాయని జమున మాధవరెడ్డి, మాజీ జెడ్పిటీసి సలహాదారు కస్తూరి యుగంధర్ రెడ్డి, కొండమల్లేపల్లి మండల పార్టీ అధ్యక్షులు వేమన రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కసర్ల వెంకటేశ్వర్లు, మేకల శ్రీనివాస్, మాడుగుల యాదగిరి, గంధం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం ధర్నా చేసిన గిరిజన యువకుడు సాయి సిద్దు నాయక్ పై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులు

- నడవ లేని విధంగా కొట్టిన వాడపల్లి పోలీసులు
- సాయి సిద్దును కొత్తపేట తండాలో పరామర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి

నీలగిరి వార్త/ సెప్టెంబర్ 24/ నల్గొండ జిల్లా బ్యూరో

నల్గొండ జిల్లా దామరచర్ల మండలం కొత్తపేట తండాకు చెందిన సాయి సిద్దు నాయక్ అనే గిరిజన యువకుడిని వాడపల్లి ఎస్సై మరియు పోలీసులు స్టేషన్లో దారుణంగా కొట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగించారని విలేకరుల ముందు వాపోయాడు యూరియా కోసం ధర్నా చేస్తున్న క్రమంలో వాడపల్లి ఎస్సై తనపై చేయి చేసుకొని కారణంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లి అతి దారుణంగా కొట్టారని తన భార్య గర్భవతి అయి ఉండి ఎంత ప్రాధేయపడిన వినకుండా విచక్షణారహితంగా కొట్టారని ఆరోపించాడు కోర్టుకు తీసుకెళ్లే ముందు పెయిన్ కిల్లర్ మందులు ఇచ్చి జడ్జి గారి ముందు ప్రవేశపెట్టారని తెలిపారు పోలీసు దెబ్బలతో గాయపడి నడవలేని స్థితిలో ఉన్న సిద్దు నాయక్ ను బిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాజీ ఎమ్మెల్యేలు రవీంద్ర కుమార్ భూపాల్ రెడ్డి భగత్ కుమార్ విజయసింహా రెడ్డి మరియు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ ప్రమర్శించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని ప్రసంగించిన మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆటవిక అరాచక రాజ్యం నడుస్తోందనీ పోలీసులను అడ్డం పెట్టుకొని అరాచక పాలన చేస్తున్న రేవంత్ రెడ్డి .కాంగ్రెస్ నాయకులు చెప్తే అక్రమ కేసులు పెట్టి దాడులు చేస్తున్నారు పోలీసులు.. కొత్తపేట తండా లో యూరియా ధర్నాలో పాల్గొన్నందుకు సాయి సిద్దు అనే గిరిజన యువకుణ్ణి పోలీసులు ఇంతలా కొడతారారా ఇంత దారుణం ఉంటుందా విచక్షణ రహితంగా కొడతారా అని ప్రశ్నించారు అసలు దోషులు కాంగ్రెస్ నాయకులు హామీలు ఇచ్చి ఎగొట్టారు కాంగ్రెస్ నాయకులు వాళ్ళను కొట్టాలి సాయి సిద్దును కొట్టిన పోలీసులులపై చర్యలు తీసుకోవాలి అంతే జిల్లా ఎస్పీ పోలీసులను వెనకేసుకొని వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు



జిల్లాలో ఎస్పీలు కూడా కాంగ్రెస్ నాయకులు లాగా పని చేస్తున్నారు జిల్లాలో అమాయకులను కేస్లల్లో ఇరికించి కొడుతున్నారు రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోంది యూరియా ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది ఈ ప్రభుత్వం పై తిరుగుబాటు మొదలైంది ఇంత పనికిమాలిన ప్రభుత్వం ఎక్కడ లేదు ఈ జిల్లా లో నే యూరియా కోసం లైన్లో నిలబడి తోపులాట జరిగి గాయపడి ఓ గిరిజన మహిళ చనిపోయింది అయిన సిగ్గు లేదు ప్రభుత్వానికి కాంగ్రెస్ నాయకులు యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారు మిర్యాలగూడలో యూరియా లారీలను పక్కదారి పట్టిస్తున్నారు ఎమ్మెల్యేలే యూరియా దందా చేస్తున్నారు ఇప్పుడు సాయి సిద్దు కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్న మన్నారు ఆ కుటుంబనికి దిక్కేవరనీ పని చేసుకోలేనంత దారుణంగా కొట్టారు పోలీసులను సెస్పెండ్ చేయాలనీ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు

కార్యక్రమంలో దుర్గంపూడి నారాయణరెడ్డి చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, బాలాజీ నాయక్ అంగోతు హాతిరాం నాయక్ కుందూరు వీర కోటిరెడ్డి బాబయ్య కుర్ర శ్రీను నాయక్ ధనావత్ ప్రకాష్ నాయక్ శ్రీను నాయక్ లింగా నాయక్ ప్రసాద్ బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# అన్నపూర్ణాదేవిని దర్శించుకుంటే కరువు కాటకాలు ఉండవు

అన్నపూర్ణా దేవిగా దర్శనమిచ్చిన స్వయం వ్యక్తం శ్రీ కనకదుర్గమ్మ తల్లి అమ్మను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్న భక్తజన సందోహం.

నీలగిరి వార్తహుజూర్ నగర్



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని స్వయంవ్యక్త శ్రీ కనకదుర్గ అమ్మవారి కోవెలలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారిని 'అన్నపూర్ణాదేవి'గా సర్వాంగ సుందరంగా అలంకరించారు.

ప్రాతఃకాల సమయంలో వేదమూర్తులు బ్రహ్మశ్రీ పోతావఝ్ఝల ఫల్గుణశర్మ ఏకాదశ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు.ప్రదోషకాల సమయంలో శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చన మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నరగిరినాధుని నరసింహాచార్యులు, వేదమూర్తులు,దేవాలయ నిర్వాహక కమిటీ సభ్యులు మాట్లాడుతూ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో అన్నపూర్ణాదేవి అలంకారం అత్యంత ప్రాశస్త్యమైనదని, అమ్మవారిని దర్శించుకుంటే ఈతి బాధలు లేకుండా పాడిపంటలతో దేశం సుభిక్షంగా ఉంటుందని,ప్రజలకు ఆకలి బాధలు ఉండవని అన్నారు.అనంతరం అర్చకులు అన్నపూర్ణాదేవికి ధూప,దీప,నైవేద్య,మహా నీరాజనం,మంత్రపుష్పం సమర్పించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ అన్నమయ్య భజన భక్త మండలి కళాకారులచే అత్యంత భక్తిశ్రద్ధలతో ఆలపించిన భక్తి గీతాలు భక్తుల మనసును ఆకట్టుకున్నాయి.భక్తులు తన్మయత్వంతో అన్నపూర్ణాదేవి పై మనసు లగ్నంచేసి భక్తి గీతాల ప్రవాహంలో ఓలలాడారు.పలువురు భక్తులు భక్తి గీతాలాపన చేసిన కళాకారులను ప్రశంసించారు.అనంతరం అర్చకులు తీర్థ ప్రసాద వినియోగం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు బాచిమంచి వెంకటేశ్వర్లు, పదో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాచిమంచి చంద్రశేఖర్ శర్మ దంపతులు, పులిచింతల సత్యనారాయణ రెడ్డి,ఆకుల రాము,చప్పిడి బిక్షం,బాచిమంచి అనంతలక్ష్మి, దేవరం సురేష్ రెడ్డి,కొట్టు రాము,కంచర్ల అరవింద్ రెడ్డి,తాటి శేఖర్ రెడ్డి,కంచర్ల శ్రీనివాసరెడ్డి,బాబుల్ రెడ్డి, రమణ,కోట సూర్యప్రకాష్,గుండా రమేష్, పొనుగుపాటి అశోక్,పుష్ప,కొట్టు ధనమ్మ, చింతలపూడి రాజేష్ దివ్య దంపతులు, కొట్టు సుశీల,జ్యోతి,దేవరం శ్రీకాంత్ సుధ దంపతులు,కంచర్ల సరిత,దేవరం తేజ, పులిచింతల లక్ష్మీనరసింహారెడ్డి,తాటి ప్రమీల,తాటి నరేందర్ రెడ్డి దంపతులు, కొప్పుల సుధీర్ రెడ్డి,పులిచింతల వీణ, అమ్మవారి దీక్ష మహిళామణులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా... సమాజసేవ మాత్రమే

- తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలను ఏకతాటిపై తేవడమే లక్ష్యం
- ఇ ఎల్ వి ఫౌండేషన్ ఛైర్మన్ ఇరుగుదిండ్ల భాస్కర్

గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, సెప్టెంబర్ 24:

రాజకీయాలకు అతీతంగా సమాజసేవ చేయడమే లక్ష్యమని ఇ ఎల్ వి ఫౌండేషన్ ఛైర్మన్ ఇరుగు దిండ్ల భాస్కర్ అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని గట్టుప్పల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో దసరా ఉత్సవాల పోస్టర్ను ఆవిష్కరించి మాట్లాడారు.తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలు కనుమరుగవుతున్న ఈ తరునంలో ప్రజలకు జరిగే దసరా ఉత్సవాల సందర్భంగా జిల్లా నలుమూలల నుండి సాంస్కృతిక సంప్రదాయ కళాకారులనుతో సభను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రాంత సంప్రదాయాలను ప్రజలకు తెలిసే విధంగా అవగాహన కల్పించడం కొరకే ఈ వింతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు.రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు వచ్చానని ఈ వినుతమైన కార్యక్రమానికి రాజకీయ రంగు ఉపయోగాన్ని సభాముఖంగా తెలియజేశారు.ఈనెల అక్టోబర్ 3న, 10వేల మందితో నిర్వహించే దసరా ఉత్సవాలను జిల్లా నలు మూల నుండి తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మరియు వివిధ పార్టీలకు చెందిన నేతలు పాల్గొననున్నట్లు తెలిపారు.



# రుద్రంగి దేగావత్ మంగలి తండా బడి తండా సెంటర్ లో పోషణ మాస కార్యక్రమలు

ఐసిడిఎస్ సీడీపీఓ ఆదేశాల మేరకు సూపర్వైజర్ మమత ఆధ్వర్యంలో

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి సెక్టార్ పరిధి లో పోషణ మాసంలో భాగంగా రుద్రంగి మండల కేంద్రంలోని రుద్రంగి 1 దేగావత్ తండా మంగలి తండా మరియు బడి తండా అంగన్వాడి కేంద్రాలలో సామ్ మామ్ పిల్లలకి బరువు తక్కువ పిల్లలకి మెడికల్ అసెస్మెంట్ చేయించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత మాట్లాడుతూ మంచి పౌష్టికాహారం తీసుకున్న ట్లయితే బరువు తక్కువ పిల్లలు పుట్టడం నివారించ వచ్చునని పేర్కొన్నారు బరువు తక్కువగా ఉన్న పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా సూపర్వైజర్ ఫీడింగ్ ఇవ్వడం జరుగుతుంది ఇందులో భాగంగా బాలామృతం ప్లేస్ ఇవ్వడం జరుగుతుంది అదేవిధంగా శిశువు పుట్టిన గంటలోపు ముర్రుపాలు ఇచ్చినట్లయితే బిడ్డ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుంది తర్వాత ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు కొనసాగించాలని తరువాత ఏడవ నెల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు బాలామృతము మరియు 16 కోడిగుడ్లు ఇవ్వడం జరుగుతుంది దీనితో పాటు తల్లిపాలు కంపల్సరిగా కొనసాగించాలని 3 నుంచి 5 సంవత్సరాల పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో సంపూర్ణ పోషకాహారులతో ఈ విధంగా చూసుకున్న ట్లయితే పిల్లలు లోప పోషణ లేకుండా నివారించవచ్చునని తల్లులకు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో ఏఎల్.హెచ్పి అర్చన మాట్లాడుతూ పిల్లలకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించినట్లయితే వ్యాధులు రాకుండా రోగనిరోధక శక్తి పెంచే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మంజుల జ్యోతి శారద అనసూయ కవిత సరిత నీలా అరుణ మరియు గంగామణి మరియు తల్లులు పాల్గొనడం జరిగింది.

# నవంబర్ 2న మాలల రణభేరి సభను విజయవంతం చేయాలి

- మాలమహానాడు జాతీయ చైర్మన్ చెన్నయ్య

నీలగిరి వార్త, సూర్యాపేట:-

సుప్రీంకోర్టు సూచనలకు విరుద్ధంగా 2011 జనాభా లెక్కలతో సరైన ఎంపరికల్ డేటా లేకుండా కులాల వారీగా చేసిన ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక రిధికా గ్రాండ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనాభా లెక్కలు చేయకుండానే మాలలకు 5శాతం, మాదిగలకు 9శాతం రిజర్వేషన్ ఇచ్చి రోస్టర్ పాయింట్లు పెట్టడంతో మాలలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. రోస్టర్ పాయింట్లను సవరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా ఎలాంటి ప్రయోజనం లేదని ఇటీవల ఆర్టీసీ ఉద్యోగాల్లో మాలలకు 28 పోస్టులుంటే మాదిగలకు 100 పోస్టులున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోస్టర్ పాయింట్ల కేటాయింపును పునర్ సమీక్ష చేయాలని,మాల కార్పోరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్లు కేటాయించాలని, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులపై శ్వేతపత్రం విడుదల చేసి నిధులను ఖర్చు చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లతో నవంబర్ 2వ హైద్రాబాద్ లో నిర్వహించే మాలల రణభేరి మహాసభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతొం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభకు మాల ప్రజా ప్రతినిధులంతా హాజరు కావాలని లేని పక్షంలో వారి ఇళ్ళు ముట్టడిస్తామన్నారు. అనంతరం నవంబర్ 2న మాలల రణభేరి కరపత్రాలను ఆవిష్కరించి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియామకం అయిన పంగరెక్క సంజయ్ కి , సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా బొల్లెద్దు వినయ్ కు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు, మాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షలు పర్వి కోటేశ్వర రావు, నల్లగొండ జిల్లా అధ్యక్షులు లక్మాల మధుబాబు, ప్రకాష్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి, రాష్ట్ర కార్యదర్శి పాలపాటి సుమలత, యాదాద్రి జిల్లా మహిళా అధ్యక్షురాలు లలిత, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్క సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# ఓట్ల తొలగింపునకు నిరసనగా మార్కాపురంలో కాంగ్రెస్ సంతకాల సేకరణ ఉద్యమం

మార్కాపురం, సెప్టెంబర్ 24, నీలగిరివార్త : ప్రతినిధి

దేశవ్యాప్తంగా ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓట్ల తొలగింపు చర్యలకు నిరసనగా, కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా మార్కాపురం పట్టణంలో బుధవారం పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించారు.ఏపీసీసీఅధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఆదేశానుసారం, డిసిసీ అధ్యక్షులు షేక్ సైదా సూచన మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్ నేతృత్వంలో ఈ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించబడింది. పట్టణంలోని ప్రధాన వీధులలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ సంతకాలను చేసి ఉద్యమానికి మద్దతు తెలిపారు.పట్టణంలోని 35 వార్డుల నుంచి కనీసం 10,000 సంతకాలను సేకరించాలని పట్టణ కమిటీ లక్ష్యంగా పెట్టుకుంది.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, మైనార్టీ విభాగ ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ వలి, పట్టణ కాంగ్రెస్ నాయకులు షేక్ షఫీ తదితరులు పాల్గొన్నారు.



# వివేకానంద ఒకేషనల్ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

దేవరకొండ నీలగిరి వార్త

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ వ్యాప్తంగా తొమ్మిది రోజులు బతుకమ్మ పండుగను మహిళలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారని వివేకానంద ఒకేషనల్ జూనియర్ కళాశాల అకాడమీ అడ్వైజర్ మల్లికార్జున్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని వివేకానంద ఒకేషనల్ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థినిలు అందమైన బతుకమ్మలను పేర్చి బతకమ్మ ను ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేస్తూ ఆనందాల మధ్యన బతకమ్మను జరుపుకున్నామని తెలిపారు. ప్రిన్సిపల్ ఆడరపు గణేష్ మాట్లాడుతూ రేపటినుండి దసరా సెలవులు ప్రకటించడంతో విద్యార్థులకు కళాశాలలో బతుకమ్మను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఇటీవల మరణించిన వ్యాపారి జారతి అశోక్ కుటుంబానికి ఆర్థిక సాయం

వ్యాపారస్తుల పరపతి సంఘం ఆధ్వర్యంలో వ్యాపారి తల్లి కూతురికి లక్ష రూపాయలు అందజేత

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బుధవారం వరంగల్ జిల్లా కూరగాయల మార్కెట్ వ్యాపారస్తుల పరపతి సంఘం అధ్యక్షులు బేతి అశోక్ బాబు ఆధ్వర్యంలో కార్యవర్గం కలసి ఇటీవల మరణించిన పరపతి సంఘంసభ్యుడు కూరగాయల వ్యాపారస్తుడు జారతి అశోక్ వారి కుటుంబ సభ్యుల మధ్య శ్రద్ధాంజలి ఘటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వరంగల్ కూరగాయల మార్కెట్ వ్యాపారస్తుల పరపతి సంఘం తరపున వారి కుటుంబానికి 1,00000-00 ? ఒక లక్ష రూపాయలు ఆర్థిక సాయం అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారి చేతుల మీదుగా అశోక్ తల్లి సమక్షంలో కూతురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాసర్ల రాజు, మల్లూరు బాబురావు, బేతి రాజు, గుర్రాల మోహన్, పొక్కుల రజనీకాంత్, వీరన్న, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.



# వనిత టీ స్టాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలో ఏర్పాటు చేసిన వనిత టీ స్టాల్ ప్రారంభోత్సవానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వనిత టీ స్టాల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఆర్థిక సావలంబన కల్పించాలనే లక్ష్యంతో అనేక మహిళా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ మహిళల పేరు మీదనే అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని 7మండలాల మహిళా సంఘాలకు 7బస్సులు మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే నియోజకవర్గానికి ఒక పెట్రోల్ బంక్ మంజూరు అయిందని త్వరలోనే మండలానికి ఒక పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నిస్తానని తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో వనిత టీ స్టాల్ ను ప్రారంభించాలని సూచించారు. మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మహిళలు నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డీవో, తహసీల్దార్, డిఆర్డిఏ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఏటీసీ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ ములుగు రోడ్డు లోని ఐటిఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ( ఏ టి సి ) భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి సదుపాయాలను సిద్ధం చేసి ఉంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.బుధవారం ములుగు రోడ్డు లోని ఐటిఐ ప్రాంగణంలో పురోగతిలో ఉన్న ఏటీసీ భవనం నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా ఏటీసీకి వెళ్లేందుకు ఉన్న అంతర్గత రహదారిని పరిశీలించారు. భవన నిర్మాణ పనుల పురోగతి, అప్రోచ్ రోడ్డు నిర్మాణం గురించి అధికారులను, నిర్మాణ పనులు చేస్తున్న గుత్తేదారుతో కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఏటీసీ కి సంబంధించిన అన్ని పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. అప్రోచ్ రోడ్డును వారం రోజుల్లో పూర్తిచేయాలని గుత్తేదారును ఆదేశించారు. ఏటీసీ ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. ఈ సందర్భంగా వరంగల్ బాలుర ఐటిఐ ప్రిన్సిపల్ ఎం.చందర్, హనుమకొండ ఐటిఐ ప్రిన్సిపల్ జి. సక్రు, తదితరులు పాల్గొన్నారు.



# పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టించాలి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

7 సెప్టెంబర్ నుండి 16 అక్టోబర్ 2025 వరకు జరుగుతున్న పోషణ మాసం కార్యక్రమం సందర్భంగా ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ శ్రీమతి బత్తిని రమాదేవి 41 డివిజన్ లోని నాగేంద్ర కాలనీ అంగన్వాడీ కేంద్ర%శీ% లో పోషణ మాసం కార్యక్రమాలు నిర్వహించటం జరిగింది.ఈ సందర్భంగా సూపర్వైజర్ బత్తిని రమాదేవి మాట్లాడుతూ పిల్లలు పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని ఈ పాలు బిడ్డకు మొదటి టీ కాగా పనిచేయటంతో పాటు వ్యాధి రోగనిరోధక శక్తిని పెంచుతుంది పుట్టిన బిడ్డ కు 6 నెలల వరకు కేవలం తల్లిపాలు పట్టించాలి ఏడవ నెల నుండి అనుబంధం ఆహారం కొనసాగిస్తూ రెండు సంవత్సరాల వరకైనా తల్లిపాలు తప్పకుండా ఇవ్వాలి గర్భిణీ అని తెలిసినప్పటినుండి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు (వెయ్యి రోజులు) ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకుంటూ గర్భిణీలు బాలింతలు పిల్లలు రోజు విటమిన్లు ఫైబర్ క్యాల్షియం కలిగిన సమతుల ఆహారం తీసుకోవాలని తెలిపారు పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించటం జరిగింది అనంతరం బతుకమ్మ ఆడారు.
ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శాంత కుమారి ఏఎన్ఎం జయమని ఆశ అరుణ ఏ ఎల్ ఎం సికమిటీ సభ్యులు ప్రియాంక అనూష ప్రశాంతి జన్సిక శ్రీదేవి రాణి రమ ఆయా తల్లులు పిల్లలు పాల్గొన్నారు.



# కోకో పిట్ యూనిట్ ను సమర్ధవంతం గా నిర్వహించాలి

బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

బాలసముద్రం లోని కంపోస్ట్ యూనిట్ కేంద్రం లో

క్షేత్ర స్థాయి లో పరిశీలన

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కోకో పిట్ యూనిట్ ను సమర్థవంతంగా నిర్వహించెలా చూడాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.బుధవారం బల్దియా పరిధి 30.వ డివిజన్ బాల సముద్రం కంపోస్ట్ యూనిట్ కేంద్రం స్విమ్మింగ్ పూల్ ప్రాంతాల్లో కమిషనర్ క్షేత్ర స్థాయిలో పర్యటించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పూల వ్యర్థాలతో కంపోస్టు తయారీ వర్మీ కంపోస్ట్ యూనిట్ పరిశీలనతో పాటు డి ఆర్ సి సెంటర్ ను సందర్శించారు. వర్మీ కంపోస్ట్ కేంద్రంలో కొనసాగుతున్న కొకో పిట్ యూనిట్ ను సమర్థవంతంగా నిర్వహించడం లేదని సిబ్బందిని మార్చాలని 30 వ డివిజన్ బాలసముద్రం ప్రాంతం లో కలియ తిరిగి అక్కడే ఉన్న స్విమ్మింగ్ పూల్ ప్రాంతం లో పరిశీలించిన కమిషనర్ స్థానికంగా ఉన్న జవాన్ సానిటరీ ఇన్స్పెక్టర్ ల పనితీరు బాగాలేదని స్వీపింగ్ సరిగా చేయలేదని చెత్త సేకరణ సమయం లో చెత్త ను తొలగించలేదని వెంటనే జవాన్ పై చర్యలు తీసుకొని మార్చాలని సిఎం హెచ్ వో ను కమిషనర్ ఆదేశించారు.
ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలుకు అన్నీ ఏర్పాట్లు సిద్ధం చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ జిల్లా లో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు అన్నీ ఏర్పాట్లు సిద్ధం చేయాలని పౌర సరఫరాలు, డీఆర్డీఏ, వ్యవసాయ, తదితర శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.
బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో వానాకాలం ( ఖరీఫ్ సీజన్)2025-26 లో ధాన్యం కొనుగోలు, ఏర్పాట్లను సిద్ధం చేయడంపై వివిధ శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు, ప్యాడీ కాంట్రాక్టర్స్ తో సన్నాహక సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పచ్చిగా ఉన్న వరి పొలం హార్వెస్టరులు కోయకుండా అగ్రికల్చర్ అధికారులు చూసుకోవాలని అన్నారు. పొలం బాగా ఉన్నప్పుడు వరి కోత ప్రారంభించేవిధంగా వ్యవసాయ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. షెడ్యూల్ ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్నీ ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. టార్పాలిన్లు, వెయింగ్ మిషన్లు, మాయిశ్చర్ మిషన్లు, టెంట్, వాటర్, తదితర ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. అక్టోబర్ మొదటి వారంలో ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. అక్టోబర్ 5నాటికల్లా అన్నీ ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరిపోయే అన్ని గన్ని సంచులు అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యం తరలింపు విషయంలో రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. ధాన్యాన్ని భద్రపరిచేందుకు గోదాంలు కూడా అందుబాటులో ఉండాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. తూకాలకు సంబంధించి సామగ్రిని తూనికలు, కొలతల శాఖ అధికారులు తనిఖీ లు నిర్వహించి ధ్రువీకరణ పత్రం అందజేయాలన్నారు. సంబంధిత శాఖలు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీ గా సాగేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా సివిల్ సప్లై అధికారి మహేందర్, డీఆర్డీవో మేన శ్రీను, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, ఎంవీఐ వేణుగోపాల్, ఎఫ్. సీ. ఐ. మేనేజర్ రాజేంద్ర ప్రసాద్, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, మార్కెటింగ్ అధికారి సురేఖ, తూనికలు, కొలతలు, వ్యవసాయ అధికారులు,ఏపీఎంలు, రైస్ మిల్లర్లు, ప్యాడీ కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.




# ఉజ్జయినిలో ఘనంగా ఉదయం మిత్రమండలి ప్రత్యేక సమావేశం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఉదయం తెలుగు దినపత్రిక మిత్రమండలి వెల్ఫేర్ అసోసియేషన్ 5వ ప్రత్యేక సమావేశం మధ్యప్రదేశ్ లోని ప్రముఖ శైవక్షేత్రం ఉజ్జయినిలో ఘనంగా జరిగింది.ఈ కార్యవర్గ సమావేశానికి ఉదయం మిత్రమండలి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి కృష్ణారెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ త్వరలో ఉదయం మిత్ర మండలి సభ్యులందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఉదయం దినపత్రికలో పనిచేసినప్పుడు ఎదురైన సంఘటనలతో ఒక సావనీర్ తీయడానికి తీర్మానం చేశారు.ఈ సందర్భంగా వివిధ వృత్తులలో పనిచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంస్థల ద్వారా రాష్ట్రస్థాయిలో అవార్డులు పొందిన ఉదయం పూర్వ పాత్రికేయులు కన్నా పరశు రాములు, వెంకటేశ్వర రావు, ఉజ్జయిని, ఓంకారేశ్వర జ్యోతిర్లింగాల సందర్శన తో పాటు, 5వ ప్రత్యేక సమావేశానికి సకల ఏర్పాట్లు చేసిన ఉదయం దిన పత్రిక పూర్వ సిబ్బంది సర్దార్ ఓంకార్ సింగ్, సంసార్ సింగ్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ ప్రత్యేక సమావేశంలో ఉదయం మిత్రమండలి వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి అచ్యుత రఘునాథ్, సహాయ కార్యదర్శి ముల్లంగి మోహన్ రెడ్డి, ఈ.సి మెంబర్ అవారి వెంకటేశ్వర శర్మ, సభ్యులు రామ్మూర్తి,రవీందర్ రావు,శ్రీధర్,సదానందం, లక్ష్మణ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే దంపతుల

విగ్రహ ఏర్పాటుకు మున్సిపల్ కమిషనర్ వినతిపత్రం

జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాన్ని నెహ్రూ పార్కు దగ్గర సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా ఉన్న జ్యోతిరావు పూలే జంక్షన్ వద్ద ఉన్న డివైడర్ వద్ద ఏర్పాటు చేసుకోవడానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ఓబిసి చైర్మన్ ఓర్సు తిరుపతి ల ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి నర్సంపేట మున్సిపల్ కమిషనర్ కు మరోసారి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని నెహ్రూ పార్కు దగ్గర సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా జ్యోతిరావు పూలే జంక్షన్ వద్ద గత కొన్ని సంవత్సరాలుగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే దంపతుల జయంతి, వర్ధంతులతో పాటు పలు సామాజిక ప్రాధాన్యత కలిగిన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆ ప్రాంగణాన్ని జ్యోతిరావు పూలే జంక్షన్ గా నామకరణం చేయడం జరిగిందని అన్నారు. పూలే దంపతుల విగ్రహా ఏర్పాటు కోసం గతంలో అనగా 26 అక్టోబర్ 20 అక్టోబర్ 2024 న నర్సంపేట మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. కావున భవిష్యత్తు తరాలు స్ఫూర్తిని ఇచ్చే మహనీయులైన జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహ స్థాపన ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ఓబిసి చైర్మన్ కోర్సు తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి కురిమిల్ల రమేష్, వరంగల్ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు కడారి సురేష్ యాదవ్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ యూత్ అధ్యక్షుడు గోపగాని నాగరాజు గౌడ్, మంగిశెట్టి సారంగం, శీరంశెట్టి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.




# బొమ్మల గుడి ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అటవి, పర్యావరణ, దేవధాయ మంత్రివర్యులు కొండా సురేఖమురళి ధర్ ఆశీస్సులతో, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ సహకారంతో శ్రీ కాశి విశ్వేశ్వరా స్వామి దేవాలయం(బొమ్మల గుడి ) కరీమాబాధ్ ప్రాంతంలో గల ఈ ఆలయం ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం బుధవారం నిర్వహించారు.నూతన చైర్మన్ ధర్మకర్తలు షేర్ల శ్రీధర్ చైర్మన్ గా,ఆకుల నరేష్ పటేల్, కొండపలకళ నాగరాజు, గుడికందుల కవితరాణి, గాలి త్రివేణి ధర్మకర్తలుగా, ప్రధాన అర్చకులుగా శంకర ఆచార్యులు, ఈవో సుదర్శన్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేపియ్యడం జరిగింది.. అనంతరం నూతనంగా ఎన్నుకోపడిన కమిటీ కి సన్మానం కార్యక్రమం షేర్ల కిషోర్ 39 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లం పద్మరవి, నాగపూరి సంజయ్ బాబు,మెడిది రజిత మధు, బాసాని శ్రీనివాస్, ఆలయ అభివృద్ధి కమిటీ వలిశెట్టి అనిల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడికందుల క్రాంతికుమార్, 39వ డివిజన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు శ్రీరాముల రజిత, మహిళా నాయకులు కన్నీబోయిన సునీత, వంటల మల్లమ్మ, వంగర కోటి, షేర్ల భరత్, తదితరులు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియ చేశారు.

# మహిళ ఆర్థిక అభివృద్ధికి ఏర్పాటు చేసినది పరకాల ఇందిరా మహిళా డైరీ.

# పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 15 వ డివిజన్ పరిధి మొగిలిచెర్ల లోని మహాలక్ష్మి గార్డెన్ లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) కు చెందిన ఝాన్సీ రాణి పట్టణ పరస్పర సహాయక సహకార సమాఖ్య లిమిటెడ్ వారు ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ,నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు. అంతకుముందు బతుకమ్మ, కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి లక్ష్యం అన్నారు.15,16,17 మూడు డివిజన్ ల పరిధి లో స్వయం ఉపాధికి అవకాశాలు ఇవ్వాలని సంకల్పించడం సంతోషదాయకం అని అన్నారు.మహిళా సంఘాల ఏర్పాటు అనే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వం కాలంలోనే ఏర్పడినదని, అప్పటి నుండి మహిళా సంఘాలు ఆర్థిక రంగంలోనే కాకుండా సామాజిక రంగంలోనూ విప్లవాత్మక మార్పులు తెచ్చాయి అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి దామెరలో పరకాల ఇందిరా మహిళా డైరీ నీ ఏర్పాటు చేస్తున్నామన్నారు ప్రభుత్వ సహకారంతో అధికారుల కృషితో, రాజకీయాలకు అతీతంగా పరకాల డైరీనీ అభివృద్ధి చేసుకుందాం అని,ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.సమాజంలో వ్యాపిస్తున్న అనేక రకాల సామాజిక రుగ్మతలను రూపుమాపడంలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు.దేశ స్థితిగతులను మార్చే శక్తి మహిళా సంఘాలదేనని చెప్పడం అతిశయోక్తి కాదు అని, ప్రజా ప్రభుత్వ లక్ష్యం కోట్లాది మహిళలను ఆర్థికంగా బలపరిచి, వారిని కోటీశ్వరులుగా తీర్చిదిద్దడం అన్నారు.సమాజం లో సామాజిక రుగ్మత లను రూపుమాపడానికి మహిళా సంఘాలు ఎంతగానో దోహదం చేస్తాయి అన్నారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య టి ఎం సి రమేష్ సి ఓ రజిత,సమాఖ్య అధ్యక్షురాలు మమత తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వ కార్యాచరణ

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి**

**గిడ్డంగుల సంస్థ సామర్థ్యం మరో 5 లక్షల మెట్రిక్ టన్నుల పెంపుకు చర్యలు**

**సంవత్సర కాలంలో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం పూర్తి చేస్తాం**

**యం. వెంకటాయపాలెంలో శీతల గోదాముల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్-24:





రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణ అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం యం. వెంకటాయపాలెం గ్రామంలో 15 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 9 వేల 700 మెట్రిక్ టన్నుల శీతల గోదాముల నిర్మాణానికి జిల్లా కలెక్టర్, సిపి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 10 సంవత్సరాల కాలంలో గత పాలకులు గిడ్డంగుల సామర్థ్యం 3 లక్షల మెట్రిక్ టన్నుల పెంచితే, మన ప్రజా ప్రభుత్వం 5 లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణ పనులు చేపట్టిందని, రాబోయే 3 సంవత్సరాలలో వీటిని పూర్తి చేస్తామని అన్నారు. గిడ్డంగుల సంస్థ ద్వారా గతంలో ఎన్నడు లేని విధంగా మొట్టమొదటిసారిగా జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్ గా కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, 9700 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో కోల్డ్ స్టోరేజ్ ను 15 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని, సంవత్సర కాలంలో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం పూర్తి చేసి, వాణిజ్య పంటలు పండించే రైతన్నలకు ప్రైవేటు కంటే అతి చౌకగా కోల్డ్ స్టోరేజ్ అందుబాటు లోకి తీసుకుని వస్తామని అన్నారు. రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయలు రైతుల రుణమాఫీ పూర్తి చేసామని, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతులను రాజు చేయడమే లక్ష్యంగా నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేస్తున్నా మని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల యూరియా సమస్య ఏర్పడితే ఢిల్లీలో రైతుల పక్షాన పోరాటం చేసి రైతులకు యూరియా సరఫరా చేసామని, రాబోయే వారం రోజులలో యూరియా సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, 11 లక్షల నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశామని తెలిపారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తే మన ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన అర్హులకు కూడా తదుపరి విడతల్లో తప్పని సరిగా ఇండ్లు మంజూరు చేస్తామని, మరో 3 సార్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నామని అన్నారు. అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, సంస్థ ఎండి కొర్ర లక్ష్మీ, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, పీఆర్ ఇఇ మహేష్ బాబు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, వివిధ శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# యువతలోసమాజ సేవ, జాతీయతే లక్ష్యముగా

## ఎన్ఎస్ఎస్ - కోడిమాల శ్రీనివాసరావు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జాతీయ సేవా పథకం ఆవిర్భావం సందర్భంగా ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్థాపించి 56 ఏళ్ల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది. గాంధీజీ ఆశలమేరకు సామాజిక నిర్మాణంలో యువత ప్రధాన పాత్రధారులు కావాలని ముఖ్యంగా గ్రామీణ అభివృద్ధి ద్వారా జాతి పునర్నిర్మాణంలో యువత ముఖ్యపాత్ర పోషించాలని గాంధీజీ విశ్వాసము ,దీనికోసం జాతీయస్థాయిలో విద్యార్థులకు ఒక స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేయాలని భారత ప్రభుత్వం ఎన్నో కమిటీలు సుమారు 20 సంవత్సరాలు(1948-1969) శ్రమించిన తర్వాత అప్పటి కేంద్ర విద్యా శాఖ మంత్రి వి కే ఆర్ వి రావు విద్యాశాఖ మంత్రి చే గాంధీజీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 24న 1969 లో 37 విశ్వవిద్యాలయంలో 40 వేల మంది వాలంటీర్లతో జాతీయ సేవా పథకం (నాకోసం కాదు మీకోసం) అనే ఉద్దేశంతో ప్రారంభించబడ్డ (ఎన్ఎస్ఎస్ ప్రస్తుతం 42 లక్షల మంది వాలంటీర్లతో విరాలజిల్లుతుంది) జాతిని జాగృతి పరచి తద్వారా దేశాన్ని ఉజ్వల భవిష్యత్తులోకి నడిపించడంలోనూ ,సామాజిక సేవలలో విద్యార్థులను భాగస్వామ్యులను చేసి వారి వ్యక్తిత్వం వికాసానికి కృషి చేయడం విద్యార్థి (యువత) నిరాశ నీ స్పృహ లతో, అనవసరం ఆవేశాలతో హింస మార్గం వైపు మరలకుండా అడ్డుకట్ట వేసే ప్రయత్నమే ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చదువుకుంటూ సమాజ సేవ ద్వారా తమ వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి పరచడమే దీని యొక్క ముఖ్య లక్ష్యం .విద్యార్థులలో జాతీయ భావాలను, సమాజ సేవ శ్రమించే తత్వం , నాయకత్వ లక్షణాలను సమాజ రుగ్మతలపై స్పందించే గుణము, శ్రమ విలువ తెలుసుకోవడం ,నలుగురితో కలిసి పనిచేయడం ,దేశభక్తి అన్నిటికంటే ముఖ్యంగా చదువుకుంటూ సంఘ సేవ చేసే అపురూపమైన అవకాశాన్ని ఈ ఎన్ ఎస్ ఎస్ కలిగిస్తుంది. ప్రస్తుతం వాలంటీర్లు ప్రజలకు వివిధ రుగ్మతలైన మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా,మూఢనమ్మకాలు రక్తదానం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్లను పెంచడం, హెచ్ఐవి ఎయిడ్స్ ,సే నో టు ప్లాస్టిక్, ఓటర్ చైతన్య కార్యక్రమం, స్వచ్ఛభారత్ తదితర ప్రోగ్రాంల ద్వారా చైతన్యం కలిగి ప్రజలను చైతన్య పరుస్తూ ఒక మంచి పౌరునిగా సమాజ శ్రేయస్సుకు దేశం కోసం యూనిఫామ్ లేని సైనికులుగ పాటుపడే తత్వాన్ని అలవర్చుంది. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు దేవి శ్రీ ప్రసాద సాత్విక్,రాజ్ కుమార్ ,చిరంజీవి ,సాయి హర్షిత్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ ఆధునికీకరణలో డ్రోన్ పాత్ర కీలకం

## మన అగ్రిటెక్ లో డ్రోన్ మేళా ప్రారంభించిన ఎనమాముల గ్రేడ్ సెక్రటరీ జిరెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



ఆధునిక వ్యవసాయం చేయాలనే తపన,ఉత్సాహం చాలా మంది రైతులు మొగ్గు చూపుతుంటారు కూలీల కొరత ఇతర సమస్యల దృశ్యా రైతులు ఆధునిక వ్యవసాయం వైపు మల్లుతున్నారు అందులో భాగంగా మన అగ్రిటెక్ వరంగల్ వారు రైతాంగానికి సువర్ణావకాశం కల్పించే దిశగా నేడు డ్రోన్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసియాలోనే అతిపెద్ద రెండవ గ్రేన్ మార్కెట్ కేంద్రంగా నెలకొల్పిన మన అగ్రిటెక్ సంస్థ లో నేడు వివిధ రకాల కంపెనీల డ్రోన్ స్ప్రేయర్స్ ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఎనమాముల మార్కెట్ గ్రేడ్ సెక్రటరి చేతుల మీదుగా డ్రోన్స్ ఎగరేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

డ్రోన్ స్ప్రేయర్స్ లో రకాలు వాటి పనితీరు ఇతర సాంకేతిక సమాచారంతో పాటు అన్ని డ్రోన్స్ యొక్క సమాచారం డ్రోన్ మేళా ద్వారా రైతులకు,ఆధునిక వ్యవసాయ ప్రేమికులకు తెలిపడం జరిగింది డ్రోన్ ఎగరేసే సమయంలో తలెత్తే సాంకేతిక సమస్యలు ఇతర అంశాల పట్ల పూర్తి అవగాహన కల్పిస్తు ఆధునిక వ్యవసాయంలో మరో ముందడుగు వేయడానికి మన అగ్రిటెక్ దోహద పడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మన అగ్రిటెక్ అధినేత మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నూతన ఒరవడి సృష్టించి ఆధునిక వ్యవసాయంలో ఎన్నో మార్పులు జరుగుతున్న తరుణంలో పిచికారి వ్యవస్థలో జరుగుతున్న మార్పుల దృశ్యా మన అగ్రిటెక్ ద్వారా రైతులకు నూతన అవకాశం కల్పిస్తున్నది అందులో భాగంగా ఇప్పటికే పలుమార్లు డ్రోన్ మేళా ఏర్పాటు చేసి పలువురు ఆశావహులకు డ్రోన్ అందించడం జరిగింది.

వ్యవసాయ రంగంలో డ్రోన్స్ యొక్క ప్రాముఖ్యత వాటి పనితీరు పూర్తిగా తెలిసే విదంగా నేడు మన అగ్రిటెక్ లో భారీ ఎత్తున డ్రోన్ మేళా నిర్వహించడం జరిగింది. పలువురు ఆశావహులు, రైతులు,రైతు ప్రేమికులు హాజరయ్యి డ్రోన్ గురించి తెలుకోవడం జరిగింది.

ఈ డ్రోన్స్ ను మన అగ్రిటెక్ లో లోన్ మరియు సబ్సిలో సైతం అందించే దిశగా సాగుతున్నాం రైతులకు గత 8ఏండ్లు గా ఆధునిక పరికరాలను అన్ని రకాల సేవలను అందిస్తున్నాం నేడు డ్రోన్ స్ప్రేయర్స్ తో మరో ముందడుగు వేసి డ్రోన్స్ తక్కువ ధరలో అందించడం జరుగుతుంది ఆసక్తి గలవారు మన అగ్రిటెక్ ను సంప్రదించగలరని వారు తెలిపారు.

# వరంగల్ సూపర్ మార్కెట్ లలో సామాన్య ప్రజల సంబరాలు

## మోదీ జీఎస్టీ స్లాబ్ లను తగ్గిస్తూ చారిత్రక నిర్ణయం

## బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ వన్నాల వెంకటరమణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించేందుకు, భారత ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీ స్లాబ్ లను తగ్గిస్తూ చారిత్రక నిర్ణయం తీసుకున్నారు, కొత్త జీఎస్టీ స్లాబ్లు ఈ రోజు నుండి అమలులోకి వచ్చిన సందర్భంగా నేడు వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎల్బీనగర్ ప్రాంతం లోని ఢీ-మార్ట్ బజాజ్ ఎలక్ట్రానిక్స్ ను సందర్శించి వినియోగదారుల యొక్క అభిప్రాయాన్ని తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు , జిఎస్టి అభియాన్ జిల్లా కన్వీనర్ రత్నం సతీష్ షా గారు , కో కన్వీనర్ కుచన క్రాంతి , సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ , జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్ , ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరి మురలీకృష్ణ , ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పూలెపాక మార్టిన్ లూథర్ , ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్ , జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నే రవీందర్ , మండల అధ్యక్షులు అపురూప రజనీష్ గారు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కొమాకుల నాగరాజు , డివిజన అధ్యక్షులు మామిడాల సతీష్ , మహిళా మోర్చా నాయకురాలు బండి సుజాత తదితర బిజెపి నాయకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో పలువురిని పరామర్శించిన వద్దిరాజు

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్,24:

జిల్లాలో ఇటీవల మృతి చెందిన పలువురికి రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కూసుమంచి మండలం గోపాలరావుపేటలో బుధవారం మాజీ డీసీసీబీ డైరెక్టర్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఇంటూరి శేఖర్ మాతృమూర్తి ఇంటూరి భద్రమ్మకు నివాళులు అర్పించారు. అనంతరం శేఖర్ ను, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. అక్కడి నుంచి ఖమ్మం రూరల్ మండలం గుదిమళ్ల గ్రామానికి చేరుకుని ఇటీవల మృతి చెందిన బండారు సూరయ్య చిత్రపటానికి అంజలి ఘటించారు. సూరయ్య భార్య, కుమారులు, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు శీలంశెట్టి వీరభద్రం తదితరులు ఉన్నారు.

# శ్రీ భద్రకాళి అమ్మవారి శరన్నవరాత్రుల్లో మూడో రోజు

## గాయత్రి మాతగా అలంకరణ, సింహ వాహన సేవ, గజవాహన సేవ,

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవిశరన్నవరాత్రులు మూడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గంటలు 04-00లకు నిత్యహ్నికం నిర్వర్తించిన అనంతరం దేవాలయ అర్చకులు అమ్మవారిని గాయత్రిమాత గా అలంకరించారు. సాధనలో మూడవ మెట్టు మంత్రదీక్ష తీసుకోవడం. సాధకుని యొక్క జాతకాన్ని పరిశీలించి ఏ మంత్రం సాధకుడికి బాగా ఉపకరిస్తుందో నాలుగైదు చక్రాలు వేసి మంత్ర దీక్ష ఇవ్వడం జరుగుతుంది. నాగాయత్ర్యాపరం మంత్రం నామాతుః పరదైవతం అని శాస్త్ర వచనం. సమస్త మంత్రముల స్వరూపమే గాయత్రి. గాయత్రి అమ్మవారిగా సేవింపబడుతున్న జగన్మాత దర్శనం వల్ల మంత్ర సిద్ధి కలుగుతుంది. అనగా మనం చేసే జపం, మనం చదివే చదువు ఒంటబట్టి ఉత్తీర్ణులవడానికి ఉపకరిస్తుంది. ఈ రోజు అమ్మవారికి ఉదయం చంద్రఘంటా క్రమంలో సింహవాహన సేవ సాయంకాలం మహిషమర్ధిని దుర్గా క్రమంలో గజవాహన సేవలో పూజారాధనలు జరిపారు. రాక్షసులతో యుద్ధం చేస్తున్న సందర్భంలో దిక్కులు పిక్కటిల్లెలా జగన్మాత చేసిన ఘంటానాదానికి అసూరీ శక్తుల తలలు పగిలి పోయేవి. ఆ ఘంట కదిలకలు అర్ధ చంద్రాకారంలో ఉండటం వల్ల ఈమెకు చంద్ర ఘంటా అని పేరు వచ్చింది. చంద్ర ఘంటా క్రమంలోని అమ్మవారిని సేవించడం వలన సాధకుడిని పట్టిపీడిస్తున్న అసురీ శక్తులు దూరమైపోతాయి. మహిషమర్ధిని క్రమంలో ఆరాదింపబడిన అమ్మవారు సాధకుడిలోని దుర్మదములను అణచివేసి జాడ్యాన్ని తొలగించి సాధన సక్రమంగా కొనసాగేలా చేస్తుందని శ్రీ భద్రకాళి శేష అయ్యగారు తెలిపారు. బుధవారం అమ్మవారి విశేష అలంకరణకు శ్రీ దుగ్యాల మనోహర్ రావు పద్మ దంపతులు నిహారిక అభిషేక రావు తదితరులు ఉభయ దాతలు వ్యవహరించారు. పూజనంతరం ఉభయ దాతలకు శేష వస్త్రములు బహుకరించి ప్రసాదములు ఆందజేశారు. దేవాలయ చైర్మన్ ధర్మకర్తలు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లు మంచినీటి సౌకర్యం మధ్యాహ్న భోజనం చేశారా ఏర్పాట్లను పర్యవేక్షించారు. దేవాలయమును సందర్శించిన భక్తులందరికీ భద్రకాళి సేవా సమితి కన్వీనర్ అయితా గోపీనాథ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం రాత్రి అశేష అన్నదానం నిర్వహించారు. బుధవారం అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి తదితరులు ఉన్నారు. సాయంకాలం నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా హరికథ, భక్తి సంగీతం, కర్నాటక సంగీతం, కూచిపూడి నృత్యాలు భక్తులను ఎంత గానో అలరించాయి.







# పేదల పట్ల అపారమైన సహాయం అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం - మాజీ జెడ్పిటిసి దేవేంద్రం

ముదిగొండ/నీలగిరి వార్త, సెప్టెంబర్ 24:

పేదల నేస్తం కాంగ్రెస్ ప్రభుత్వం అని మరోసారి నిరూపితమైంది. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లభించిన ఆర్థిక సహాయం బుధవారం లబ్ధిదారులకు అందజేయబడింది. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మరియు విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫారసుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, సువర్ణపురం మాజీ జడ్పీటీసీ పసుపులేటి దేవేంద్రం సూచన మేరకు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన వీరంశెట్టి సుజాతకు రూ.55,000, వినుకొండ నాగేంద్రబాబుకు రూ.25,000 చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాట్లాడిన నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కష్టాలు అర్థం చేసుకుంటూ సహాయం అందిస్తుందని, ప్రతి కుటుంబానికి ఉపయోగపడే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. “ఇది పేదల పక్షపాతి ప్రభుత్వం” అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల సేవాదళ్ అధ్యక్షులు జెట్టి వినోద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసుపులేటి వెంకటేశ్వరరావు, చెరుకూరి రామయ్యలు పాల్గొన్నారు.

# దసరా రోజున పరంజ్యోతి భగవతి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు

## ప్రముఖ సేవ తత్పురులు ఎర్రం విజయ్

నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్రంలో ఏకైక శ్రీ పరంజ్యోతి ఆలయంలో విజయదశమి రోజున ప్రత్యేక కార్యక్రమాలు ఉన్నాయి అని తెలియజేస్తూ ప్రముఖ సేవ తత్పరులు ఎర్రం విజయ్ భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు.

# వేములవాడ పట్టణ మున్నూరు కాపు సంఘము ఆధ్వర్యంలో సభ్యత్వాల నమోదు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న జిల్లా వేములవాడ పట్టణ మున్నూరు కాపు సంఘము ఆధ్వర్యంలో సభ్యత్వాల నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో భాగముగా పట్టణం లో మున్నూరు కాపు కుల బాంధవులలో పలువురు డాక్టర్స్,వ్యాపారవేత్తలు, ఉద్యోగస్తులు సభ్యత్వాలు తీసుకోవడం జరిగింది వీరిలో డాక్టర్ నామాల ప్రదీప్ డాక్టర్ కోయినేని రాజేందర్ డాక్టర్ అయితం పరశురాం డాక్టర్ మట్లపల్లి మహేందర్ నామాల ప్రసాద్ నామాల ప్రశాంత్ నామాల ప్రణీత్ కోయినేని హరిప్రసాద్ కోయినేని శివశంకర్ నంది రమేష్ నందిగోవర్ధన్ తొగరి సాయికుమార్ నరిగె శ్రీనివాస్ ఇట్టి కుల బాంధవులలో ఒక్కో సభ్యునికి 25,000 ల రూపాయలతో తమ సభ్యత్వాలు తీసుకొన్నారు అలాగే వేములవాడ పట్టణంలో ఉన్న మున్నూరు కాపులు ఎవరైనా తమ సభ్యత్వాలు నమోదు చేసుకోవాలంటే వేములవాడ పట్టణ మున్నూరు కాపు సంఘంలో సంప్రదించ గలరని ఈ సందర్భంగా ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో వేములవాడ పట్టణ మున్నూరు కాపు సంఘము అధ్యక్షులు కోయినేని బాలయ్య గౌరవ అధ్యక్షులు నామాల పోశెట్టి బింగి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి సోమినేని మహేష్ ఉపాధ్యక్షులు ఉప్పుల దేవరాజ్ వరి లక్ష్మీనారాయణ మర్రిపల్లి మల్లేశం ఆకుల శ్రీనివాస్ నమాల శేఖర్ కూరగాయల శంకరయ్య కోశాధికారి రామతీర్థపు వెంకటేశ్వర్లు సంయుక్త కార్యదర్శి జయవరపు శ్రీధర్ కార్యదర్శులు చిలుక దేవరాజు ఇప్పపూ ల వినోద్ బుట్టి రమేష్ రైకనపాట అంజయ్య జాయింట్ సెక్రటరీ బోనాల శివ మీడియా కన్వీనర్ తొగరి కరుణాకర్ చేకూర్తి నవీన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోషణ మాస వారోత్సవాల భాగంగా తల్లిపాల అవగాహన

## సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు సుప్రవైజర్ నిర్మల ఆధ్వర్యంలో

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కోదురుపాక అంగన్వాడీ కేంద్రాలలో పోషణ మాస వారోత్సవాల భాగంగా తల్లి పాల వారోత్సవాలు సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల ఆధ్వర్యంలో నిర్వహించారు తల్లిపాలు ప్రాముఖ్యత గురించి వివరించారు అప్పుడే పుట్టిన పిల్లకు ముర్రుపాలు అందించాలని అది ఎంతో బలమైనవని విటమిలతో కూడినవని తెలిపారు మరియు పూసల మాస ప్రతిజ్ఞ నిర్వహించారు ఇందులో కొదురుపాక మరియు పూసల మాస ప్రతిజ్ఞ నిర్వహించారు ఇందులో కొదురుపాక అంగన్వాడి టీచర్లు పద్మ సూర్య చంద్రకళ లక్ష్మి ఆశ వర్కర్లు ఆయాలు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమిత్ర కూర కవిత అకాల మరణం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత 18 సంవత్సరాల నుండి ఆరోగ్యశ్రీ లో ఆరోగ్యమిత్రగా జీజీహెచ్ సిరిసిల్లలో సేవలను అందించిన కూర కవిత అకాలమరణం చెందారు ఈ సందర్భంగా తోటి ఉద్యోగులు ఆరోగ్యశ్రీ డిస్టిక్ కో ఆర్డినేటర్ రాజు డిస్ట్రిక్ట్ మేనేజర్ విజయ్ కుమార్ రాజన్న సిరిసిల్ల టీం లీడర్ బండి తిరుపతి ఏవో కృష్ణరెడ్డి జిల్లా ఆరోగ్యా మిత్రలు నివాళులు అర్పించారు వారి కుటుంబంనికి ప్రభుత్వం సహాయం చేయాలని కోరారు.



# అన్ని దానాలలో కన్నా అన్నదానం గొప్పది

## భవాని మాల దారుణ భక్తులకుఅన్నదానం..

ఉమ్మడి జిల్లా ప్రతినిధి వార్త..

కామారెడ్డిలో శారదా పీఠం దేవాలయం ఆధ్వర్యంలో దేవీశరన్నవరాత్రుల సందర్భంగాప్రతిరోజుమాలధారులు500పైచిలుకుఅన్నప్రసాదంస్వీకరించడం,అమ్మభక్తుల ఆనందాలకుఅవధులులేవు1000సంఖ్యవరకుఇతరభక్తులుఅన్నప్రసాదంస్వీకరించుటఅత్యం తమహిమకునిదర్శనము.ఏపూర్వపుణ్యమో,ఏయోగబలమోకాని,అన్నప్రసాదముకొరకు,మం చిబియ్యము,పప్పుదినుసులు,మధురపదార్థము,పెరుగు,పాలు,ద్రవ్య సేవ,తదితరపూజాసేవల లోపుణ్యాత్ములకు,వదాన్యులకు,అమ్మధర్మమార్గాన్నిఅనుగ్రహిస్తున్నది.శారదాదేవిఅనుగ్రహఆ శీస్సులకైభక్తులుఅన్నదానసేవచేయుటకు,ద్రవ్యంసమర్పించుటకు అడిగి ఒకరినిమించి ఒకరు ముందుకువస్తున్నారు. అట్టి అన్నదాతలబాటలో మీరు కూడా సేవచేసుకునే భాగ్యం అమ్మవారి ఆశీస్సులుపొందే అదృష్టవంతులు కావాలని, అమ్మనువేడుకుంటున్నాను.ఇదిశు భతరుణము. 26శుక్రవారంజరగబోయే1000మంది సువాసినుల నవ దుర్గామహావ్రతం రోజుదేవీ స్వరూపాలు 1000 సువాసినులతో కూడి,సుమారు 5000మంది అన్నప్రసాదం స్వీకరించనున్నారు. అన్ని దానాలలోకెల్ల ఈ అన్నదానవిశిష్టసేవలో పాల్గొనేభక్తులు శారదాదేవి సంపూర్ణఅనుగ్రహ పాత్రులై, మహోన్నత విజయానంద సౌఖ్యములను శాశ్వతచిర కీర్తిని విశేష అన్నదాన పుణ్యఫలాన్ని పొందగలరు.గంగవరం ఆంజనేయ శర్మ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. సంప్రదించవలసిన నంబర్.9440462525

# జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మరాజం ఆధ్వర్యంలో పోషణ మాస వారోత్సవాలు

## - వేములవాడ జయవరం శాత్రాజుపల్లి అంగన్వాడీ కేంద్రలలో వారోత్సవాలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం జగిత్యాల బస్టాండ్ మరియు జయవరం శాత్రాజుపల్లి అంగన్వాడీ కేంద్రంలో తల్లులకు పోషకాహారం పై అవగాహన సదస్సు మరియు ముగ్గురు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా హాజరైనా జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం మాట్లాడుతూ ఆకు కూరలు కూరగాయలు మరియు తృణ ధాన్యాలు మన ఆహారం లో ఎక్కువగా తీసుకోవాలని ఉప్పు నూనె చక్కెర చాలా తక్కువ మోతాదు తీసుకోవాలని తెలియజేసినారు మరియు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చిన్న పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు బాల్య వివాహాలు చిన్న పిల్లలపై జరిగే దాడులకు గురించి 1098 నెంబర్ కు తెలియజేయాలని ఐసిపిఎస్ కోఆర్డినేటర్ స్రవంతి తెలియజేయాలని ఈ కార్యక్రమానికి సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్లు అంజమ్మ సరిత మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త రోజా ఐసిపిఎస్ కోఆర్డినేటర్ స్రవంతి రమణ అంగన్వాడీ టీచర్ శోభరాణి గంగజల వేములవాడ పట్టణం లో మార్కెట్ ఏరియా అంగన్వాడీ కేంద్రం రజిత మరియు శాత్రాజుపల్లి అంగన్వాడీ సెంటర్ జ్యోతి కేంద్రలలో పోషణ మాస కార్యక్రమలు నిర్వహించడం జరిగింది ఆశావర్కర్ గర్భిణీ స్త్రీలు బాలింతలు తల్లులు మరియు కిషోర బాలికలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీల గిరి వార్త....

కామారెడ్డి లో స్థానిక ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నేడు ఘనంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా %ణబొ% ప్రమీల గారు, ప్రత్యేక అతిథిగా %ఖ% నుండి డాఎం లలిత విచ్చేశారు. కళాశాల సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించే ఈ బతుకమ్మ సంబరాలు బతుకమ్మ యొక్క విశిష్టతను పూల యొక్క గొప్పతనాన్ని తెలుపుతాయని, ప్రకృతి ని ఆరాధించు గొప్ప పండుగ ఈ బతుకమ్మ అనీ పేర్కొన్నారు. తెలంగాణలో బతుకమ్మ పండుగ ఎంతో ప్రత్యేకమైనదని ప్రతి ఆడపడుచు ఈ పండుగను భక్తి భావాలతో మరియు శ్రద్దాసక్తులతో జరుపుతారని ఈ పండగ తెలంగాణ సంస్కృతికి నిదర్శనమని పేర్కొన్నారు.

అతిథులు, కళాశాల బతుకమ్మ సంబరాలకు వారినిఆహ్వానించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అతిథులు కళాశాల సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి , డీన్ నవీన్ కుమార్, ప్రిన్సిపల్స్ గోవర్ధన్ రెడ్డి, గంగాధర్, శంకర్, వైస్ ప్రిన్సిపల్స్ ప్రభాకర్, బాలు మహేంద్ర, రవి, శ్రీధర్, శ్రీవాణి, మీనాబాయి, మహిళా అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా తలారి పుట్టినరోజు వేడుకలు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరులోని వైఎసాసీపీ పార్టీ కార్యాలయం వద్ద బుధవారం వైఎస్సార్‌సీపీ నియోజక వర్గ కోఆర్డినేటర్ , మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు , కార్యకర్తల సమక్షంలో తలారి వెంకట్రావు కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని మూడు మండాలకు చెందిన పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యి పుష్పగుచ్చం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. తోట రామకృష్ణ గజ మాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విబాగం అధ్యక్షుడు కంఠమణి రమేష్, మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, ఎంపీపీలు జొన్నకూటి పోశిరాజు, మట్టా వీరాస్వామి,రాష్ట్ర కమిటీ సభ్యులు సుంకర సత్యనారాయణ, పిట్టా శ్రీనివాస్, గూడా విజయరాజు, యాళ్లబాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వరవు, జిల్లా ప్రచార కమిటీ మాజీ అధ్యక్షులు తోట రామకృష్ణ, నాయకులు గండి రాంబాబు, తిగిరి పల్లి వెంకట్రావు, నామ ప్రకాశం, ఎల్లిన శ్రీను, కొయ్యే దుర్గారావు, బట్టు సుబ్బారావు, చిక్కాల మహేష్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.




# మూడవరోజుఅన్నపూర్ణేశ్వరి (శాకాంబరి) గా అమ్మవారు దర్శనం

ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త..

తెలంగాణ వరసిద్ధి వినాయకుడిగా భక్తులు కొలుస్తారు...బ్రహ్మశ్రీ గంగవరం విజయ ఆంజనేయ శర్మ దంపుతున్న ఆశీస్సులతో..కామారెడ్డి పట్టణ కేంద్రంలో పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ (శివపురం) లో గల శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రంలో కొలువుదీరిన అమ్మలగన్న మాయమ్మ ముగ్గురమ్మల మూల పూటమ్మ శ్రీ భవాని భువనేశ్వరి అమ్మవారి శరన్నవరాత్రులఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం అన్నపూర్ణేశ్వరి (శాఖాంబరి) గా అమ్మవారు రూపంలో అలంకృతులై నారు. వివిధ రకాల కూరగాయల తో అమ్మవారిని అలంకరణ చేశారు. బుధవారం రోజు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారి యొక్క మొక్కులు తీర్చుకున్నారు. కుటుంబ సభ్యులతో అమ్మవారిఅనుగ్రహ ఆశీస్సులు పొందారు.ఈ యొక్క కార్యక్రమంలో ప్రధాన అర్చకులు.గంగవరం ఆంజనేయ శర్మయజ్ఞం సంపత్ కుమార్ శర్మ.ఆలయకమిటీఅధ్యక్షులు.సుతారిఅంజయ్య ప్రధానకార్యదర్శి. బుంబోతుల రవీందర్ గౌడ్.కోశాధికారి.బి.విశ్వనాథం.మరియు కార్యవర్గ సభ్యులు శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రము పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మూడవ రోజు అన్నపూర్ణేశ్వరి ( శాకంబరి) రూపం దుర్గ మాత దర్శనం

## వివిధ రకాల కూరగాయలతో అమ్మవారికి అలంకరణ

నీలగిరి వార్త ఉమ్మడి జిల్లా ప్రతినిధి...

రామారెడ్డి మండల కేంద్రంలో రామారెడ్డి యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి శరన్నవరాత్రుల వేడుకలను భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ఉదయం సాయంత్రం పూజా కార్యక్రమం నిర్వహిస్తారు. మూడవరోజు అన్నపూర్ణేశ్వరి శాఖాంబరి రూపంలో అమ్మవారు దర్శనమిచ్చారు. రామారెడ్డి గ్రామంలో దుర్గామాతను నెలకొల్పడం దాదాపు 25 నుండి 30 సంవత్సరాల నుండి రామారెడ్డి యూత్ తో పాటు గ్రామంలో కూడా అనేక చవిడిల దగ్గర అమ్మవారిని నెలకొల్పారు. రామారెడ్డి గ్రామంలో వేడుకలను గ్రామస్తులు కుటుంబ సభ్యులతో పాటు మహిళలు యువకులు భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. రెండవ రోజు గాయత్రి మాత రూపంలో అమ్మవారుదర్శనమిచ్చారు. దుర్గామల వేసుకుని దుర్గాదేవి నిమజ్జనం చేసే వరకు ప్రతిరోజు పూజా కార్యక్రమంలోపాల్గొంటారు. రామారెడ్డి గ్రామంలో యువత భక్తిశ్రద్ధలతో దుర్గా శరన్నవరాత్రుల ఉత్సవాలనునిర్వహించడంచాలా సంతోషంగా ఉందని నవరాత్రుల ఉత్సవకమిటీ సభ్యులు మరియు రామారెడ్డి గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.అమ్మవారి ఆశీర్వాదం రామారెడ్డి గ్రామంపై మరియు మండల ప్రజలపై ఉండాలని అందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భక్తులు కోరుకుంటున్నాను.



# రాజన్న గుడి గోశాలకు వీధి దీపాల విరాళం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి రాజన్న వీధి దీపాలను విరాళంగా అందించారు

హైదరాబాద్ లోని సరూర్‌నగర్‌కు చెందిన ప్రణమ్య ఎలక్ట్రికల్ సుమన్ శర్మ బుధవారం 10 విద్యుత్ వీధి దీపాలను ఆలయ కార్యనిర్వ హణాధికారి శ్రీమతి ఎల్.రమాదేవికి అందజేశారు వారి వెంట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రఘునందన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి. అశోక్ కుమార్ తదితరులు ఉన్నారు.

# బండపల్లి నాగారం సుద్దాల గ్రామంలలో పోషణ మాసం వేడుకలు

## ఐసీడీస్ సుప్రవైజర్లు శంకరమ్మ కనుకమ్మ ఆధ్వర్యంలో

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం లోని బండపల్లి గ్రామంలో పోషణ మాసం వేడుకలు ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య ఆధ్వర్యంలో పోషణ మాసం వేడుకలు నిర్వహించు కోవడం జరిగింది మరియు కొనరావుపేట మండలం ధర్మారం సెక్టర్ పరిధిలో అన్ని అంగన్వాడి సెంటర్లలో సుద్దాల నాగారం సెంటర్లలో ఇందులో భాగంగా కార్యక్రమాలు గర్భవతులు మరియు ఆరు నెలల లోపు బాలింతలకు తల్లిపాల పైన అవగాహన కల్పించారు బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు అనేటివి బిడ్డ యొక్క ఆరోగ్యానికి ఎంతో శ్రేష్టమైనదిగా మరియు మొదటి వ్యాధి నిరోధక టీకాలుగా ఈ ముర్రుపాలు బిడ్డకి ఉపయోగ పడతాయని చెప్పినారు మరియు తల్లులకు మంచి పౌష్టిక ఆహారం తయారీ విధానం గురించి మరియు పెరటి తోటల పెంపకం స్వచ్ఛమైన ఆకుకూరలు కూరగాయలు తినడం వల్ల కలిగే లాభాలు మరియు ఆరోగ్య ప్రయోజనాలు గురించి తల్లులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ టి శంకరమ్మ మరియు జెడ్పిహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు రేణుక పద్మ మరియు జీ.రేణుక ధర్మారం సెక్టర్ అంగన్వాడి టీచర్లు అంజలి నరసమ్మ శారద మరియు ఆయలు తల్లులు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు పోషణ మాస ప్రతిజ్ఞ చేపించారు.

# అడవి నుంచి ఆదివాసులను గెంటి వేసే కుట్రను ఐక్యంగా తిప్పికొట్టాలి

**- సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పల నరస పిలుపు.**

డుంబ్రిగుడ:-నీలగిరి వార్త ప్రతినిధి

ఆదివాసి అడవి పుత్రులను అడవి నుంచి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గెంటివేసే కుట్రను ఆదివాసి గిరిజనులు ఐక్యంగా తిప్పికొట్టాలని సిపిఎం పార్టీ అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి పి అప్పల నరస పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతంలో హైడ్రో పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్ నిర్మాణంకు వ్యతిరేకంగా ఆదివాసి గిరిజన సంఘం , హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ చేపట్టిన అరణ్య గర్జన జీపుజాత బుధవారం మండలంలో చేరుకుంది. ఈ సందర్భంగా జాకర వలసలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ సహజ సిద్ధంగా ఏర్పడిన నీటి వనరులను దోపిడి చేసుకోవడానికి కార్పొరేట్ ప్రవేట్ కంపెనీలతో ప్రభుత్వం అక్రమ ఒప్పందాలు చేసుకున్నాయన్నారు. ఈ ఒప్పందాలు రాజ్యాంగ విరుద్ధమైనవని చెప్పారు. స్థానిక సర్పంచ్ లు, పీసా కమిటీ సభ్యులు హైడ్రోపవర్ ప్లాంట్ కు వ్యతిరేకంగా తీర్మానం చేయగా, మరోపక్క ఆదివాసి గిరిజనులు ఆందోళన చేపడుతున్న ప్రభుత్వానికి కనీసం చీమ కుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన విద్యుత్ ఉత్పత్తి మెగావాట్లను పెంచుతూ చిట్టంవలస, పెదకోట, గుజ్జేలీలో హైడ్రో పవర్ ప్లాంట్ ప్రాజెక్టులకు ప్రభుత్వం జీవో నెంబర్ 13, జీవో నెంబర్ 51ను జారీ చేసి ఆదివాసులను రెచ్చగొట్టే చర్యకు పూనుకొని, ప్రశాంతమైన గిరిజన ప్రాంత వాతావరణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రభుత్వం పూనుకోవడం సరైనది కాదని చెప్పారు. ఈ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల సుమారు 30వేల ఎకరాలు అటవీ, వ్యవసాయ భూములను ప్రైవేట్ కంపెనీలకు కేటాయించడం దారుణం అన్నారు. ప్రభుత్వం అనుమతించిన ఐదు ప్రాజెక్టుల్లో సుమారు 50 వేల మంది జల సమాధి సమాధి కాబోతున్నారని పేర్కొన్నారు. ఈ హైడ్రో పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్ నిర్మాణంపై అపోహాలోద్దని అధికార పార్టీ పత్రికల్లో తప్పుడు ప్రచారాలు చేయించడం ప్రభుత్వం శృతిమించి వ్యవహరిస్తుందని భావించవలసి వస్తుందన్నారు. ఈ ఉద్యమాన్ని అణచి వేయడం కోసం గిరిజన గ్రామాల్లో ప్రభుత్వం పోలీస్ ప్రికెటింగ్ లు ఏర్పాటు చేసి నిర్బంధించడం బావ ప్రకటన స్వేచ్ఛకు వ్యతిరేకమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే త్రినాథ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎస్ బి పోతురాజు, మండల నాయకులు పి సురేష్ కుమార్, పి సత్యనారాయణ,టి సూర్యనారాయణ, గిరిజనులు పాల్గొన్నారు.



# ఇస్రోజివాడిలో 4 కుటుంబాలకు పరామర్శించి ఆర్థిక సాయం అందించిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



కామారెడ్డి మండలంలోని ఇస్రోజివాడి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబంకు తెలంగాణ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. ఇస్రోజీ వాడి గ్రామానికి చెందిన మచ్చ సాయిలు, మద్దని రాజయ్య గారి తల్లి బాలవ్వ, దుబ్బాక పెద్ద గంగయ్య, పాల్వంచ ఎక్స ఉప సర్పంచ్, అనారోగ్యంతో చనిపోగా ఆ విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట తాజా మాజీ కౌన్సిలర్ పంపరి శ్రీనివాస్, పిడుగు సాయిబాబా, సలీం, మామిళ్ళ రమేష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు గౌరు నవీన్ కుమార్, మధని శంకర్, చిన్న మల్లేష్, చెత్కూరి చిన్న సాయిలు, మచ్చ లింగం గంగరాజు చెట్కూరి నర్సింలు పర్శరములు. దుబ్బాక నడిపి రాజు, దుబ్బాక దత్తు షేక్ అజీజ్, కొప్పుల స్వామి, చేట్కూరి ప్రణీత్, చెట్కూరి జిమ్ మహిపాల్, కడరీ మహీపాల్ తదితరులు పాల్గొన్నారు

# ఎల్లారెడ్డి వైశ్య భవన్లో దేవి నవరాత్రుల్లో భాగంగా దీపోత్సవ కార్యక్రమం

నీలగిరి వార్త ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి వైశ్య సంఘంలో నవరాత్రుల సందర్భంగా దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి మహిళా విభాగం వైశ్య సంఘం పెద్దలు యువ నాయకులు పాల్గొనడం జరిగింది



# ఖబ్జాలకు కాదేది అనర్హం

**ఇరిగేషన్ కాలువలను కప్పేస్తున్న బడాబాబులు**

**చిన్నపాటి వర్షానికి మునిగిపోతున్న పంట పొలాలు, రోడ్లు.**

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

కబ్జాలకు కాదేది అనర్హం అంటూ బడాబాబులు చెరువులు ఇరిగేషన్ కాలువలను ఇష్టానుసారం కప్పేస్తుండటంతో చిన్నపాటి వర్షానికే పొలాలు ఊళ్లో మునిగిపోతున్నాయని ప్రజా సంఘాలు రైతాంగం ఆరోపిస్తున్నారు. మండలంలో నరసయ్యపేట గ్రామంలో ఇరిగేషన్ పంట కాలవను కప్పి వేయడంతో, వర్షం పడితే పంట పొలాలన్నీ మునిగిపోతున్నాయిని రైతాంగం ఆవేదన చెందుతున్నారు. రియల్ ఎస్టేట్ పేరిట కొందరు రాజకీయ నేతలు రెవెన్యూ అధికారుల అండదండలతో చెరువులు కాలువులను సైతం యదేచ్ఛగా కబ్జాలు చేసి, అక్రమ లేఅవుట్లతో ఇరిగేషన్ కాలువలును కప్పి వేస్తున్నారు. బి.ఎన్. రోడ్ లో బడాబాబులు ఇగేషన్ కాలువలను ఇష్టానుసారం కప్పేస్తూ వ్యాపారాలు మొదలెట్టడంతో, లక్ష్మీపురం పెద్ద చెరువు దిగువున గల నర్సయ్య పేట, గాంధీ గ్రామం, లక్ష్మీపురం పంట పొలాలు మునిగిపోతున్నాయిని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. సుమారు 1600 వందల ఎకరాల ఆయకట్టు గల లక్ష్మీపురం పెద్ద చెరువు నిండితే, దిగువున గల ఆయకట్టు కాలువలు కబ్జాలకు గురవడంతో గ్రామాలు ఊర్లు వరద ప్రవాహాల్లో కొట్టుకుపోతున్నాయి అని స్థానికులు ఆరోపిస్తున్నారు. తక్షణమే ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు పంట కాలువలను చెరువులను కప్పేస్తున్న కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా మహిళ ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.





# వైభవంగా వేడుకలు - జిఎం రాధాకృష్ణ

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో సింగరేణి యాజమాన్యం అధ్వర్యంలో జరుగుతున్న సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాల పనులను బుధవారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రాధాక్రిష్ణ మాట్లాడుతు సింగరేణి పాఠశాల మైదానంలో సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుమారు ఇరవై వేల మందికి పైగా ప్రజలు వేడుకలకు హాజరవుతారని తెలిపారు. వాహనాల నిలుపుదల, త్రాగునీరు సౌకర్యం, అత్యవసరమైన అంబులెన్స్ సేవలు, సింగరేణి రెస్క్యూ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేయాలని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిఎం రాధాకృష్ణ వెంట ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, పీ.ఎం ఎస్.శ్యాంసుందర్, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సివిల్ డిపార్ట్మెంట్ సీనియర్ ఇంజినీర్ శ్రీధర్, సీనియర్ సెక్యూరిటీ అధికారి రవి తదితరులు ఉన్నారు.



# ఆర్ఎస్ఎస్ శత సంవత్సర ఉత్సవ విజయదశమి వేడుకలు విజయవంతం చేద్దాం

**వేములవాడ బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క హిందు బంధువు గురువారం రోజున త్రినేత్ర ఫంక్షన్ హాల్లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు ఉపాధ్యక్షులు కట్కం శ్రీనివాస్ శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి పట్టణంలో ఎదగడాన్ని ఓర్చుకొని వెదవలు ఫ్లెక్సీ రాజకీయాలు చేస్తున్నారు మొన్న మోడీ పుట్టినరోజు ఫ్లెక్సీ ఈరోజు ప్రతాప రామకృష్ణ బ్యానర్ను చించడం మీ అసమర్థత చర్య అని అన్నారు ఈ కార్యక్రమంలో పిన్నింటి హన్మండ్ల బిల్లా కృష్ణహరి మహంకాళి శ్రీను మామిండ్ల లక్ష్మీరాజ్యం జవ్వాజి శేఖర్ మెరుగు లక్ష్మణ్ వాసం మల్లేశం గుంటి కనకయ్య అన్నం నరసయ్య నేరెళ్ల సాయి గుడిసె మనోజ్ రేగుల శ్రీకాంత్ జడల నరసయ్య లాల శేఖర్ సిరివేరి బాబు గంగరాజు తదితరులు పాల్గొన్నారు



# పచ్చదనంతో పకృతి పరిరక్షణ

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు విద్యార్థులకు సేవాభావం సమాజము పట్ల భాద్యత కలిగివుండేటట్లుగా వారికీ జాతీయ సేవ పథకం ద్వారా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించుట జరుగుచున్నది, జాతీయ సేవ పథకం దినోత్సవం ను పురస్కరించుకొని బుధవారం ఆరికిరేవుల గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమన్ని చేపట్టాము అని కళాశాల ప్రిన్సిపాల్ డా ఎం రామ్మోహన్ అన్నారు. జాతీయ సేవ పథకం దినోత్సవాన్ని పురసరించుకొని ఆరికిరేవుల గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద అరికిరేవుల సెక్రటరీ జి.విమల దేవి, సర్పంచి మట్ట శ్రీనివాస్, ఉపసర్పంచి మల్లిపూడి వెంకట రావు, అరికిరేవుల గ్రామా సొసైటీ అధ్యక్షులు చావా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎబి ఎన్ కళాశాల వారు నాటిన మొక్కలు సంరక్షించుకొనే భాద్యత మా పై వుంది కనుక ఈ మొక్కలను సచివాలయం లో నాటించి వాటిని సంరక్షిస్తాము అని అన్నారు.,కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలింటేర్లు తో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో కళాశాల ఎన్.ఎస్ ఎస్ ప్రోగ్రాము అధికారి వై. రవీంద్ర కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా రమేష్ విద్యార్థులు మరియు గ్రామా నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భముగా కళాశాలలో రక్తదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం ఎన్ ఎస్ ఎస్ ప్రాముఖ్యత సేవ ప్రాముఖ్యత మీద అవగాహనా కల్పించారు.




# గ్రామ దేవతలకు సారి సమర్పణ

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



కొవ్వూరు సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తూ ఆనాటి ఆచారాలను ఆచరిస్తూ గ్రామం సుభిక్షంగా ఉండాలని సంకల్పంతో గ్రామానికి రక్షగా ఉన్న గ్రామ దేవతలకు పుట్టింటి సారెను అందించే ఆచారానికి ఆరికి రేవుల గ్రామస్తులు శ్రీకారం చుట్టారని గ్రామం అంతా ఏకమై రాజరాజేశ్వరి శ్రీ పాసాలమ్మ అమ్మవారికి సారే అందించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు యనమదల సుబ్రహ్మణ్యం అన్నారు. శ్రీ దేవి శరన్నవరాత్రి వేడుకలలో మూడవరోజు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. చావా రామకృష్ణ శ్రీనివాస్ దంపతులు, యనమదల సోమరాజు, శాంతి దంపతులు పీటలపై కూర్చొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ శరన్నవరాత్రి వేడుకలను పురస్కరించుకొని ఆరికి రేవుల గ్రామస్తులు మమేకమై శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి శ్రీ పాసాలమ్మ అమ్మవారికి ప్రతి ఇంటి నుండి చీర సారే లను అందించారు మేళ తాళాలతో మంగళ వాయిద్యాలతో భవాని దీక్ష మాలదారుల తో 500 మంది ముత్తైదువులు అమ్మవారికి చీర శారీలను అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు యనమదల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ హైందవ సంస్కృతి ని పరిరక్షించుకోవడం లో భాగంగా గ్రామమంతా ఏకమై గ్రామ దేవతలకు చీరే సారెలను అందించడం జరిగిందన్నారు ఆనాటి సాంస్కృతి ఆచారాలను మరిచిపోతున్న తరుణంలో ఆరికరేవుల గ్రామంలో ఇలాంటి వేడుక చేయడం శుభ సూచకమన్నారు. ప్రతి గ్రామంలో ఇలాంటి వేడుకలు జరపాలని కోరారు. 500 మందికి అన్నదాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం లో ఆలయాకమిటీ సభ్యులు పోతుల ఎకోనారాయణ,యనమదల సుబ్రహ్మణ్యం, ఆరికరేవుల సొసైటీ అధ్యక్షుడు చావా శ్రీనివాస్,చావా వెంకటరావు, చావా రంగారావు, మద్దిపాటి లక్ష్మీ శ్రీనివాస్, గుత్త వెంకటరమణ, ఆరికరేవుల గ్రామస్తులులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ అవతారంలో శ్రీ కనకదుర్గ

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

చోడవరం పాత బస్టాండ్ లో మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వేంచేసిన శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో దసరా నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మూడవ రోజైనా బుధవారం అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. వివిధ రకాల పండ్లతో అలంకరణ చేసి, వేకువజాము నుండి శ్రీ సూక్త సహిత సహస్ర కుంకుమార్చన, పంచామృత అభిషేకములు, అన్నపూర్ణాదేవి హోమం నిర్వహించినట్లు ఆలయ అర్చకులు శివకుమార్ శర్మ తెలియజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు మోటార్ వర్కర్స్ యూనియన్ ఉత్సవ కమిటీ తెలిపారు. మండలంలో దామునాపల్లి, మైచర్లపాలెం, లక్ష్మీపురం . వెంకన్నపాలెం సాయిబాబా గుడి పక్కన దుర్గమ్మ నవరాత్రులుతదితర గ్రామాల్లో దుర్గా శరన్నవరాత్రుల్లో నిత్యం శ్రీ సూక్త విధానంలో భవాని భక్తులచే సామూహిక కుంకుమ పూజలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.



# సహాయకురాలి పోస్టుకు దరఖాస్తు ఆహ్వానం సిడిపిఓ రాణి

డుంబ్రిగుడ: నీలగిరి వార్త ప్రతినిధి

మండలం ఐసీడీఎస్ పరిధి తూటంగి పంచాయతీ పీటీజీ గ్రామం బుడ్డింగి అంగన్వాడీ కేంద్రంలో సహాయకురాలి పోసుకు దరఖాస్తును ఆహ్వానిస్తున్నామని సీడీపీవో ఎస్తేరురాణి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రానికి సహాకురాలి పోస్టు భర్తీకు దరఖాస్తును ఆహ్వానిస్తున్నామన్నారు. పదో తరగతి ఉతీర్ణత అయ్యి ఉండి 35 ఏళ్లలోపు మహిళ అభ్యర్థి అయ్యి ఉండాలన్నారు. 24 నుంచి వచ్చే నెల 8వరకు కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరించనున్నామని ఆమె పేర్కొన్నారు. ఆసక్తి గల మహిళ అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించాలని ఆమె కోరారు.

# అయ్యో ఎంత నిర్లక్ష్యం.!!!

## పాఠశాల ఆవరణలో పాడైపోతున్న పచ్చదనం.

## నిర్లక్ష్యంగా ఉపాధ్యాయులు స్పందించని అధికారులు

చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి



నర్సరీలో నుండి ప్రత్యేకంగా తెచ్చిన పచ్చని మొక్కలను నిర్లక్ష్యంగా పారవేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లు వెతుతున్నాయి.విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పై బోధించే ఉపాధ్యాయులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పచ్చదనాన్ని పారవేసిన వైనం అనకాపల్లి జిల్లా చీడికాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చోటుచేసుకుంది. పాఠశాల పచ్చని చెట్ల మధ్య ఫామ్ హౌస్ లా కనిపించేది. గ్రామంలోని యువకులు వేసవి సెలవుల్లో ఆటలు ఆడుకునే సమయంలో చెట్ల కింద కూర్చుని సేద తీరేవారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం పాఠశాల కు ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు అవ్వగా ఉన్న చెట్లను తొలగించి వేశారు. దీంతో అప్పట్లో గ్రామంలో పలువురు మండిపడ్డారు ఉపాధ్యాయులను నిలదీశారు. ప్రహరీ నిర్మించిన అనంతరం మరల మొక్కలు నాటుతామని ఉపాధ్యాయులు చెప్పినట్లు గ్రామంలోని యువకులు గ్రామస్తులు తెలిపారు. అయితే సుమారు మూడు నెలల క్రితం పాఠశాల ఆవరణలో నాటేందుకు తీసుకువచ్చిన మొక్కలను నాటకుండా విడిచిపెట్టారు. పాఠశాల విద్యార్థులు ఆటలు ఆడే సమయంలో ఆ మొక్కలను విరిచివేయగా కొన్ని సంచుల నుండి విడదీసి విడిచిపెట్టారు. ఈనెల 20న మండల ప్రత్యేక అధికారి చే మొక్కలు నాటే కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించారు. ఆ సమయంలో హాజరైన వారు ఒక్కొక్కరు ఒక్క మొక్క నాటిన ఉన్న మొక్కలని వృధాగా పోకుండా పచ్చదనాన్ని అందించేవి. అయితే ఆరోజు ఒకటి రెండు మొక్కలు నాటి అధికారులు వెళ్లిపోగా మిగిలిన మొక్కలను పక్కనే విడిచిపెట్టారు. అయితే అంతకుముందు పాఠశాలలో నాటేందుకు తీసుకువచ్చిన మొక్కలు పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు విద్యార్థులచే నాటించకుండా వాటిని పాఠశాల మరుగుదొడ్ల పక్కన పార వేయించడం చర్చనీయాంశంగా మారింది. పాఠశాల ఉపాధ్యాయులు గ్రామంలోని యువకులకు చెప్పిన వారన్న నాటే వారని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థులకు పర్యావరణం పరిరక్షించాలంటే పచ్చదనాన్ని పెంపొందించాలని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని హితబోధ చేసే ఉపాధ్యాయులే పచ్చని మొక్కలను వృధాగా పారవేయడం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ మొక్కలు నాటించాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.



# కలుజువ్వలపాడు గ్రామంలో వైద్య శిబిరం

తర్లుపాడు., సెప్టెంబర్ 24, నీలగిరివార్త ప్రతినిధి:

స్వస్థ్ నారి – సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం క్రింద తర్లుపాడు మండలంలోని కలుజువ్వలపాడు గ్రామంలో బుధవారం మెడికల్ క్యాంప్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ముండ్లపాటి శిఖామణి హాజరయ్యారు. క్యాంప్‌ను తర్లుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. హరీష్ గారి నేతృత్వంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించడంతో పాటు, సీజనల్ వ్యాధులు నివారించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు.కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి మంత్రు నాయక్ మాట్లాడుతూ, గ్రామస్థులు నిర్వహించే హెల్త్ సర్వేల్లో ఎం ఎల్ హెచ్ పి లు, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలకు సహకరించాలని గ్రామస్తులను ను కోరారు.క్యాంప్ ప్రారంభానికి ముందు గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించి, ఆరోగ్యంపై చైతన్యం కల్పించారు. క్యాంప్‌లో క్యాన్సర్, కంటి సమస్యలు, దంత రోగాలు, క్షయవ్యాధి (టీబీ), కుష్ఠురోగం, విషజ్వరాలు, థైరాయిడ్ తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, తగిన చికిత్స అందించారు. అలాగే ఈ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు.60 సంవత్సరాల పైబడిన వారికి పీఎంజే వై %ఆ% ఎన్ సి డి సి డీ పథకాల కింద వైద్య సేవలు అందించబడ్డాయి. క్యాంపులో 117 మంది (ఓపి) చికిత్స పొందారు.ఈ కార్యక్రమంలో హెచ్ వి ఏ నాగేశ్వరమ్మ, హెచ్ ఎస్ షేక్ కాలేషా వలి, హెల్త్ అసిస్టెంట్ అబ్దుల్ కరీం, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు, ఎం ఎల్ హెచ్ పి లు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు - స్థానికీకరణ పై శిక్షణ

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

ప్రభుత్వ ఆదేశాలతో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు – స్థానికీకరణ పై మండల పరిషత్ అధ్యక్షులు, గ్రామ సర్పంచులకు చోడవరం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. చీడికాడ, చోడవరం మండలంలో గల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులకు, సర్పంచ్ లకు, కార్యదర్శులకు రెండు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలియజేశారు. గ్రామస్థాయి నుండి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై తీసుకోవలసిన చర్యలు ప్రణాళికలపై మాస్టర్ ట్రైనీలు ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమం నకు చోడవరం ఎంపీడీవో అంజనేయులు, చీడికాడ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, రెండు మండలముల సర్పంచ్ లు పంచాయితీ కార్యదర్శులు, డిప్యూటీ ఎంపీడీవోలు ఎంపీడీవో లు, మాస్టర్ ట్రైనీలు పాల్గొన్నారు.



# మార్కాపురంలో బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం

మార్కాపురం, సెప్టెంబర్ 24,నీలగిరివార్త: ప్రతినిధి





పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో ఐసిడిఎస్ చైల్డ్ హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్ చిన్నవయసులో పెళ్లిళ్లు, బాలలపై జరిగే అకృత్యాలపై కీలక సూచనలు చేశారు.సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, “ప్రతి అధికారి, ప్రతి హాస్టల్‌ను స్వయంగా తనిఖీ చేయాలి. బాలికలతో వార్డెన్ లేకుండా పర్సనల్‌గా ఇంటరాక్ట్ అవ్వాలి. పిల్లల సమస్యలు తెలుసుకోవడం ద్వారా వారి రక్షణకు ముందడుగు వేయొచ్చు,” అని తెలిపారు.తాను ఇప్పటికే కొన్ని హాస్టళ్లను తనిఖీ చేసినప్పుడు ఊహించని సమస్యలు పిల్లలు చెప్పారని వెల్లడించారు. హాస్టళ్లలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను చక్కదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు.చిన్న పిల్లలకు మాయమాటలు చెప్పి వేధించే వారిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు. స్కూల్ వదిలిన తర్వాత వీటీజింగ్‌కు గురయ్యే బాలికలను కాపాడే చర్యలు తీసుకోవాలని, అలాంటి దోషులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ప్రతి స్కూల్, హాస్టల్లో ‘గుడ్ టచ్ %-% బ్యాడ్ టచ్’ వంటి అంశాలపై అవగాహన కల్పించే శిక్షణ తరగతులు తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. పిల్లలకు ఏదైనా అన్యాయం జరుగుతుంటే వారు నమ్మకంగా వెల్లడించే వాతావరణం కల్పించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, సమాజ సేవకులు, స్థానిక మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# విజయవాడకు పాదయాత్రలో భవాని భక్తులు జగ్గంపేట చేరుకున్న భవాని భక్తులు

చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

భక్తిశ్రద్ధలతో దుర్గమ్మ మాల ధరించి దుర్గమ్మ ఆలయానికి పాదయాత్రలో బయలుదేరారు భవాని భక్తులు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని దిబ్బ పాలెం గ్రామానికి చెందిన ఏడుగురు భవాని భక్తులు అమ్మవారి మాల ధరించి ఈనెల 22 సోమవారం ఉదయం 6.00 గంటలకు గ్రామం నుండి బయలుదేరారు, గ్రామానికి చెందిన టి శ్రీనివాసరావు భవాని ఆధ్వర్యంలో, జి సూర్యనారాయణ, తాతారావు, గౌరీ, సంతోష్, మహేష్, వాసు భవానీలు పాదయాత్రతో చేస్తూ బుధవారం సాయంత్రం నాటికి తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట చేరుకున్నారు. ఇప్పటివరకు అమ్మవారి కృప వల్ల పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగుతుందని దసరా నాటికి విజయవాడ చేరుకొని మొక్కు తీర్చుకోవడం జరుగుతుందని వారు మీడియాకు తెలిపారు అయితే మొట్టమొదటిసారిగా చీడికాడ మండలం నుండి భవాని భక్తులు పాదయాత్రలో బయలుదేరడంపై సర్వత్ర అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.



# స్వస్థనారి సశక్తి పరివార్ తో మహిళలకు మరింత ఆరోగ్యం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి అన్నదేవరపేట గ్రామం లో సచివాలయం 1 పరిధిలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ దగ్గర స్వస్థ నారి సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ పి స్వర్ణలత ఆధ్వర్యంలో నిర్వహించారు, అన్నదేవరపేట గ్రామ ప్రజలు పలువురు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ మహిళలు పిల్లలు ఈ కార్యక్రమం ద్వారా మరింత ఆరోగ్యాన్ని కలుగుతుందని మహిళలకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని స్త్రీ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మరియు అన్నదేవరపేట సొసైటీ డైరెక్టర్,జనసేన గ్రామ అధ్యక్షులు చెవ్వూరి బంగార్రాజు సొసైటీ డైరెక్టర్ బిజెపి గ్రామ అధ్యక్షులు వెలుగుబంటి బాలకృష్ణ , ఏఎంసి డైరెక్టర్ టీడీపీ నాయకులు కవల రామాంజినేయులు , మానవతా తాళ్లపూడి మండలం అధ్యక్షులు వెలుగుబంటి శ్రీనివాస్ , సీసాల నాగరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు 104 సేవలు,పలు వైద్య సేవలు, మందులు పంపిణీ చేశారు.



# వైసీపీ నేతలు గత తప్పులు మరిచి, కొత్త ప్రభుత్వాన్ని దోషిగా చూపడం సమంజసం కాదు - బీజేపీ నేత పీవీ కృష్ణారావు

మార్కాపురం, సెప్టెంబర్ 24, నీలగిరివార్త: ప్రతినిధి

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ నాయకులు గతంలో పాలనలో చేసిన తప్పులను మరిచిపోయి, ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేయడం తగదని బీజేపీ మార్కాపురం నియోజకవర్గ నాయకులు పీవీ కృష్ణారావు అన్నారు. పట్టణంలోని దోర్నాల బస్టాండ్ సెంటర్లో గల బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే అన్న రాంబాబు ఇటీవల నిర్వహించిన సమావేశంలో అధికారులు చేసిన తప్పులను కూటమి ప్రభుత్వంపై మోపడం బాధ్యతాహీనంగా ఉన్నదని విమర్శించారు.మీ పాలనలో మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి చేసి యువతకు అందుబాటులోకి తీసుకువచ్చుంటే, ఏ ప్రభుత్వం అయినా అడ్డుకదిగేదా?” అని ఆయన ప్రశ్నించారు. అలాగే, అమరావతి నుంచి అనంతపురం వరకు ప్రతిపాదిత ఎక్స్‌ప్రెస్ హైవేను అడ్డుకున్నది ఎవరో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. వెలుగొండ ప్రాజెక్టు పనులు పూర్తికాకముందే జాతికి అంకితం చేయడం ద్వారా ప్రజలను మోసం చేసిన ఘనత కూడా వైసీపీకే చెందుతుందన్నారు. రాష్ట్రంలో ఇసుక, మట్టి, రేషన్ బియ్యం మాఫియాలపై ఆధారాలు ఉంటే, సంబంధిత అధికారులను ప్రశ్నించాలని సూచించారు. అంతేగాక, పశ్చిమ రాయలసీమ ప్రాంత అభివృద్ధి కోసం మార్కాపురం జిల్లా కావలసిన అవసరం ఉన్నప్పటికీ, వైసీపీ ప్రభుత్వం జిల్లా ఏర్పాటు చేయకపోవడందురదృష్టకరమన్నారు.వైసీపీ నేతలు తమ పాలనలో చేసిన తప్పులన్నింటిని మరచిపోయి, ఇప్పటి కూటమి ప్రభుత్వంపై నిందలు వేయడం సబబు కాదు. ఎవరో చేసిన తప్పు కోసం నేడు నూతనంగా ఏర్పడిన ప్రభుత్వాన్ని నిందించడం ప్రజలకు నమ్మకాన్ని కలిగించదు,” అని పీవీ కృష్ణారావు వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో పట్టణ బీజేపీ అధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులు, రూరల్ అధ్యక్షుడు శేఖరెడ్డి, గోరంట్ల గురునాథం, సుజాత తదితరులు పాల్గొన్నారు.




# అక్టోబర్ 15 కల్లా నిర్మాణ భవనాలు అప్పగించాలి. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీ పూజ

డుంబ్రిగూడ నీలగిరి వార్త ప్రతినిధి

మండలంలో పూర్తయిన పలు ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు అక్టోబర్ 15 నాటికి అందజేయాలని ఇంజనీరింగ్ అధికారులను తిరుమణి శ్రీ పూజ ఆదేశించారు.రెగ్యులర్ ఇన్స్పెక్షన్ లో భాగంగా బుధవారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి డుంబ్రిగూడ మండలంలో పలు నిర్మాణ భవనాలు సందర్శించారు. ఇందులో భాగంగా అరమ గ్రామపంచాయతీ లో హెల్త్ సెంటర్ ను, గోలింత్, అరమ పంచాయతీ లో మల్టీపర్పస్ సెంటర్ ను, డుంబ్రిగూడ గ్రామంలో గిరిజన ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ హాస్టల్ స్కూల్స్ బాయ్స్, కొర్ర గ్రామ పంచాయతీ లో అంగన్వాడి సెంటర్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హెల్త్ సెంటర్ భవనానికి ప్రహరీ గోడకు ప్రపోజల్స్ పెట్టమని అధికారులను ఆదేశించారు. భవనాల నిర్మాణంలో నాణ్యత పాటించాలని సూచించారు. నాణ్యత వెరిఫికేషన్ ప్రొసీజర్ పై ఆరా తీశారు. భవనాల విస్తీర్ణ, భవనాల అంచనాల వ్యయం అడిగి తెలుసుకున్నారు. అక్టోబర్ 15 కల్లా హెల్త్ సెంటర్ మరియు మల్టీపర్పస్ సెంటర్ ని నిర్మాణ పనులు పూర్తి చేసి అందజేయాలని అధికారులను ఆదేశించారు. భవనాలు ఉపయోగంలో వచ్చాక గిరిజన ప్రజలు ఎంతమంది లబ్ధిపడతారని ఆరా తీశారు.నిర్మాణ మొదటి స్టేజ్ లో ఉన్న భవనాలను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. కొర్ర గ్రామంలో గ్రామస్తులు అంగనవాడి భవనం లేక ఇబ్బందికి గురవుతున్నారని త్వరితగతి నిర్మాణ పనులు పూర్తి చేసి ఉపయోగంలో తెస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎ ఇ ట్రైబల్ వెల్ఫేర్ డుంబ్రిగూడ టి. అభిషేక్, సిడిపిఓ డుంబరిగూడ ఇస్తారు రాణి, గ్రామస్తులు పాల్గొన్నారు.




# ఎట్టకేలకు లభ్యమైన విద్యార్థి మృతదేహం గుండెలవిసేలా రోదిస్తున్న తల్లిదండ్రులు

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి



అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలంవిజయరామరాజుపేట తాచేరు కాజ్వే వద్ద ఈనెల 23న మధ్యాహ్నం గల్లంతైన విజయరామరాజుపేట గ్రామానికి చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి ఆదారి రోహిత్ మృతి చెందాడు.

మంగళవారం మధ్యాహ్నం నుండి ముమ్మరంగా గాలించగా బుధవారం మధ్యాహ్నంకి మృతదేహం లభ్యం అయింది. పోలీసులు,గజ ఈతగాళ్లు,అగ్నిమాపక సిబ్బంది,ఎన్డీఆర్ఎఫ్ దళాలు తాచేరు,పెద్దేరు నదులలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు . చివరకు గాయత్రి కాలేజ్ ఎదురుగా ఉన్న పెద్దేరు నదీతీరంలో గుర్తించారు. బుచ్చయ్య పేట ఎస్సై ఏ శ్రీనివాసరావు ఆ మృతదేహాన్ని పోస్టుమార్టం తరలించారు. కొడుకు మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తీవ్రంగా రోదించారు. ఆ సంఘటన చూసిన వారికి కంట తడి పెట్టించక తప్పలేదు.